నవశక్తి

Vol. 2, no. 37

(Aug. 30, 1939)

బెజవాడ, 1939

Navaśakti

Vol. 2, no. 37

(Aug. 30, 1939)

Bejavāḍa, 1939

Regd. No. M. 3824

సాలు చందా రు 3

నవశక్తి

విడి ప్రతి అణా

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సోషలిస్టు పార్టీ వారపత్రిక

సంపుటం 2 | బుధవారం 30-8-39 బెజవాడ | సంచిక 37

బోసుకు స్వాగతమివ్వాలి:

అవసరమయితే కాంగ్రెసు పదవులకు రాజీనామాలివ్వాలి

కామ్రేడ్సు:

సుభాసు చంద్రబోసు ఆంధ్రరాష్ట్ర పర్యటనము గావించబోతూ ఉన్నారు. ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘకార్యవర్గ ఏ కాంగ్రెసు కమిటీయు, ఏ ఎన్నిక కాంగ్రెసు సభ్యుడునూ బోసుకు స్వాగతమివ్వకూడదనియు, వారికిచ్చు స్వాగతములో పాల్గొనరాదనియు శాసించారు. ఈ సమయములో కాంగ్రెసువాదులమగు మన కర్తవ్యమేమిటి?

బోసు కాంగ్రెసు సభ్యుడు, దేశభక్తుడు. దేశస్వాతంత్ర్యముకోసం అఖండ త్యాగముచేసినవాడు. అట్టి బోసుకు స్వాగతమివ్వటము ప్రతి భారతీయుని కర్తవ్యము. అందుచే కాంగ్రెసువాదులు స్వాగత మివ్వక ఉండరాదు: ఇచ్చితీరాలి. ప్రతిపార్టీసభ్యుడు, ప్రతి అతివాది, ప్రతి కాంగ్రెసువాది ఈ స్వాగతములో పాల్గొనాలి.

కాంగ్రెసేతరులైనను, సుప్రసిద్ధ పురుషులకు కాంగ్రెసు కమిటీలు సన్మానమొసగుచున్నప్పుడు స్వాగతముకూడ పొంద నర్హత గోల్పోవునంత చెడ్డపని బోసు ఏమి గావించాడు? ప్రస్తుత కాంగ్రెసు నాయకత్వము అవలంబించు విధానము, బ్రిటిషు ప్రభుత్వముతో రాజీకి, యుద్ధసమయములో వారికి సహాయముచేయడానికి, ఫెడరేషనును అంగీకరించడానికి దారితీస్తుంది. అందుచే స్వాతంత్ర్య పిపాసియైన ప్రతిభారతీయుడు, ఆవిధానమును మార్పించి, వెంటనే జాతీయ పోరాటాన్ని ఆరంభించేటట్లు చేయాలని బోసు, సోషలిస్టులు, కమ్యూనిస్టులు, రైతుసంఘ నాయకులు ప్రచారము గావించారు. స్వాతంత్ర్య పోరాటము జయప్రదం గావించడానికి కార్మిక, కర్షక సంఘాల నెలకొల్పి, వారి రోజురోజు కష్టాలను తొలగించి పోరాటాలు సాగించాలన్నారు. కాంగ్రెసుమంత్రులు వెంటనే ఎన్నిక ప్రణాళికలోని కార్యక్రమాన్ని ఆచరణలో పెట్టాలని కోరారు. కాంగ్రెసుయొక్క స్వాతంత్ర్య పోరాటలక్షణాన్నే తొలగించే తీర్మానాలను అఖిల భారత కాంగ్రెసు కమిటీ గత జూన్ నెలలో చేస్తే, వానిని మార్పించుటకు భారతదేశమంతటా ఆందోళన ఆరంభించారు. ఆ తీర్మానాలను మార్పించడానికి కోట్లకొలది కాంగ్రెసులో చేరమన్నారు. ఇది బోసు చేసిననేరం; ఈ నేరానికి కాంగ్రెసు కమిటీలలో మూడు సంవత్సరాలు ఉండకూడదన్నారు.

అంటే నేడు కాంగ్రెసులో అధికారమందున్న వారి రాజకీయ విధానముతో ఏకీభవించక మరియొక నూతన మార్గమును సూచించి నందుకే బోసు కడకు ఎన్నిక కాంగ్రెసు సభ్యులచే కూడ స్వాగతమివ్వడానికి అనర్హుడయ్యాడా? కాదని అందరూ ప్రకటించాలి. ఘోషించాలి.

సర్క్యులర్ అంతరార్థం

నిజంగా ఈ సర్క్యులరుయొక్క అంతరార్థము కాంగ్రెసు సంస్థనుండి అతివాదులను, తమతో అంగీకరించనివారి నందరిని తొలగించివేయడమే. రాజేంద్రప్రసాద్ కు తంతి, వారంరోజుల క్రితమిచ్చిఉన్నాము. బ్రహ్మయ్యగారికికూడ ఉత్తరమువ్రాసి యున్నాము. "ఈ సర్క్యులరు చాల అన్యాయము" ప్రజలలో, కాంగ్రెసువాదులలో తీరని అసంతృప్తి కల్గిస్తుంది. దీనిని రద్దుచేయవలసినదిగా ప్రార్థించి ఉన్నాము. కాని ఇంతవరకు వారి వద్దనుండి ఎట్టి జవాబుకూడ లేదు. ఒకవేళ వారు ఈ సర్క్యులరును రద్దు చేసుకొనకపోతే మన కర్తవ్యమేమిటి?

ఎన్నిక పదవులకు రాజీనామాఇచ్చి బోసుకు స్వాగత మివ్వవలయుననీ, స్వాగతములో పాల్గొనవలయుననీ, పార్టీ కార్యనిర్వాహకవర్గం నిర్ణయించింది. రాజీనామాఇవ్వక పాల్గొనడము డిసిప్లినరీకత్తికి ఆహుతిఅయి. కాంగ్రెసు కమిటీలనుండి దూరంగా కొన్ని సంవత్సరములు తొలగిపోవడమే. కాంగ్రెసు కమిటీలలో అతివాదులకు స్థానములేకుండా పోతుంది. అలా కావడము ప్రస్తుత మన జాతీయ పోరాటాన్ని బలహీన పర్చడముకాక మరేమీకాదు.

బోసుకు స్వాగతమివ్వకుండా ఊరుకోవడము వలన ప్రజలనుండి దూరముకావడముతో అతివాదపార్టీల విచ్ఛిన్నము తప్పదు. స్వాగతమిచ్చినట్లయితే కాంగ్రెసు సంస్థనుండి గెంటివేయడానికి రాష్ట్రకాంగ్రెసు కమిటీ పూనుకొని ఉంది. ఈ విషమ పరిస్థితినుండి బయటపడడానికి రాజీనామాలనిచ్చి స్వాగతమివ్వడము తప్ప వేరుమార్గము లేదు.

బ్రహ్మయ్యగారి సర్క్యులరు కాంగ్రెసు సభ్యులయొక్క కమిటీలయొక్క హక్కును భగ్నముచేస్తూ ఉంది; బ్రహ్మయ్యగారు తమ అధికారానికి మించి పనిచేశారు. అందుచే ఈ సర్క్యులరుకు మన మందరియొక్క, కాంగ్రెసు వాదులందరియొక్క అసంతృప్తిని తెలియజేస్తూ కాంగ్రెసు కమిటీలనుండి, గ్రామకాంగ్రెసు సంఘము మొదలు రాష్ట్రకాంగ్రెసు కమిటీవరకుగల ప్రతి జనరలుబాడీలోని కాంగ్రెసువాదులు, కార్యనిర్వాహక కమిటీలలోని కాంగ్రెసువాదులు, జిల్లాబోర్డులలోను, మ్యునిసిపలు కౌన్సిల్సులోని కాంగ్రెసువాదులు తమ పదవులకు రాజీనామాలు పంపాలి

నాల్గణాసభ్యులు బోసు స్వాగతములో పాల్గొనవచ్చు. అందుచే మనమంతా నాల్గణా సభ్యులుగా మాత్రముండి బోసుకు స్వాగతమిస్తాము. బోసుకు స్వాగతమిచ్చుట నేరము కాదని వారికి స్వాగతమిచ్చుటకు మనము రాజీనామాలు ఇచ్చుట సరియేనని తిరిగి కాంగ్రెసు కమిటీ ఎన్నికలకు నిలబడి పోటీలో విజయముతో ప్రజాభిప్రాయాన్ని ప్రపంచానికి తెలియజేస్తాము.

వేరు మార్గం లేదు

జాతీయైక్యతను కాపాడడానికి, కాంగ్రెసు ఐక్యత కాపాడడానికి హానికరములగు ఇట్టి సర్క్యులర్లు ఉపసంహరింప జేయడానికి, మనకు వేరుమార్గములేదు. ఎన్నిక కాంగ్రెసు పదవులకు, రాజీనామాలు పంపుటతప్ప మాకు గత్యంతరములేదని తమ రాజీనామాలతో రాష్ట్ర కాంగ్రెసుకమిటీకి ఎంతమంది ఎక్కువ కాంగ్రెసువాదులు, తెలియజేస్తారో అంత ఎక్కువగా ఈ సర్క్యులరును ఉపసంహరించుకోడానికి అవకాశముంది.

గ్రామకాంగ్రెసు సంఘము మొదలు రాష్ట్ర కాంగ్రెసు కమిటీవరకుగల కాంగ్రెసు సంస్థలనుండి, రాజీనామాలను ఆయా సంఘాలకు, రాష్ట్రకాంగ్రెసు కమిటీకి, పంపండి. జిల్లాబోర్డు మ్యునిసిపాలిటీలలోని కాంగ్రెసువాదులు, జిల్లాబోర్డు మ్యునిసిపల్ కాంగ్రెసు పార్టీలకు మీ జిల్లాబోర్డు, మ్యునిసిపల్ సభ్యత్వముల రాజీనామాలు దాఖలుచేయండి. పత్రికలకు తెలియజేయండి.

అతివాదులకు అగ్ని పరీక్ష ఎదుర్కొంటూ ఉంది. అతివాదులందరూ ఐక్య కంఠముతో తమ అసంతృప్తిని రాజీనామాల మూలముగా తెలియజేస్తే, కాంగ్రెసువాదులందరూ, ఇట్టి అక్రమ సర్క్యులరును ఉపసంహరించుకొనేటట్లు మనతోకూడ కలసిపనిచేస్తారు. కాంగ్రెసు ఐక్యతను జాతీయపోరాట ఐక్యతను కాపాడగల్గుతారు. పార్టీసభ్యులందరూ రాష్ట్రపార్టీ కార్యనిర్వాహకవర్గ తీర్మానము ప్రకారము రాజీనామాలనిచ్చి తమ విద్యుక్త ధర్మమును నెరవేర్చెదరని కోరుచున్నాను.

ఈ రాజీనామాలు కాంగ్రెసునుండి తొలగిపోవడానికి కాదు. మనము నాల్గణాల సభ్యులుగా ఉంటున్నాను. తిరిగి కాంగ్రెసు ఎన్నికలలో పాల్గొంటాము. బోసుకు స్వాగతమిచ్చుటకు నాల్గణాల సభ్యులకు తప్ప మరే కాంగ్రెసువాదికీ హక్కు లేకుండా ఈ సర్క్యులరు గావిస్తూ ఉంది. కాబట్టి, మనకు వేరు గత్యంతరము కలేఈ మార్గము అవలంబించవలసివచ్చింది. మనకిది యొక్కటే మార్గమని ఆచార్య రంగా, రాష్ట్ర రైతుసంఘాధ్యక్షులు శ్రీ కొమ్మారెడ్డి సత్యనారాయణమూర్తిగారు కూడ అభిప్రాయపడ్డారు.

పుచ్చలపల్లి సుందరయ్య,
ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సోషలిస్టుపార్టీ
కార్యదర్శి.

ఫిలింరివ్యూ

రైతుబిడ్డ

ప్రొడ్యూసర్స్ :
సారథీఫిలిమ్స్ లిమిటెడ్, మద్రాసు.
డైరెక్టర్: గూడవల్లి రామబ్రహ్మం.

కథ

"అన్నా! దీనిలో కథేముంది" అని పై తరగతివారూ, "ఇంత జమీందార్ల మాట వినేదెవన్రా" అని క్రింది తరగతి వారూ అనడం చూచాను. రెండింటి లోనూ సత్యముంది.

కాని కథ లేదు అనేవాళ్ళల్లో చాలా మంది అభిప్రాయం ఏమిటి? ముఖ్యంగా పై తరగతి, మధ్య తరగతుల వారనే దేమిటి? ఛత్రీయాతలో 'హీరో'కి ప్రాముఖ్యం యివ్వకుండా 'ట్రయాంగులర్ లవ్' (ముగ్గురు పాత్రధారులు. ఇద్దరు ఒకణ్ణి ప్రేమించడం, వగైరా)ను చూడడాన్ని హర్షించే వారలు ఈకథలో అలాంటివి ఏవీ లేవని విచారిస్తారు.

కథలో నర్సిరెడ్డికూతురును, ఏ జమీందారీ మట్టానికో (ఏదైతే జమీందారుకో) ఇచ్చి పెండ్లి చేస్తే, సంతోషించేవారున్నారు. (మిల్ మజూర్‌లో హృదయ పరివర్తనము కల్గిన మిల్లు యజమాని సోదరి కార్మికుణ్ణి పెళ్ళిచేసుకొంటుంది.) కాని అలాంటి అసందర్భాలు లేకుండా చేసినందుకు కథకుణ్ణి మెచ్చుకోవాలి.

అయితే కథలో ఏమీ లోపము లేదననుట. ఈ సమస్య జమీందారీ రయితు సమస్య. మనం మరచిపోకుండా 'ఇంగ్రెస్' చెసే జమిందారీ రైతు కావాలి. అందుకు జమిందారీ రైతులకష్టాలే కథకు ప్రాతిపదికగా ఉండాలి. ఎలక్షన్లు, ఈకష్టాల్ని మిళ్ళంగినే మితముతో, కథకు కొంత నష్టము కల్గించి. అయినా ఇంతవరకు ఆంధ్రదేశములో జమిందారీ విధానాన్ని ముఖాముఖినిఎదిరించినది ఈఒకచిత్రమే. జమిందార్లపై అసంతృప్తిని ప్రొడ్యూసర్లు తమ వర్గ క్షేమానికి లాభము గాక పోయినా గుర్తించడంకష్టం. అందుకని, అనేక 'స్టంటు' పిక్చర్లలోనైతం, రాజు, అతనితో దుష్టమంత్రి,అతడు రైతుల్ని బాధపెట్టడము, కథానాయకుడు రైతుల తరఫున పోట్లాడి దుష్టమంత్రిని ఖండించడము.... వగయిరా చూస్తున్నాం. అలా గాకుండా ప్రత్యక్షముగా, జమిందార్ల రైతుల వర్గ సంఘర్షణను చిత్రించినందుకు ప్రొడ్యూసర్లు అభినందనీయులు.

నటన

ఇందులో చాలామంది తమ తమ పాత్రల్ని శ్రద్ధగా అభినయించారు. నర్సిరెడ్డి పాత్ర ధరించిన రాఘవాచారి కొంచెం పట్టీ పట్టీ మాట్లాడినట్లున్నది మొదట్లో, కాని చివర చివరకు సాఫీగా నడిచింది. రాఘవాచారి బాగా అభినయించారు. ఒకటి రెండు చోట్ల చూపిన భావ ప్రదర్శనం, హృదయాన్ని దూసుకుపోయి మరచిపోకుండా చేస్తుంది.

జమీందారు పాత్ర ధరించిన సీతాపతి పాత్రకు సరిపోయారు. ఫిలిమ్సుకు క్రొత్త అయినా, స్వేచ్ఛగా నటించారు. తన పాత్రను చక్కగా పోషించారు.

కాసా సుబ్బన్న వేషం వేసిన నరసింహారావు బాగా మెప్పించారు. ఈ పాత్రలోని స్వభావం, ఈ పాత్రకు ఇచ్చిన సంభాషణలూ, వీరి నటనకు మెరుగుపెట్టి, అందరి మెప్పుకూ పాత్రులయారు.

నర్సిరెడ్డి కూతురుగా నటించిన సూర్యకుమారి పాడిన పాటల్లోని మాధుర్యమే గాక, పాటకు తగిన నటన ఉంది.

లక్ష్మి పాత్ర ధరించిన పద్మావతి, తన పాత్రను ఊహించుకోలేక పోయింది.

జమీందారు తమ్ముడు కె. యస్. సింహా, కరణము వి. వి. సుబ్బయ్య, షాహుకారు రాఘవన్, రామజోగి సూరిబాబు బాగానే నటించారు.

పాటలు, పద్యాలు.

వోటు పాట, యేల పాటలు, సూరిబాబు, సూర్యకుమారి, సుందరమ్మ, పాడిన పాటలూ, పద్యాలు బాగా ఉన్నాయి. భరత నాట్యం అద్భుతము అనాలి.

సంభాషణలు

ఫొటోగ్రాఫీ, సంగీతము, డైరెక్షన్ల గూర్చి విమర్శించవలసిన దేమీ లేదు.

మొత్తము కథకు ప్రాణము తెచ్చింది సంభాషణలు.సహజముగాను,సులభముగా మనస్సు కెక్కేటట్లు ఉన్నాయి. ఒకసారి రష్యన్ నాటకకర్త నాటకకర్తలకు ఇలా సలహాయిచ్చాడు."నీ సాహిత్యము అంతా కాగితాలమీద పెట్టకు.నీవు వ్రాసింది చదివి ఆనందించకు. నీవు వ్రాసిన మాటలు ప్రేక్షకులకు ఎలా వినపడుతున్నాయో చూడు. నీవు వ్రాసింది విను, వ్రాసి సంతోషించకు. విని బాగా ఉన్నదో లేదో విమర్శించుకో" అన్నాడు. ఈమాటలు గోపీచంద్ చక్కగా పాటించారు.

బాగోగులు

పల్లెటూరి దృశ్యాలు, రైతుల నిత్య జీవితము చూపించడములో ఎంత శ్రద్ధ వహించారో, అంత శ్రద్ధనూ కథకు ప్రాణమైన రైతుల నిత్య జీవితములోని కొన్ని ఇబ్బందులను, ఘటనలను చూపించాలి. నర్సిరెడ్డి పాత్రలోనూ, కాసా సుబ్బన్న చేసిన దౌర్జన్యములోనూ ఇవి కొంతవరకు ప్రతిబింబించబడినా, రైతుల కనీసపు కోర్కెలను నర్సిరెడ్డి చదువు చున్నపుడు, ఒక్కొక కోర్కెకు ఒక్కొక ఘటనను చూపిస్తే బాగుండేది. వీటిని కథలో వేరే కల్పించాలిసిన అవసరము లేకుండానే, నర్సిరెడ్డి కోర్కెలు చదివేటప్పుడు చూపించవచ్చు.

రైతునాయకుల్నే గాకుండా, రైతు సముదాయాన్ని అధికముగా చూపితే కథకు పుష్టి ఎక్కువ ఉంటుంది. ఉదాహరణకు, కనీసపు కోర్కెలు నర్సిరెడ్డి కరణము షాహుకార్లతోగాక రయితులతో ఆలోచించాలి.

హృదయ పరివర్తన సిద్ధాంతాన్ని మేము ఒప్పుకోము. 'హృదయపరివర్తనము, అహింస' మొదలయినవి యీ సిద్ధాంతాలున్నంత వరకూ ఫిలుమ్సులో, చూపకతప్పదని మేమూఒప్పుకుంటాము. కాని షాహుకారునీ, కరణాన్నీ మార్చడానికి తుపాను ఘటనలు అవసరము లేదు. తుపాను వల్లనే హృదయ పరివర్తనము జరిగితే, జపానుభూకంపాలవల్ల ఈపాటికి సోషలిస్టు ప్రభుత్వము నెలకొల్పి ఉండి ఉండాలసింది.

చివరకు, ఒక్కమాట. రంధ్రాన్వేషణము చేస్తే చాలా లోపాలు కన్పించవచ్చు. కాని, నిర్మాణాత్మకంగా ఈ చిత్రం రైతు లోకానికి ఎంత ఉపకారము చేసింది అని చూస్తే చాలా చేసింది అని చెప్పాలి. మనకున్న ఆశ (Ambition) నంతా కేపిటలిస్టు యుగంలోని ప్రొడ్యూసర్లు పూర్తి చేయగలరనుకోవడం దుర్భము.

—తుమ్మల వెంకటరామయ్య

తూ॥ గో॥ జి॥ కాం॥ సోషలిస్టు పార్టీ

2 సెప్టెంబరు 39 శనివారం రాత్రి 8 గంటలకు కాకినాడ జగన్నాయకపూరులో సిటీ కాంగ్రెసు సోషలిస్టు పార్టీ ఆఫీసునందు పై పార్టీ కార్యనిర్వాహక సంఘ అత్యవసర సమావేశం జరుగును. రాష్ట్ర పార్టీ కార్యదర్శి హాజరగును. గాన కార్యనిర్వాహక సభ్యులెల్లరు విచ్చేయ గోరెదను.

కార్యక్రమం.

1. పార్టీ నిర్మాణ సమస్యలు.
2. ఫార్వర్డుబ్లాకుతో పార్టీ కుండవలసిన సంబంధము.
3. కాకినాడ కార్మిక సమస్యలు.
3. ఇతరములు.

మకాం:
బెజవాడ.
28—8—39.

ఇట్లు,
పెన్మెత్స సూర్యనారాయణ.
కార్యదర్శి.

తూర్పు గోదావరి జిల్లా ట్రేడ్సు యూనియను కౌన్సిల్.

3 సెప్టెంబరు' 39 ఆదివారం ఉదయం 11 లకు సామర్లకోటలో "ది డికాన్ షుగర్ & అబ్కారీ కంపెనీ వర్కర్సు యూనియను" ఆఫీసునందు తూ॥ గో॥ జిల్లా ట్రేడు యూనియన్సు కౌన్సిల్ సమావేశము యీ దిగువ విషయాలు చర్చించుటకు జరుగును. గాన సభ్యులెల్లరు హాజరు కావలయును.

విషయాలు.

1. కార్యనివేదిక.
2. కార్మిక చట్టము.
3. పరివారము.
4. జిల్లా ట్రేడ్సు యూనియన్సు మహాసభ.
5. ఇతరములు.

కాకినాడ.
26—8—39.

కొరపాటి పట్టాభిరామయ్య.
ప్రధాన కార్యదర్శి.

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం, బెజవాడ

సెప్టెంబరు 1 వ తేదీ అఖిల భారత రైతు దినోత్సవమునందు జరుగు సభలలో ఈ దిగువ ప్రమాణం ఆచరించవలెను.

"ఇతర పీడిత వర్గాల తోడ్పాటుతో ప్రజాస్వామిక సంస్థల సహకారముతో ఆర్థిక, రాజకీయ బానిసత్వమునుండి రైతాంగమును విముక్తులుగా చేయుట రైతుసంఘ ధర్మము. ప్రజాస్వామిక ప్రభుత్వమును స్థాపించుటకై ప్రజాసామాన్యమునకు ఆర్థిక, రాజకీయపు పూర్తి అధికారమును చెందజేయుటకై జాతీయ స్వాతంత్ర్యము సంపాదించుట రైతుసంఘాల పరమోద్దేశ్యము. ఇందుకొరకై కనీస కోర్కెలను సాధించుటకుగాను రైతాంగపు అనుదిన సంరంభము సాగించుటకుగాను స్వాతంత్ర్య కాంక్ష గల తదితర సంస్థల తోడ్పాటు పొందుచు కృషి జేయుదును.

"అఖిల భారత కిసానుసంఘంవారుపైన తెల్పిన రైతాంగపు ఆదర్శమును సాధించుటకై యొసగు సలహాలను, కార్యక్రమమును హృదయపూర్వకముగ అనుసరించి రైతు, కార్మిక రాజ్యమును సంపాదించుటకు కృషి చేయ ప్రమాణము చేయుచున్నాను."——అధ్యక్షులు.

మన రాజకీయాలు

యుద్ధపిశాచానికి బలి

ఏ నిమిషంలో ప్రపంచయుద్ధం వచ్చినా గ్రేట్‌బ్రిటన్ తయారుగా ఉండడానికి సన్నాహాలు చేసుకొంటూంది. అలాగే ఇండియాలోకూడా యుద్ధసన్నాహాలు విపరీతంగా సాగుతున్నాయి. ఏటొచ్చీ ఒక్కటే భేదం. అక్కడ పార్లమెంటును సమావేశపరచి, ప్రజాప్రతినిధుల అభిప్రాయం తీసుకున్నారు; ఇక్కడ యథేచ్ఛగా తమ కిష్టమైన కార్యక్రమాన్ని అమలు జరుపుతున్నారు!

సిమ్లాలో ఒక ప్రభుత్వ ప్రతినిధి ఎసోసియేటెడ్ ప్రెస్ ప్రతినిధితో యిలా చెప్పాడట: "మేము ఒక్క మీట నొక్కితే చాలు, వెంటనే యుద్ధయంత్రం ఎంతో సాఫీగా పనిచేయడం ప్రారంభిస్తుంది." ఇండియాప్రభుత్వము యిన్నాళ్ళనుంచీ, ప్రజల కెవరికీ తెలియకుండా ఎన్ని హంగామాలు చేసుకొంటూ వచ్చిందో ఈ ఒక్క వాక్యంవల్ల బోధపడుతుంది.

యుద్ధానికి కావలసిన సరకులన్నీ వేగంగా సప్లయి కావడానికి ఇండియా ప్రభుత్వం కొత్తగా సప్లయి డిపార్టుమెంటు ఒకటి నిర్మించింది. కష్టమ్సు కలెక్టరు అనుమతి లేనిదే ఆయుధాలు, మందుగుండు సామాను, శస్త్ర చికిత్స సాధనాలు, గంధకము, పాదరసం, సల్ఫ్యూరిక్ ఆసిడ్, సోడియమ్ కార్బొనెట్, పొటాషియమ్ కార్బొనేట్—వగయిరా 16 సరకులు ఇండియా విడిచి వెళ్ళకూడదని ప్రత్యేక గజెట్ ప్రకటన ఒకటి వచ్చింది. ఏ ఆపత్కాలంలో అయినా ఆహార పదార్థాల పరిమితినిగాని, వాటి ధరలను గాని, నిర్ణయించడానికి ప్రభుత్వానికి హక్కు యిస్తూ మరో ప్రకటన వెలువడింది. సైనిక శాఖలోను, కేంద్ర ప్రభుత్వ కార్యాలయంలోను, ప్రతివారు రాత్రి పూట కూడా అదనంగా పని చేస్తున్నారట! యుద్ధ విమానాల దాడినుండి ప్రజలను రక్షించే యేర్పాట్లు చేయడానికి కరాచీ మ్యునిసిపాలిటీ తక్షణమే పూనుకోవలసిందని హెచ్చరిస్తూ సింధు ప్రభుత్వం 80,000 రూపాయలు శాంక్షన్ చేసింది.

ఇంతే కాకుండా మొన్న 27 వ తేదీని గవర్నర్ జనరల్ ఒక ఆర్డినెన్సును ప్రకటించాడు. దాని ప్రకారం, ప్రభుత్వపు ఉత్తరువు లేనిదే ఏ విదేశస్థుడు ఇండియాలో ఉండకూడదు; కొన్ని ప్రదేశాలకు వెళ్ళకూడదు; ఎక్కడ ఉండమంటే అక్కడ ఉండాలి; ఎప్పుడు వెళ్ళిపొమ్మంటే అప్పుడు వెళ్ళిపోవాలి. సైనిక శాఖలో ఉద్యోగము చేసే జీతగాళ్ళెవరికీ యిక సెలవు ఇయ్యకూడదని సైనికాధికారులు నిర్ణయించారు. సెలవుమీద విదేశాలలో ఉన్న సైనికోద్యోగు లందర్నీ ఇండియాకు రప్పిస్తున్నారు. యుద్ధం ప్రకటించబడిన క్షణాన్ని రాష్ట్రములో "శాంతి భద్రత"లను కాపాడే 8 ఆర్డినెన్సులు బీహారు గవర్నరు తయారుచేస్తున్నాడట!

ఢిల్లీలో, నీటి రిజర్వాయిర్లవద్ద, ఎలక్ట్రిక్ పవర్ హౌస్‌వద్ద, రైల్వే బడ్డీలవద్ద, పెట్రోలు టాంకులవద్ద సాయుధ పోలీసులు కావలా కాస్తున్నారు. అహమ్మదాబాద్‌లోనూ, లాహోర్‌లోనూ కూడా స్పెషల్ కట్టుదిట్టాలే చేసుకొంటున్నారు. బొంబాయి టెలిగ్రాఫ్‌ఆఫీసు వద్ద మిలిటరీ గార్డును కావలా ఉంచారు. బికనీర్, హైదరాబాద్, తిరువాన్కూరు, రాంపూర్, కపుర్థలా, జింద్, కాశ్మీర్, మొదలయిన సంస్థానాధీశులు బ్రిటిషు ప్రభుత్వానికి సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామని ప్రకటిస్తున్నారు. భారతీయులు బ్రిటిషు ప్రభుత్వానికి ఈ ఆపత్సమయంలో సహాయం చేస్తే తమకే శ్రేయస్కరమంటూ పరీజాబు ప్రధాని డబ్బా వాయిస్తున్నాడు.

కాంగ్రెస్ నాయకుల వైఖరి.

ఈ యుద్ధ పిశాచాన్ని ఎదుర్కొనడానికి మన కాంగ్రెసు నాయకులేమి చేస్తున్నారు? కాంగ్రెసు ప్యాసు చేసిన యుద్ధ ప్రతికూల తీర్మానాన్ని యే విధంగా ఆచరణలో పెడుతున్నారు?

మొదట బ్రిటిషు ప్రభుత్వం యేమి చేస్తుందో చూచి, ఆ తరువాత భారతీయుల కర్తవ్యం నిర్ణయించవచ్చునని యిటీవల పూనాలో సమావేశమయిన అన్ని రాష్ట్రాల కాంగ్రెసు ప్రధానులు అభిప్రాయ పడ్డారట. మూడు నాలుగు రోజుల్లో అఖిలభారత కాంగ్రెసు వర్కింగు కమిటీయొక్క అవసర సమావేశం జరుగుతుందట. ఛాంబర్లేన్ 24 గంటల నోటీసుతో సుమారు 600 మంది మెంబర్లు గల పార్లమెంటును సమావేశపర్చాడు. ఎందుకు? తమ సామ్రాజ్యాన్ని కాపాడుకొనేటందుకు. 14 గురితో కూడిన కాంగ్రెస్ వర్కింగు కమిటీ—సంపూర్ణ స్వాతంత్ర్యం ఆదర్శంగా పెట్టుకున్న వర్కింగు కమిటీ—యింకా సమావేశం కాలేదంటే ఎవరికయినా ఆశ్చర్యం కలుగకపోదు. యుద్ధం ప్రకటించబడేసరికి ప్రజల కొక కార్యక్రమం యివ్వవద్దా? పూనాలో వల్లభాయి పటేలు ఉపన్యసిస్తూ, గత 150 సంవత్సరాలలో బ్రిటిషు ప్రభుత్వం ప్రజలకు చేసిన మేలుకంటె 2 సంవత్సరాలలో కాంగ్రెసు మంత్రులు ఎక్కువ మేలుచేశారనీ, నెమ్మది నెమ్మదిగా విప్లవం వచ్చేస్తోందనీ, పలికాడు. రాజగోపాలాచారి, రామనాథన్ వగయిరా మంత్రులు దేవాలయ ప్రవేశ చట్టాన్ని గురించి దీర్ఘోపన్యాసాలిస్తున్నారు. ఉప్పెన మాదిరిగా ప్రపంచ యుద్ధం ముంచుకు వచ్చే సమయములో యిట్టి ఉపదేశాలేనా మన నాయకులు చేయవలసింది? తాము రాజీనామా లిచ్చి, ఒకటి రెండు ఉపన్యాసాలిచ్చి, "ఎ" క్లాసు జైలు శిక్ష సంపాదిస్తే సంపాదించవచ్చు. అంత మాత్రాన కాంగ్రెసు తీర్మానం నెరవేరుతుందా? ప్రజ లేమిచేయాలో కొంచెం ఆలోచించవద్దా?

కాంగ్రెస్ రాష్ట్రాలలో ప్రజా సౌకర్యాలు

వేర్వేరు కాంగ్రెసు రాష్ట్రాలలో ప్రజాసౌకర్యాలు కొద్దిగా జరుగుతూన్నమాట వాస్తవమే. గుజరాతులో ఈమధ్య అనావృష్టివల్ల సంభవించిన క్షామ పరిస్థితుల నెదుర్కొనడానికి బొంబాయి మంత్రివర్గము 19 లక్షల రూపాయలు ఖర్చుపెట్టి, రోడ్లకు కంకర పోయడం, నూతులు తవ్వించడం మొదలయిన రిలీఫు పనులు ప్రారంభించింది. వీరాంగాం తాలూకాలో రయితుల ఋణ విముక్తికి 1 లక్ష రూపాయలు శాంక్షన్ చేసింది. చెంగల్పట్టు జిల్లాలో సంభవించిన క్షామాన్ని అరికట్టడానికి మద్రాసు ప్రభుత్వం 1½ లక్షల రూపాయలు రెమిషన్ యిచ్చింది. ఈ సంవత్సరంలో చెంగల్పట్టు జిల్లాలో 80 వేలరూపాయలు ఖర్చుపెట్టి మదరాసు ప్రభుత్వము 271 మైనర్ ఇర్రిగేషన్ వర్కుస్ ప్రారంభిస్తుంది. 1½ లక్షలు పబ్లిక్ వర్కుస్ శాఖ ఖర్చుపెట్టి నీటిపారుదల సదుపాయాలు కలిగిస్తుందిట. ఇదేవిధంగా మధ్యపరగణాల రైతులు ఫారెస్టులకు వెళ్ళి ఉచితముగా పచ్చగడ్డి, కలప, కంప వగైరాలు నెత్తిమూటలు కట్టి తెచ్చుకోవడానికి హక్కు యివ్వబడింది.

పౌరసత్వపు హక్కులగతి

కాని, పౌరసత్వపు హక్కుల గతి కాంగ్రెసు రాష్ట్రాలలోను, కాంగ్రెసేతర రాష్ట్రాలలోను ఒకే మాదిరిగా ఉన్నాయి. అబొట్టాబాద్ (సరిహద్దు రాష్ట్రము) దగ్గర బాఫా గ్రామంలో రైతుల సభ జరుగుతూంటే, ముస్లిములీగ్ ప్రోత్సాహంవల్ల పోలీసులు తుపాకులు కాల్చారు. ఒకడు చనిపోయాడు; కొందరికి గాయాలు తగిలాయి. కాన్పూరు నగరములో గత ఫిబ్రవరి మార్చినెలలలో సంభవించిన హిందూ—మహమ్మదీయ కలహాలను అణచడానికి ప్యూనిటివ్ పోలీసులు అవసరమయ్యారనీ, వారికి అయిన ఖర్చులు రు. 2,75,000లు పురవాసులు భరించవలసి యుంటుందనీ యు. సి. కాంగ్రెసు ప్రభుత్వం ప్రకటించింది. ఎరస్టు కాబడ్డ 5 గురు బొంబాయి కార్మిక నాయకులకు హైకోర్టులో సహితం జామీను నిరాకరించారు. పూనాలో జరిగిన కాంగ్రెసు ప్రధాన మంత్రుల సమావేశం కార్మిక చట్టాలను గురించి చర్చిస్తూ, కార్మికోద్యమంలో కమ్యూనిస్టులకు స్థానం లేకుండా చేయాలని నిర్ణయించుకున్నారు. పరిష్కార మార్గం తప్ప మరొక పద్ధతి కార్మికుల కీయరట. బొంబాయి రేవు పనివారల సంఘము తరఫున స్థాపించబడనున్న "జహాజీ" అనే ఉర్దూ పత్రికకు రూ. 1000 ధరావతు అడిగారు. మలై కృష్ణబ్రహ్మచారి అనే బీహార్ కార్మిక నాయకుడు 188 వ సెక్షన్ క్రింద కార్మికుల ఊరేగింపు నడిపినందుకు ఎరస్టు చేయబడ్డాడు.

లాహోరులో యింటిపన్ను తగ్గించడానికి ఆందోళన చేస్తూన్న 23 గురు నాయకుల్ని పంజాబు ప్రభుత్వం ఎరస్టు చేయించింది. బెంగాల్ రాజకీయ ఖైదీల విడుదలపై ప్రధాన వ్యాసం వ్రాసిన హిందుస్థాన్ స్టాండర్డు పత్రిక ముద్రణాలయాధికారివద్ద బెంగాల్ ప్రభుత్వం రు. 5000 ల ధరావతు స్వాధీనం చేసుకుంది.

నవశక్తి

సంపుటం 2
సంచిక 37

బుధవారం
30-8-39

సంపాదకవర్గం: మద్దుకూరి చంద్రశేఖరరావు (సంపాదకుడు). కంభంపాటి సత్యనారాయణ. పుచ్చలపల్లి సుందరయ్య. తుమ్మల వెంకట రామయ్య.

బ్రహ్మయ్యగారి ఆర్డినెన్సు

గాంధీయులు కాంగ్రెసు మహాసంస్థనుండి గాంధీవాదము నంగీకరించనివారిని తరిమివేయ సంకల్పించుకొన్నారు. త్రిపురీలో మంత్రుల ఒత్తిడితో, మహాత్ముని పేరు వినియోగించుకొని పంత్ తీర్మానాన్ని నెగ్గించుకొన్నారు. కలకత్తాలో సంయుక్త వర్కింగు కమిటీకి అంగీకరించక బోసు రాజీనామాకు కారకులై వర్కింగుకమిటీని దఖలు చేసుకొన్నారు. అఖిల భారత కాంగ్రెసు కమిటీ బొంబాయి సమావేశంలో వీరు మరియొక అడుగుముందుకు వెళ్లారు. రానున్న ఎన్నికలలో కాంగ్రెసుసంఘాలలో తీవ్రవాదులకు స్థానంలేకుండా చేయాలని నిబంధనలలో మార్పులు చేశారు. మంత్రుల చర్యలను బహిరంగంగా విమర్శించు హక్కు కాంగ్రెసు సంఘాలకు లేకుండా చేశారు. రాష్ట్రి కాంగ్రెసు అనుమతి లేకుండా సత్యాగ్రహం జరుపరాదని తీర్మానించి ప్రత్యక్ష పోరాటాలనుండి కాంగ్రెసువాదులను వేరు చేశారు. ఈ తీర్మానాలను ఆధారముగా చేసుకొని రైతు పోరాటాలలో పాల్గొనే అతివాదులను కాంగ్రెసునుండి తొలగించాలనుకొన్నారు.

కాంగ్రెసు ప్రధాన ఆశయమగు ప్రజాపోరాటానికి భంగం తెచ్చి, కాంగ్రెసు కమిటీలను కేవలం మంత్రులను బలపరచు సంస్థలుగా చేయు బొంబాయి తీర్మానాలను అమలు జరుపరాదనియు, రద్దు చేయవలయుననియు కోరుచు తీవ్రవాద సమ్మేళన సంఘ తీర్మానానుసారం జులయి తొమ్మిదిని సభలు జరిపినందులకు వార్ధా వర్కింగు కమిటీ సమావేశంలో సుభాస్‌చంద్రునిపై చర్య గైకొనబడినది. ఇతరులపై చర్య గైకొనుటకు రాష్ట్రి సంఘాలకు అనుమతి ఇవ్వబడినది. సంయుక్త రాష్ట్రికాంగ్రెస్ కమిటీ హెచ్చరిక మాత్రం చేసి వూరుకొన్నది. బొంబాయిలో 7 గురిపై రెండు సంవత్సరాలవరకు కాంగ్రెసు సంఘాలలో ఉండ నర్హులు కాదని చర్య తీసికొంది. ఆంధ్రరాష్ట్రి కాంగ్రెసు వర్కింగ్‌కమిటీ 15 మందిపై ఆవిధంగానే చర్య జరిపింది. కాంగ్రెసులో ఏకాభిప్రాయులే వుండాలనే గాంధీ సూత్రం క్రమంగా అమలు జరుగుతోంది. కాంగ్రెసు మహాసభ స్వాతంత్ర్యాభిలాషు లందరి సంస్థగా కాక గాంధీయుల, కాన్‌స్టిట్యూషనలిస్టుల, పదవీవ్యామోహకుల, సంస్థగా మారిపోతూంది.

అన్నిటినీ మించినది రాష్ట్ర కార్యదర్శి గొట్టిపాటి బ్రహ్మయ్యగారి ఆర్డినెన్సు సుభాష్‌చంద్రబోసు సంచార సందర్భంలో సన్మాన పత్రాలొసంగ తీర్మానించాయి కొన్ని కాంగ్రెసు సంఘాలు. బ్రహ్మయ్యగారు వార్ధా సమావేశంలో బోసుపై చర్య గైకొనబడినది గాన "సన్మాన పత్రాలర్పించరాదనియు, అట్టి సన్మానములందు పాల్గొనవలదనియు. కాంగ్రెసు సంస్థలను, ఎన్నిక కాంగ్రెసు సభ్యులను హెచ్చరించుతూ" సర్క్యులర్ పంపాడు.

సుభాష్‌బాబు యిప్పటికిని కాంగ్రెసు పావులా సభ్యుడే: కాంగ్రెసు వాదియే. అతని విరోధులుకూడా అతని త్యాగాన్ని, కాంగ్రెసుకు స్వాతంత్ర్యోద్యమానికి అతడొనర్చిన సేవను హర్షించక తప్పదు. అతనికి సన్మాన పత్రం యివ్వడం, అహ్వానంలో పాల్గొనడం నేరమని చెప్ప సాహసించుటను మించిన దౌర్భాగ్యపు పని వుండబోదు. బ్రహ్మయ్యగారి సర్క్యులర్ శాసనోల్లంఘనం రోజుల్లో వాలంటీర్లకు అన్నమిడుట నేరంగా ప్రకటించిన ఆర్డినెన్సు వంటిదే. ఆర్డినెన్సులు బ్రిటిషు ప్రభుత్వానికి తెచ్చిన గౌరవాన్నే ఈ సర్క్యులర్ ఆంధ్రరాష్ట్ర వర్కింగు కమిటీకి తెస్తుంది. అంతకు పూర్వం రాజకీయాలతో సంబంధం సైతం లేని సనాతనులు, స్త్రీలు, నిరంకుశత్వపు 'ఆర్డినెన్సును ఉల్లఘించి' జైలు కెళ్లారు. వేళకు వచ్చిన అతిధులకు అన్నమిడుట నేరమనే శాసనానికి లొంగజాలమని, ఉదారమైన భారత సాంప్రదాయా విరుద్ధంగా అన్నమిడుట నేరముకానందున క్షమాపణ యివ్వజాలమని నిరాకరించారు. నేడు బ్రహ్మయ్యగారి సర్క్యులర్ పొరుగు రాష్ట్రంనుంచి వచ్చే ఒక దేశ సేవారాధకునికి, త్యాగికి, కాంగ్రెసు వానిగ సన్మాన మిచ్చుట నేరమంటూంది. ఇస్తే కాంగ్రెసు కమిటీలకు ఎన్నుకోబడే హక్కు తొలగించబడుతుంది సుమా అని బెదరించుతూంది. ఈ సర్క్యులర్ జిల్లా బోర్డులలోని, మ్యునిసిపాలిటీలలోని కాంగ్రెసు పార్టీలకు కూడా పంపబడింది. ఇసీ! ఎంత దౌర్భాగ్యపు స్థితి! కాంగ్రెసేతరులు అధికారములో వున్నపుడు మ్యునిసిపాలిటీలు వగయిరాలు, కాంగ్రెసు నాయకులకు సన్మానాలివ్వడం ఎరుగుదుము. కాని నేడు కాంగ్రెసువాదులు అధికారంలో వుండగా బోసుకు సన్మాన మివ్వడం నిషేధింపబడింది బ్రహ్మయ్యగారిచే! ఎంత వైపరీత్యం!

ఈ సర్క్యులర్‌కు లొంగవలసిందేనా? తీవ్రవాదుల కర్తవ్యం ఏమిటి? అనే ప్రశ్నలు అన్ని వైపులనుండి వస్తున్నాయి. ఈ సర్క్యులర్ పంపుటలో కార్యదర్శి తన అధికారాలను మీరి ప్రవర్తించాడని మా అభిప్రాయం. అందులో సామ్రాజ్యవాదుల జెండా యూనియన్ జాక్‌కు సలాం చేసే ఉత్సవంలో పాల్గొనిన మంత్రులను మందలించలేని రాష్ట్రి కాంగ్రెసు సంఘం, ప్రభుత్వోద్యోగుల విందులు కుడిచిన కార్యదర్శినుండి. యీ హెచ్చరిక వచ్చుట అ స హ్యం గా కా న్పిం చు తోం ది. రెండు సార్లు కాంగ్రెసు అధ్యక్షుడుగా ఎన్నుకోబడి, తీవ్రవాదులలో మేటి నాయకుడుగా ఎంచబడుతున్న బోసుకు సన్మానంలో పాల్గొనకపోవుట తీవ్రవాదులెవ్వరికి సాధ్యమైన పనికాదు. కాంగ్రెసు కమిటీలలోవున్న తీవ్రవాదులందరు పాల్గొని చేస్తేగాని ఆంధ్రదేశ సంచార కార్యక్రమాన్ని జయప్రదం గావించుటకూడ సాధ్యంకాదు. అందుచే కాంగ్రెసు కమిటీలలో వున్నా, బయటవున్నా, సోషలిస్టులు, తీవ్ర జాతీయవాదులు అంతా కలసి బోసు ఆంధ్రదేశ సంచారానికి ఏర్పాట్లు గావించాలిసిందే: సన్మానాలలో పాల్గొనవలసిందే. వర్కింగు కమిటీ చర్య తీసికొన్నా, బ్రహ్మయ్యగారు సర్క్యులరు పంపినా ప్రజలు మాత్రం బోసును కాంగ్రెసు వాదిగాను, స్వాతంత్ర్యం కొరకు పోరాడుచున్న వీరునిగానే ఎంచుతున్నారు. అందుచే కూడ బ్రహ్మయ్యగారి సర్క్యులరుకు జంకి తీవ్రవాదులు, నిజమైన ఏ జాతీయ వాదియు బోసు ఆహ్వానాల నుండి దూరంగా వుండకూడదు. ప్రజా స్వామిక సూత్రాలకు విరుద్ధమైన యీ సర్క్యులరును, వ్యక్తుల సామాన్య హక్కును, దేశసేవకుని గౌరవించే హక్కును ఆటంకపరచే యీ ఆర్డినెన్సును ఎవరూ లక్ష్యం చేయరాదనే మేము గోరుతాము.

కాని కాంగ్రెసు కమిటీలలో డిసిప్లిన్, సామ్రాజ్య వ్యతిరేక పోరాటాన్ని బలపరచే డిసిప్లిన్ కావాలనియే తీవ్రవాదులం కోరతాము. బ్రిటిషు ప్రభుత్వంతో పోరాటం సాగించడానికి కావలసిన డిసిప్లిన్ వుండాలంటాము: మంత్రుల దిగజారుడు విధానాన్ని బలపరచే ప్రయత్నాలు, ప్రజా పోరాటాన్ని వెనక్కు నెట్టే ప్రయత్నాలు డిసిప్లిన్ పేర పిలువబడుతున్నా కాంగ్రెసువంటి సామ్రాజ్య వ్యతిరేక సంస్థకుండవలసిన డిసిప్లిన్ కాదంటాము. సర్క్యులర్‌లో కాంగ్రెసుసంస్థలు, వ్యక్తులు కూడ పాల్గొనరాదని నిషేధించబడ్డారు. తప్పు ఆర్డరయినా పై కమిటీల ఆర్డరు క్రింది కమిటీలు అమలు జరపాలి, గాన కాంగ్రెసు కమిటీలు మాత్రం సన్మానపత్రాలు యివ్వడము, రాష్ట్రి సంఘానికి అసమ్మతి తెలుపుతూ, మానివేయాలి. కాని వ్యక్తిగతంగా, యీ కాంగ్రెసు కమిటీ సభ్యులందరు కూడ సన్మానంలో పాల్గొనాలి: బోసు సంచార కార్యక్రమాన్ని జయప్రదం కావించాలి.

సెప్టెంబరు 1 వ తేదీని ఆంధ్రదేశానికి వస్తున్న తీవ్రవాద నాయకుడు సుభాసుబోసుకు మా స్వాగతము. సోషలిస్టులు, తీవ్రవాదులు బోసు జాతీయ పోరాటాన్ని తీవ్రమొనరించాలంటున్నాడనే సంగతి మరువరాదు. బోసు సంచారం జయప్రదం కావడానికి తీవ్రవాద సమ్మేళన సంఘంచే నిర్ణయించబడిన ఆగష్టు 31 నుండి సెప్టెంబరు 6 వ తేదీవరకు జాతీయ సమర సప్తాహం జయప్రదంగా జరపాలి. ప్రజలకు కాంగ్రెసులో చీలికలకు బాధ్యులం తీవ్రవాదులము కాదని, మనము బ్రిటీషు ప్రభుత్వముతో అంతిమపోరాటం జయప్రదంగా సాగించాలని కృతనిశ్చయులమై వున్నామని జాతీయ సమర వారం స్పష్టపరచాలి. ఫెడరేషను విషయమై రాజీపడరాదని, యుద్ధ సమయాన్ని విదేశ శృంఖలాలను త్రెంచుకోడానికి వినియోగించాలని కోరుతున్నామని ప్రజ లందరికి తెలియాలి. తద్వారానే జాతీయఐక్యసంఘటనకు దారి తీయగలం.

సుభాస్‌బాబుకు ఆంధ్ర సోషలిస్టుల తరఫున మా సుస్వాగతం!

ఆంధ్ర మహాసభ, గుంటూరు

[మా ప్రత్యేక ప్రతినిధి]

26 వ తేదీన ఉదయం గుంటూరుచేరాను. ఇంత కాఫీ పోద్దామని హోటల్‌కువెళ్ళితే ఎక్కడా ఖాళీలేదు. నిల్చునే ఇంతకాఫీ నోట్లో పోసుకొని గబగబా, సభాస్థలానికి పరుగెత్తాను. కాని అక్కడ అప్పే గడబిడగాలేదు. 8½ గంటలయినా, ఊరేగింపు వ్యవహారం ఏమీ కన్పించలేదు.

ఇంకా ఊరేగింపు ప్రారంభించలేదు గదా అని ఒకసారి సభాస్థలికి పోదామని బయలుదేరాను. 'ధనకటక ద్వారం' (మొదటి గేటు) అని వ్రాయబడ్డ అక్షరాలు, కాగితమూ ఆకర్షవంతంగా ఉంది. అక్కడ ఏదో మాతబొమ్మ కూడా గీయబడివుంది. (అది ఏమాతో అర్థం కాలేదు. భరతమాతా? ఆంధ్రమాతా? ఆంధ్ర మాతఅయి ఉండాలనుకొన్నాను. కాని వెనక మ్యాప్ మాత్రం ఇండియాలాగా ఉంది.) ధనకటకద్వారం అంటే ఏమిటండీ? అని ప్రశ్నించారు చాలామంది. కాని నాకు తెలియదు. నాకు తెలియదంటే దగ్గరున్న నన్ను తెలిసిన మిత్రులకు కోపం వస్తుంది. యూరప్‌లో యుద్ధంవస్తే జర్మనీ ఏ 'స్ట్రాటజిక్ పొజిషన్'ను ఆధారం చేసికొంటుందో చెప్పమంటే కళ్లుమూసుకొని చెబుతాను. "ధనకటకం" అంటే ఏమిటో ఏమో? చాలావని ఉన్నవాడిలాగా సమాధానం చెప్పకుండా పోయాను.

వెళ్లడంతోటే మొదట పారిశ్రామిక ప్రదర్శనశాలకు పోయాను. స్టాల్సు కొద్దిగానే ఉన్నాయి. అందులోనూ "పరిశ్రమ"కు సంబంధించినవి మరీతక్కువ. "వెంకట్రామా అండ్ కో, డిస్ట్రిక్టు మ్యూజియం, ప్రోగ్రెసివ్ లిటరేచర్" ఇదీవరస. తక్కినవన్నీ చూడ బుద్ధిగాక ప్రోగ్రెసివ్ లిటరేచర్ స్టాల్‌లోకి వెళ్లాను. కొన్ని తెలుగూ, కొన్ని ఇంగ్లీషు గ్రంధాలుఉన్నాయి. 'జెం' డిక్షనరీకూడా ఈ 'ప్రోగ్రెసివ్' స్టాలులో పడింది!

మహాసభ పెండాల్‌కు వెళ్లాను. 'భువనేశ్వర విజయం' అని వ్రాసిఉంది. మధ్య త్రోవ, ఇరుప్రక్కలా ప్రేక్షకులకు, ప్రతినిధులకు గదులుగదులుగా వాసాలతో కట్టి అమర్చి ఉంది.

ఊరేగింపు

స్థంభాలమీద కొన్ని అట్టలు కట్టబడి ఉన్నాయి; "ప్రేక్షకులు, బయటి త్రోవ, ప్రతినిధులు, విరంపురం మనదే. ఆంధ్రుడు శిల్పాచార్యుడు, మద్రాసు మనదే సుమా! పత్రికా విలేఖరులు నిశ్శబ్దముగా నుండుడు. ఆంధ్ర వీరులు, ఆంధ్ర పుణ్యక్షేత్రాలు," ఈ విధంగా కలగాపులగంగా అట్టలు కట్టబడి వున్నాయి. హాలుకు ఎలక్ట్రిక్ దీపాలు, లౌడ్ స్పీకర్లూ, ఎత్తైన వేదికమీద పరుపులూ, కాంగ్రెస్ దిండ్లు (అంటే ఉత్తరహిందూస్థానంలో వాడే గుండ్రని దిళ్లు) మైక్‌లూ ఉన్నాయి. వేదికమీద "ఆహ్వానసంఘ సభ్యులు, గత ఆంధ్రమహాసభాధ్యక్ష కార్యదర్శులు." ఈ విధంగా కూర్చోడానికని కాబోలు అట్టలువ్రాసిఉన్నాయి. 10 గంటలయింది. ఇప్పటికయినా ఊరేగింపు ప్రారంభించరా అని బయటకు బయలుదేరాను. ఆదివరకు గమనించని ఒ క వి ష య ం కన్పించింది. "ఆంధ్రా ప్రావిన్షియల్ కాఫీహోటల్."

బయటకు పోయాను ఊరేగింపు ఎమంతైది. పల్లెటూళ్ళ కోని నాల్గుచక్రాల రథంలాగా ఉంది. దిట్టంగా బలిసిన 21 జతల ఎడ్లను కట్టారు. వాటిని అలంకరించారు. గత మహాసభ అధ్యక్షులపటాలు కాబోలు ఉన్నాయి. అనంతశయనం గారిని చూచేసరికి నాకు బలేనవ్వు వచ్చింది. రెండు గరుడ వాహనాలు పెట్టి, 'నీలదేహమువాడు' అయి ఉన్నట్లయితే, సాక్షాత్తు ఏదో విష్ణువో, కృష్ణుడో, అన్నట్లు కన్పడేవాడు.

ప్రదర్శనశాల ప్రారంభోత్సవం

ఊరేగింపు ముగియగానే గిరిగారి రాక కోసం ఎదురుచూస్తూ ఉన్నారు. ఆదివరకే 'కలక్టర్ దొరవారు' లోపలికి ప్రవేశించారు. గేట్ల వద్ద వలంటీర్లను కూడా నెడుతూ పోలీసులు 'దొరవారికి' దారితీశారు. తర్వాత గిరివచ్చేశాడు. 10½ కు ముగియాలిసిన ప్రదర్శనశాల ప్రారంభ ఉత్సవం పూర్తిగా లేదు.

ఇంతకూ ఆచిన్న పందిరిలో 'ప్రాక్టికల్ సోషలిష్టు' గిరిగారు ఏమి చెప్పారో వినబడలేదు. జనం కిక్కిరిసి వున్నారు. ఎండగా ఉంది. ఎక్కడో నీడలో వొదిగి కూచున్నాను.

జండా ఉత్సవం

11 గంటల ఆ ప్రాంతాల జండా ఉత్సవం, ప్రోగ్రాంలో ఇది ముందు జరగవలసి ఉన్నా అలా జరగలేదు. తర్వాత జరిగింది. ప్రారంభమైంది. ఒక నీల (కాకీగుడ్డలాంటిది) జండా! దానిపైన ఏదో మొగ్గలాగా ఉంది. ఇది హిందూస్థాన్ సేవాదళ జండా అన్నారు. ఒక సర్కిల్‌లో వలంటీర్లు లోలోపలి సర్కిల్‌లో స్త్రీ వా లం టీ ర్లు ఉ న్నా రు. ఏదో గీతం పాడుతుంటే, వలంటీర్లును త్రోసుకొచ్చి ఉప్పుటూరి పున్నారావుగారు ఫోటోలు తీయసాగారు. మరొక ప్రక్క ప్రార్థనలు జరుగుతుండగానే, సేవాదళనాయకుడు (రామారావుగారు, కాలేజిలో ప్రొఫెసరట!) ప్రక్కనున్నవారితో మాట్లాడుతున్నాడు ఎండబాధను నివారించడానికి గాబోలు ఒక సబిన్‌స్పెక్టర్ గొడుగు పట్టుకువచ్చి, గిరిగారికి పట్టాడు. చదివింది రెండుగీతాలు! ఇంతలోనే ఇన్ని గొడవలు. ప్రార్థన, పతాక ప్రార్థనలో చూపించాల్సిన 'సీరియస్ నెస్' ఎవరూ చూపించలేదు.

ఇంతటితో మొదటిపూట కార్యక్రమం ముగిసింది. 12 గంటలయింది. ఆకలితో, కాళ్ళీడ్చుకుంటూ వెళ్లాను.

మహాసభా ప్రారంభం.

సాయంత్రం హాలులో ప్రవేశించాను. జాతీ త్రివర్ణ జండాలు, ఖందరు ఖద్దరు గుడ్డలపైన ముద్రించబడ్డ తెలుగు జెండాలు (కత్తి, డాలు, కలువ మొదలైనవి ఉన్నాయి) అలంకరించి ఉంది.

శారదా నికేతనం విద్యార్థినుల పాటలలో, కూర్చున్నవారికి నిల్చున్నవారికి 'శ్రుతి' కలవలేదు. రాయప్రోలువారి పద్యాలెవరో చదివారు. వేదాంతం లక్ష్మీకాంతంగారు (దుగ్గిరాల గోపాలకృష్ణయ్యగారి శిష్యుడు) హాస్యం తొణ్కుస్తూ పద్యాలు చదివారు. శాస్త్ర విసుగుపుట్టినా శమాషాగానే ఉన్నాయి. జాషువాగారు తమ ఖండ కావ్యంలో నుంచి ఆంధ్రరాష్ట్రింపైన పద్యాలు చదివారు. ఆయన కంఠంలో తీపే గాక, కవిత్వంలో కూడ మాధుర్యముంది అయితే ప్రతి ఒక్కరూ చదివిన పద్యాలలో "భళీభళీ మా తాత ...." పూర్వ ఔన్నత్యం పొగడడంతోనే సరిపోయింది.

పెద్దలందరికీ హారాలు సమర్పించారు. ఆహ్వాన సంఘాధ్యక్షులు తెల్లాకుల జాలయ్య శ్రేష్ఠిగారు లేచారు. ఆయన తన వేయి కన్నులతో చూస్తున్నా, ఆ ఎలక్ట్రిక్ దీపాల మధ్య వేలకొలది ప్రేక్షక నయనాలకు ఆయన మాత్రం అంధకార బంధురంగా ఉన్నాడు. అచ్చుపడ్డ తన ఉపన్యాసాన్ని (ముందే పంచిపెట్టబడినాయి, పత్రికలకు పంపబడినాయి.) 'ఆంధ్ర మహాసభ, గుంటూరు'తో సహా చదవడం ప్రారంభించాడు. 27 పేజీల ఉపన్యాసం చదివేసరికి ఆలస్యమూ అయింది. ప్రేక్షకులలో విసుగు పుట్టింది. మధ్యమధ్య చప్పట్లుకూడా కొట్టారు. కాని! ఆ మానవుడు 'ఆంధ్రమహాసభ, గుంటూరు' మొదలుకొని ... ముద్రాక్షరశాల, తెనాలి" వరకూ చదివాడు.

తర్వాత వెంకటప్పయ్యగారి ప్రారంభోపన్యాసం ఇదీ పత్రికలకు ముందే పంపబడినా అచ్చుకాలేదు. వ్రాత ప్రతి చదువనారంభించారు' కొంత సేపటికి "మైక్" చెడింది. వ్రాసిన భాగల్లో కొంతవదిలేసి, ఉపన్యాసం ప్రారంభించారు. ఆంధ్రరాష్ట్రింకోసం కాంగ్రెసే శరణ్యమనీ, కాంగ్రెస్ వర్కింగు కమిటీమీద, గాంధిగారిమీదా ఒత్తిడితేవాలనీ అన్నప్పుడు హర్షధ్వానాలు హెచ్చాయి.

తర్వాత అధ్యక్షోపన్యాసం. అధ్యక్షుడు అరవవాడా? తెలుగువాడా? అని చాలామందికి సందేహం, దానికి కొన్నిపత్రికలుచేసిన దుష్ప్రచారమే దానికి కారణం. అధ్యక్షులీ విషయం గ్రహించి శుద్ధగ్రాంధిక ఆంధ్రంలో తమ ఉపన్యాసం ప్రారంభించారు. ఈవిషయానికి సమాధానం చెప్పారు. తాము శుద్ధాంధ్రులమనీ తమకు అరవం వ్రాయడంకూడా తెలియదనీ తాము 'మాడభూషి' వారేనని, అయ్యంగార్ అనుపదం దుర్భ్రమకు కారణంఅయితే, ఆచార్యులవారేనని పిలవవచ్చుననీ చెప్పేసరికి, అందరూ ఫక్కున నవ్వారు. పైగా ఈయన తెలుగు గ్యాడ్యుయేట్ అట!

పత్రికలలో ప్రకటింపబడ్డ విషయాలుగాక, రాధాకృష్ణన్‌గారు స్టాండింగ్ కమిటీకి వ్రాసినలేఖ వ్రాస్తూ జస్టిస్ ప్రభువుతెల్పిన ఆక్షేపణలకు సమాధానంఇచ్చారు. అధ్యక్షోపన్యాసం ముగియవచ్చింది, అదివరకే ప్రింట్‌అయి వచ్చిన ఉపన్యాసం చాలాభాగం చూచిన నేను ఆయన ఉపన్యాసం వినదలచలేదు. ఏదో "గ్రాంధిక భాష" అన్నమాట వినబడగానే శ్రద్ధగా విన్నాను. గ్రామ్యభాష పనికిరాదనీ, గ్రాంధికం కావాలనీ ఆ య న న్నా రు ... ం దు కు గ్రామ్యభాష ఒక జిల్లాది మరొకజిల్లాకు తెలియదని ఏదో ఉదాహరణఇచ్చారు, ఆఉదాహరణకు అందరూ నవ్వారు. కాని, ఆయన గ్రాంధికోపన్యాసం, గ్రాంధికభాషలోనే సభను "ఖండక్షు" చేయాలన్న ఆదుర్దాతో వేసిన శబ్దాలు అన్నప్పుడూ నవ్వు పుట్టించేవి. దాకాళంగా వచ్చే గ్రామ్యభాషను మెలికలుపెట్టి, గ్రాంధికంగా మార్చాలని ప్రయత్నించడంలోనే, ఆయన వాదానకి దెబ్బగా కన్పించింది.

గ్రామ్య భాషానికి భిక్షబెట్టిన గిడుగు రామమూర్తి పంతులుగారి అబ్బాయి సీతాపతిగారు, మరేదైనా సందర్భంలో దీనిని గురించి ఏమైనా చెబుతారేమో అని ఎదురు చూచాగాని, ఆయన గారెప్పుడూ మాటాడనే లేదు.

గ్రాంధిక భాషలోంచి ఒక్కసారి అంతర్జాతీయ రాజకీయాల్లోకి దిగారు. అన్ని దేశాలకూ 'స్వయం నిర్ణయ సూత్రం' ఇస్తే, 100 ఇటలీలకు, 100 జర్మనీలకు ఎదురునిల్చి పోరాడడానికి భారత దేశం సిద్ధమన్నారు. అయితే ఈ 'స్వయం నిర్ణయ సూత్రానికి' అర్థం అగమ్యగోచరంగా ఉంది. కాని పైరెండు విషయాలను గురించి ఆలోచించే వాడెవడు? ఆంధ్రరాష్ట్ర వాంఛా మహాప్రవాహంలో, ఈ భోరణులన్నీ కొట్టుక పోయాయి.

విషయ నిర్ణయసభ

రాత్రి 7½ గంటలకు విషయ నిర్ణయసభ ఆయినా 9 గంటలదాకా ఏమీ జరుగలేదు. సభ ఉందని కొందరూ, లేదని కొందరూ గలభా పడ్డారు. చివరకు ఒక చిత్తు తీర్మానం పట్టాభిగారు తయారు చేశారు. కాని మాడభూషి నరసింహాచారిగారి అధ్యక్షత క్రింద మరోసమావేశం జరిగింది. ఇందులో గుమ్మిడిదలవారూ, వద్రంగివారూ, త్రిపురనేనివారూ ఓముఠా ప్రత్యేకంగా ఒక తీర్మానం చేసికొన్నారు. ఈ విషయం దెబ్బలాట జరుగుతుందేమోననుకొన్నారు, గాని మరుసటి దినం రెండు తీర్మానాలకు అవకాశం ఈయడంవలన గోలలేకుండా పోయింది.

రెండోరోజు

27 వ తేదీ 7½ కు బదులు 8½ కు సభ ప్రారంభ మయింది. అధ్యక్షుని కోసం ఎదురు చూస్తున్న మేం పత్రికలు తిరగవేస్తుంటే నవ్వు వచ్చింది. జనవాణి అధ్యక్షుని ఉపన్యాసం 'ఆంగ్లమనీ', 'అయ్యంగారనీ' సంపాదకీయంలో ఆక్షేపించింది. తమ ప్రతినిధి రాకపోతే, కొంచెం ఓపిక వహించాలిగాని, ఇలా ఊహించి తప్పుడువ్రాతలు వ్రాయడం అందరికీ నవ్వు పుట్టించింది.

ప్రప్రథమంలో, మాట్లాడిన పాణకపాటి నాగభూషణంగారు సభ గత రాత్రి, ఇపుడూ, ఆలస్యంగా జరగడంలో ఏదో 'గూడుపుఠానీ' ఉందన్నాడు. అధ్యక్షుడు సమాధానానికి లేస్తే ఎవరో ఒక మూలనుంచి 'ఆంధ్ర రైతు సంఘానికి' ప్రాతినిధ్యం అంటూ లేచారు. తీరాచూస్తే వాళ్ళు రైతు సంఘం వాళ్ళుకాదు, పక్కాజస్టిస్ పార్టీ మనుష్యులు, చల్లపల్లి, రామస్వామి చౌదరి మనుష్యులు, అధ్యక్షులు అన్ని వర్గాల వారికి ఈ సభలో ప్రాతినిధ్యం ఉన్నదన్నాడు.

ఒకటి మొసలికంటి తిరుమలరావుగారి చిత్తు తీర్మానం, మరొకటి గుమ్మిడిదల సుబ్బారావుగారి చిత్తుతీర్మానం చర్చకువచ్చాయి. ఏది ప్రాతిపదికగా తీసుకోవాలని ఓటింగుకుపెడితే

(మిగతా 18 వ పేజీలో)



బోసుపై డిసిప్లినరీ చర్య ప్రజలలోను కాంగ్రెసు వాదులలోను వర్కింగు కమిటీపై ఏవగింపు కలిగించింది. ప్రజలకు వర్కింగు కమిటీపై వున్న గౌరవ మన్ననలు మంటగలిసి పోతున్నాయి. అందుచే ఋరదసీటిని పూజారి శంఖునబోసి తీర్థం చేయునటుల మహాత్ముడు వర్కింగు కమిటీగౌరవాన్ని కాపాడపూనుకొన్నాడు. తనకు వచ్చిన అసంఖ్యాకములైన అసమ్మతి లేఖలకు జవాబు చెబుతూ యీ వారపు హరిజన్‌లో గాంధీజీ తానే ఆ తీర్మానాన్ని వ్రాసానంటున్నాడు. పైగా అది అత్యల్పమైన, మృదువైన శిక్ష అంటున్నాడు.

క్రిందటి వారపు హరిజన్‌లో "అప్పే వర్కింగు కమిటీ నా మాట వినదు, వారి తీర్మానాలు తరచు నేను వార్తా పత్రికల్లోనే చూస్తాను" అన్నాడే మహాత్ముడు! ఈ వారం హరిజన్‌లో వర్కింగు కమిటీ జంకి కర్తవ్యాన్ని మరచిపోతుందనే తహ తహతో తానే పూనుకొని తీర్మానం వ్రాసానంటున్నాడు!

* * *

ఇంకా గాంధీజీ యుద్ధతీర్మానం విషయంలో తాను ఓడిపోయానని వ్రాస్తున్నాడు. జహ్వార్‌లాల్ తీర్మానం ఆమోదింప బడిందట. అది ఎక్కువమంది దేశీయుల అభిప్రాయాన్ని తెలియజేస్తూన్నా, సంపూర్ణంగా అహింసాతత్వాన్ని వెల్లడించడము లేదట. 'టైమ్స్ ఆఫ్ ఇండియా" పత్రికలో, వర్కింగు కమిటీలో గాంధీజీ "యుద్ధసమయములో బ్రిటను యిబ్బందులను ఇండియా అవకాశంగా తీసికోరాదని" దీర్ఘంగా ఉపన్యసించాడని ప్రకటించ బడింది. వీటిని సమన్వయపరచి చూస్తే గాంధీజీ 1914 లో చేసిన పొరపాటే మరలచేసి స్వాతంత్రోద్యమానికి భంగం చేస్తాడా అనే సందేహం కలిగి తీరుతుంది.

యుద్ధంవస్తే తటస్థంగా వుండడ మనేది కూడా సాధ్యపడదు. పౌరసత్వ హక్కులు తొలగించ బడతాయి : నిర్బంధ విధానమే రాజ్యమేలుతుంది. భారతీయుల ధనం, రక్తం - మనకిష్టం లేకపోయినా, బలవంతంగా - ధారబోయ వలసివుంటుంది. అందుచే యుద్ధం రాగానే భారతీయులకు ఒకే ఉపాయముంది. ఆ అవకాశాన్ని వినియోగించుకొని స్వాతంత్ర్య పోరాటానికి వుపక్రమించడం. లేనిచో సర్వం నాశనం; మాతృదేశ దాస్య విముక్తికి చక్కని అవకాశం చేజారిపోతుంది. ఒక అర్ధశతాబ్దం వెనుకబడి పోతాము. కాంగ్రెసు మితవాద నాయకత్వానికి "సత్యం, అహింస"ల జపం చేసికోడానికి కావలసినంత కాలం దొరుకుతుంది. అర్ధాకలితో కట్టబట్టలేక దారిద్ర్యంతో ఘూర్ణిల్లుమన్న, భారత ప్రజాసామాన్యం "ఖర్మ" యిలాగే వుంటుంది. ఇది కావాలని ఏ స్వాతంత్ర్య కాంక్షితుడు కోరుతాడు!

* * *

పూర్వం ఒక పెద్దమనిషిని పొరుగింటి వారి కొబ్బరి చెట్టెందుకు ఎక్కావయ్యా అంటే దూడ మేతకన్నాడట. "నీ మొఖం, కొబ్బరి చెట్టుమీద దూడ మేతేమిటి!" అంటె అందుకే దిగి వచ్చానన్నాడట.

అల్లాగే వుంది భూలాభాయి సమాధానం. సెంట్రల్ అసెంబ్లీ పార్టీ నాయకులకు సైన్యాల సరఫరా గురించి ప్రభుత్వం తెలియజేసిందనే ఎసోసియేటెడ్ ప్రెస్ వార్తకు మీరేమి చెబుతారంటే "పత్రికలు, న్యూస్ ఏజెన్సీలు ప్రకటించే రూమర్లను ఖండించుతూ స్టేటుమెంటు యివ్వదలచుకోలేదు" అన్నాడు. వర్కింగు కమిటీ తీర్మానం స్పష్టంగా వుందనీ అసెంబ్లీ అభిప్రాయాన్ని ప్రభుత్వం కనుక్కొని వుండాలిసిందనీ కూడా చేర్చాడు. ఇంతకీ పార్టీ నాయకులకు చెప్పారా అనే ప్రశ్నకు జవాబు చెప్పనంటూ, అసెంబ్లీ అభిప్రాయం సంగతి ఎత్తటం, మొదటిది నిజమని రుజువు పడటం లేదా?

చైనాకు సైన్యాలు పంపినపుడు, తమ అంగీకారాన్ని తెలిపివచ్చి కాంగ్రెసు పాలసీకి ద్రోహంచేసిన భూలాభాయి, సత్యమూర్తులను వర్కింగు కమిటీ క్షమించి వారని కాబోలు వూరుకుంది. ఇపుడు కూడా దేశాయి చేతలలో ఏదో కుట్ర వున్నట్లే సందేహం కలుగుతోంది సైన్యాల సరఫరా వార్తలను పర్యాలోకించే వారందరికి. కాని బోసుపై డిసిప్లినరీ తీర్మానము వ్రాసి యిచ్చే గాంధీజీ యీ విషయమై నోరు మెదల్పడు! బ్రిటీషు సామ్రాజ్యవాదులతో స్వాతంత్ర్యం కొరకు రాజీలేని పోరాటం సాగించుదామనే తీవ్రవాదులను కాంగ్రెసునుండి డిసిప్లినరీ చర్యలద్వారా తరిమివేస్తున్న వర్కింగు కమిటీ, కాంగ్రెసు ఆశయానికి వ్యతిరేకంగా నడచే ద్రోహులను హర్షించుతూంది, కంచెయే చేను మేస్తే చేసేదేమిటి?

* * *

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు వర్కింగు కమిటీ 22 వ తేదీ మదనపల్లిలో "ఇల్లు చక్కబెడతానని" కాంగ్రెసు అధ్యక్షతకు పోటీచేసి ఓడిపోయిన పట్టాభి సీతారామయ్య గారి అధ్యక్షతను సమావేశమయింది. ఇల్లు చక్కబెట్టింది. 13 గురు తీవ్రవాదులను కాంగ్రెసు కమిటీ సభ్యులుగా రెండు సంవత్సరాలవరకు వుండరాదని తీర్మానించింది.

పల్లెటూళ్ళ అమ్మలక్కలలో ఒక మూఢ నమ్మకం ఉండేది. కలలో వితంతువు చీపురుతో వూడుస్తున్నట్లు కన్పిస్తే, గంగానమ్మ తుడిచిపెట్టుకు పోతూందని, గ్రామానికి ఏదో చేటు వస్తుందని అనుకొనేవారు. నాగరికులయిన ప్రజలం యీ నమ్మకాన్ని వేళాకోళం చేస్తాము.

కాంగ్రెసు డిసిప్లినరీ చర్య కాంగ్రెసు ద్రోహులు, స్వాతంత్ర్య నిరోధకులపై ప్రయోగింపబడినపుడు ప్రజలు హర్షించేవారు; డిసిప్లిన్ కత్తికి వెరచేవారు. స్వాతంత్ర్య పోరాటంలో ధక్కామొక్కీలు తింటున్న స్వాతంత్ర పిపాసులగు బోసు, సుందరయ్య, అన్నపూర్ణయ్య, రామం, సూర్యరాజు, మాధవాచారి, నరశింహమూర్తి వగయిరా కదనరంగంలో ముందుకురికే వీరులపై ప్రయోగింపబడి డిసిప్లిన్ కత్తి మొక్కపోయింది. దీని ప్రయోగం ప్రజలచే చులకన చేయబడుతోంది. ముఖ్య పట్టణాన్ని మార్చి, ఢిల్లీ నుండి పురవాసులను దౌలతాబాదుకు నడపించిన పిచ్చి తుగ్లక్ అది తన అధికార చిహ్నంగానే ఎంచాడు : కాని పతనానికి మార్గమదే అని తరువాత చరిత్ర రుజువు చేసింది!

* * *

గోబిచెట్టిపాలెము తాలూకా కాన్ఫరెన్సులో ప్రధాని రాజాజీ "నేనుఎల్లపుడూ పోలీసులను పొగడుతున్నానని ఆక్షేపించుతున్నారు. అంటే నేను సత్యాగ్రహాము వదలి, దురాగ్రహాము చేపట్టాలని కోరబడుతున్నాను. నిజముగా పోలీసులు చక్కగా పనిచేస్తున్నారు" అని సెలవిచ్చాడు. వెనుకటి రోజుల్లో ప్రజలు, పోలీసులు విరోధి క్యాంపులకు చెందినవారగుటచే అప్పటి మనస్తత్వాన్ని యింకా మరువలేకున్నారని ఆక్షేపించాడు.

'పోర్టుసెంటుజార్జి'రక్షణ తమకు దొరికిందని రాజాజీ ఎంచుటచే వెనుకటి సంగతులు మరచిపోవచ్చు : పోలీసులనుపొగడనూవచ్చు. కాని చీరాలలో మిట్టమధ్యాహ్నపువేళ నిండుబజారుల్లోనూ, చిట్టివలసలో అర్ధరాత్రి చీకటి ఫ్యాక్టరీలో విదేశీ పెట్టుబడిదారుల మేలుకొరకు భారతీయుల ప్రాణాలు బలిగొన్న పోలీసులపై తమ మనస్తత్వాన్ని ప్రజలెట్లా మార్చుకొంటారు! పోలీసులు తమ స్నేహితులని ఎలా యెంచగల్గుతారు?

* * *

మునగాల పరగణాలో కరవు వచ్చింది. కృష్ణాజిల్లా రైతుసంఘాధ్యక్షులు ప్రభుత్వము సహాయము చేయాలని ప్రకటించారు. కరవుప్రదేశముగా ప్రకటించి క్షామనివారణ ప్రయత్నాలకు పూనుకోవాలసిందని ప్రజలు కోరుతున్నారు. పన్నులు యివ్వుకోగలరో లేరో పరీక్ష చెయడానికి గుడిసెల్లో చూచిన మధ్యవర్తి సుబ్రహ్మణ్యముగారికి తిండిగింజలే కన్పించ లేదు, తౌండంగి గడ్డిగింజలు గంజిగా కాచుకొని జీవయాత్ర గడుపుతున్న ప్రజలు అనేకమంది. కొందరికి అవీ లేక పస్తుంటున్నారు.

గాంధీజీ న్యూ టెక్నిక్ ప్రకారము వస్తుతుం దెవారికి ప్రభుత్వము బలవంతంగా ఆహారము ఎక్కించకూడదు. శిష్యులు, గురువుగారికంటే సూత్రాలను కఠినంగా అమలుజరపాలిగాన మద్రాసు గాంధీయుల మంత్రివర్గము మునగాల ప్రజలకు కోరినా అన్నము పెట్టకూడదు!

ఇంకొక మెట్టు యింకా పైకి వెళ్లారు "కొమరవోలు గాంధి" ఎర్నేని సుబ్రహ్మణ్యంగారు. అందుచే ఈ నెల 30 వ తేది లోపల కరవుతో బాధపడే మునగాల రైతులు శిస్తులు కట్టకపోతే వారికి యిస్తామన్న రెమిషను హక్కు రద్దు అవుతుందని 26 వ తేదీ హిందూ పత్రికలో ప్రకటించారు. గ్రామ గ్రామం రైతుల గుడిసెలవెంట తిరిగి, కరువు విలయతాండవాన్ని కన్నులారా చూచిన, హృదయ పరివర్తనాలో నమ్మకమున్న "కొమరవోలు గాంధి" ఎర్నేని సుబ్రహ్మణ్యం గారి హృదయింలో జరిగిన పరివర్తనం యింత మాత్రపు లోతేనా?



మొఖాసాదారుతో పోలీసుల లాలూచీ

చింతలపూడి తాలూకా రైతు సంఘావ్యక్షులయిన చిలుకూరి వెంకటప్పారెడ్డిగారు యీ క్రింది ప్రకటన చేయుచున్నారు:—

చింతలపూడి తాలూకా యడవల్లి గ్రామములో అనాదిగా వ్యవసాయము చేసుకొంటూన్న రైతులను పోలీసులు సదరు యడవల్లి మొఖాసాదారగు చెలికాని రంగస్వామిగారి యింటివద్ద మకాంచేసి బెదరించుచున్నారు. నలుగురు కానిస్టేబిల్సు ఒక సబ్ఇన్‌స్పెక్టరు మూడు తుపాకులను తీసుకొని, రైతుల భూములలో ఉన్న 12 జతల దుక్కి యెడ్లను తోలుకొనివచ్చి, మొఖాసాదారు సొంత దొడ్లో పెట్టి, గ్రామంలో ఉన్న రైతులనందరినీ మొఖాసాదారు యింటికి పిలిపించి, 6-8-39 వ తేదీని యెడ్లను విడిచిపెట్టి, రైతులను తెల్లకాగితములమీద వేలుముద్రలు వేయవలసినదని నిర్బంధించగా, రైతులు నిరాకరించిరి. అంతట రైతులను వరుసగా నిలబెట్టి, తుపాకులు బారుచేసి, కాలుస్తామని బెదరిస్తూ తుపాకి మడమతో ఒకనిని పొడవగా నలుగురు భయపడి వేలుముద్రలు వేసినారు. మరి కొందరిని కర్రలతో కొట్టి, ఆ రాత్రి చింతలపూడి తీసుకొనివచ్చి తిండికూడా పెట్టకుండా ఉంచిరి. 7-8-39 వ తేదీని మొఖాసాదారు, వారి తాలూకు కరణముగారు, పోలీసు యిన్‌స్పెక్టరుగారి యింటిలో ఉండి, ఉదయం 9 గంటలకు నేను వెళ్ళి చూచేసరికి రైతులను లోపలికి పిలిచి వేలుముద్రల వేస్తారా, లేదా అని బెదరించగా వారు నిరాకరించారు. అంతట, వారికి ఉన్న హక్కు పత్రిములను తీసికొని రమ్మని రైతులు చెప్పిరి. ఈ సంగతులు పై అధికార్లకు టెలిగ్రాముల ద్వారా తెలియపరచినాను. ఇట్టి పోలీసుల దుండగాలను అరికట్టవలసినదని ప్రభుత్వమువారిని కోరుచున్నాను.

* * *

చీకటి యెస్టేటు రైతులపై అక్రమ నావి..

ఉ॥ వి॥ జిల్లా కాంగ్రెసు సంఘ ప్రధాన కార్యదర్శి గౌతు లచ్చన్నగారిట్లు వ్రాయుచున్నారు.

బారువలో జిల్లా కాంగ్రెసు కార్యవర్గమువారు సమావేశమైనపుడు చీకటి యెస్టేటు తలతంపరముఠా రైతులు షుమారు 50 మంది శ్రీ బెందాళం లచ్చయ్యనాయుడు, మాదిని పాపయ్యనాయుడుగార్ల నాయకత్వమున వచ్చి తమ ముఠా రైతుల కష్టనిష్ఠురములను చెప్పి మెమొరాండము నొక దానిని అందజేసారు. ఈ మెమొరాండము తాలూకు ప్రతులు యెస్టేటధికారులకు ప్రభుత్వాధికారులకు కూడ పంపియున్నారు.

తలతంపరముఠా ప్రస్తుతము ఒరిస్సా రాష్ట్రమందున్న చీకటి యెస్టేటు వారిది. యెస్టేటువారు రైతుల అమాయకత్వమును ఆధారము చేసుకొని ముఠామొత్తపు ఆదాయము రూ 12000 లై యుండగా 1928 లో రూ 24000 ల వరకు పెంచిరి. రైతులు తమ పూర్వపు ఆచారముగనే శిస్తు కట్టుచుండిరి. గాని యీ పెంపుదల ననుసరించి యెస్టేటు బకాయీలు నిర్ణయించి, ఆదివరకెన్నడు దావా లెరుగని రైతులపై దావాలు వేయసాగిరి. 1934, 35 సం॥ లలో వేసిన దావాలతో రైతులలో చలనము కలిగినది. న్యాయస్థానములలో యీదావాలు చెల్లనేరవు అక్రమమని వాదన పెట్టిరి. ఈ దావాలు నేటివరకు అటు ఒరిస్సా బరంపురం కోర్టులోను, యిటు శ్రీకాకుళం కోర్టులోను, యింకను విచారణలో యున్నవి. షుమారు 5 సంవత్సరములుగా అంతు పొంతులేక సాగుచున్న యీ దావాలలో పడి రైతులు నలిగిపోయినారు. దీనికితోడు గత 3 సం॥ల నుండి పంటలు పూర్తిగా పాడగుటచే అనేకులు పస్తులుగూడ పడుచున్నారు.

మదరాసు ప్రభుత్వమువారి ఋణ విరామ చట్టము ననుసరించి కొంతమంది రైతులు అనేక అవస్థలు పడి 1347 వ ఫసలీ శిస్తులు కోర్టులో తాము సాగించుచున్న వాదనలకు భంగము లేకుండా యుండాలంటూ చెల్లించారు. మరి కొందరు యెంత తంటాలు పడిన కట్టలేకపోయారు. చీకటి యెస్టేటు యీ దరిమిలాను ఒరిస్సా రాష్ట్ర ప్రభుత్వపు కోర్టు ఆఫ్ వార్డ్సువారి పరిపాలనలోకి వచ్చినది. యెస్టేటు మేనేజరుగారికి రైతులకు రాజీ రాయబారాలు సాగినవి. రైతులు మేనేజరుగారిని స్వయముగా తమ గ్రామాలకు భూములకు దయచేసి పరిస్థితులు విచారించవలసినదని వేడుకొనిరట. మేనేజరుగారు సరే యంటూ త్వరలోనే రాజీ పరిష్కారమయ్యేటట్లు చూస్తానన్నారట. గాని నేడు శ్రీకాకుళం కోర్టులో షుమారు 800 దావాలు వేయబడి యున్నవి. వీటిలో కొన్ని 1347 ఫసలీకి 0—7—9, 0—6—0 లు బాకీ పడి యున్నారంటూ వందలకొలది మొత్తాలకు దావాలు వేసియున్నారు. ఇదివరకు దావాలకే వాదన పెట్టుకొని భరింపలేక ఎక్సుపార్టీ యగుచున్న రైతులు నేటి క్రొత్త దావాలు సంగతి తెలిసినతోడనే కలవరము పొందిరి. ఏ కొద్దిమందో తప్ప అనేకులు ఎక్సుపార్టీ అయిపోయినారు. రైతులలో గొప్ప అందోళన అశాంతి ప్రబలుచున్నట్లుగాను, యెస్టేటు అధికారులు న్యాయరీత్యా సక్రమ పరిష్కారానికి రానిచో చెరసాలకైనా పోవుటే యుక్తమనియు రైతులాలోచించుచున్నట్లుగా రూఢిగా తెలియుచున్నది.

గాన మదరాసు ప్రభుత్వమువారు గమనించి ఒరిస్సా ప్రభుత్వ కోర్టు ఆఫ్ వార్డ్సు పరిపాలనలో నున్న చీకటి యెస్టేటువారి భాగమైన మదరాసు ప్రభుత్వ పాలనలో నుండే సోంపేట తాలూకాలోని తలతంపర ముఠా రైతులలో గల అందోళన గూర్చి వెంటనే విచారించి శాంతి భద్రతలు కాపాడగోరుచున్నాను.

* * *

గొల్లపల్లి జమిందారుగారి వింతచర్య

కృష్ణాజిల్లాలో నూజివీడు జమిందారీలలో గొల్లపల్లి జమ్మిందారీ ఒకటి. ఈ ఎస్టేటులో షుమారు 9,10 గ్రామాలున్నవి. ఎస్టేటు ఋణాల పాలగుటవల్ల బాకీదార్లు బాకీక్రింద ఎస్టేటు కట్టుకొని తమకు కొన్ని ఊళ్లు విడిచిపెట్టమంటే రాజీకుదరక బాకీదార్లు క్లెయింటుచేసి ఎస్టేటు జప్తు చేయించారు. రాజాగారు కూడ నూజివీడు డెట్ కన్సిలియేషను బోర్డులో తమ ఋణాలను పరిష్కారం చెయ్యమని పిటీషను పెట్టారు.

కాని ఏస్టేటు తమ్ముకెట్లాగూ నిల్వదని రాజాగారు వింతచర్యలు ప్రారంభించారు. దిగవల్లి, మర్సపూడి మున్నగు గ్రామాలలోని అడవులను స్నేహితులు, బంధువులు మున్నగు వారికి పట్టాల కిచ్చుచున్నారు. దిగవల్లి గ్రామంలో పల్లం భూములమధ్య ఉన్న ఒక దొంకను నూజివీడులోని ఒక కాంగ్రెసు వాడకి పట్టా కిచ్చినట్లున్నూ ఆయన ఆ దొంకను పల్లం భూమిగా మార్చుచున్నట్లున్నూ తెలియుచున్నది. ఈ పట్టాలకిచ్చే అడవులన్నీ కష్టె కలప ఉచితంగా తెచ్చుకుంటానికి పశువులను ఉచితముగా మేపుకుంటానికి రైతులకు హక్కున్నట్లు కూడా పటాలలో వ్రాయబడియున్నది.

నూజివీడులో కొందరు కాంగ్రెసువాదులు, జిల్లా కాంగ్రెసు సభ్యులు, రాజాగారికి శిస్తు వసూలుచేసి పెడుచున్నందులకుగాను ఈ అరణ్య భూములను ప్రత్యుపకారముగా యిచ్చారని ప్రజలు అనుకుంటున్నారు. బాధ్యతగల కాంగ్రెసు వాదులీవిధముగా రైతులకు హక్కుగల అరణ్యాలు రాజాగారితో లాలోచిపడి తీసికొనటము అన్యాయం.

కాంగ్రెసు వాదులే యిట్లా చేస్తూంటే ఫారెస్టు సంరక్షణకు ఏమి చేయవలసినది తోచక రైతులు నిరాశ పొందుచున్నారు. మర్సపూడి రైతులు మాత్రం ఇతరులు ఫారెస్టు నరకకుండా ఇంజన్‌క్షను యిప్పించ వలసిందిగా బెజవాడ డి॥ ము॥ కోర్టులో దావా వేయనున్నట్లు తెలియుచున్నది.

* * *

రైతులపై జరిపిన అక్రమాలకు ఫలితం

క్రి. ప్రొ. కో. 107 సెక్షన్ నాన్ బెయిల్‌బుల్ వారంటుపై గంపలగూడెము తూర్పువంటు ఎస్టేటు జమిందారుగారి గార్డియన్ కోటగిరి జంన్నాథరాయణంగారినీ, యస్టేటు వుద్యోగులైన, దామెర పాపారావు, కమడన రామ నరసింహ్వారావు, పూటుకూరు శీతారామయ్య, మేడికొండూరు నరశింహ్వారావు, జలగం కొండయ్య, పాటిబండ్ల వెంకట కృష్ణయ్యగారలనూ, యింకా కొందరు జమిందారుగారి అనుచరులు మొత్తం 62 మందిని అరెస్టు చేయుటకు బెజవాడ సబ్ కలెక్టరుగారు 17-8-39 వ తేదీన చిట్టేల గ్రామంవెళ్లి అచ్చట దొరికిన వారిని 11 మందని అరెస్టు చేసి బెజవాడ తీసుకొనివెళ్ళినారు. దరిమిలాను మరికొందరిని ఎరస్టు చేసిరి. రైతులపై నీరు జరుపుతూ వచ్చిన అక్రమాలకు యిది ఫలితము అని తెలియుచున్నది.

(ఒకవిలేఖరి)

రాజోలు తాలూకా కార్మిక మహాసభ.

ది 12-8-39 వ తేదీని ఆత్రేయపురములో రాజోలు తాలూకా (తూ. గోదావరిజిల్లా) కార్మిక మహాసభ జయప్రదముగా జరిగెను. సభకు శ్రీ కాపూరి సట్టాభిరామయ్యగారు అధ్యక్షత వహించిరి. సభకు నిమ్నజాతీయు, అల్ప సంఖ్యాక ఇతర కార్మికులు సుమారు ఐదువేల మంది హాజరైరి. సభ నలంకరించినవారిలో కాపులు, శెట్టి బలిజీలు, ఆఎఖ్యులు, జగం దగిలువారు (పూసివాలు), గొడులు (కలాలీలు) పడమోళ్లు (కమ్మళ్లు) నాయి బ్రాహ్మణులు (మంగళ్లు) విశ్వబ్రాహ్మణులు (వడ్రంగులు, కమ్మరోళ్లు), రజకులు (చాకిళ్లు), అగ్నికుల క్షత్రియులు (పల్లీలు), మున్నగు కులముల వారు ఆత్రేయపురం, వద్దిపర్రు, ఉచ్చిలి, పులిదిండి, నెలిచేరువుపూడి, కట్టుంగ, నారికమిల్లి అంకపాలెం, ర్యాలి, మొదలయిన గ్రామాల నుంచి వచ్చేసిరి.

ఆహ్వాన సంఘాధ్యక్షులు కొంచేటి గనిరాజుగారు ఆత్రేయపుర గ్రామ కార్మిక సంఘ చరిత్రను వివరించి సభికులకు తమ ఆశయములను వెల్లడించిరి. సభా ప్రారంభకులు ఈలి వాడపల్లిగారు కార్మికుల దుస్థితిని వివరించుచు ఉపన్యసించిరి.

అధ్యక్షులు కాపూరి సట్టాభిరామయ్యగారు వివిధజాతులకు చెందిన కార్మికులు ఐకమత్యమును కలిగి కులములను పాటించక, వర్గచైతన్యము నొంది కాంతియుతమైన సక్రమ నిర్మాణ పద్ధతులపై, గ్రామ, తాలూకా, జిల్లా, రాష్ట్ర కార్మికసంఘములను స్థాపించుకొని తద్వారా ఆర్థిక, సాంఘిక, నైతిక, రాజకీయ, విద్యా విషయములందు యభివృద్ధి నొందు వివిధమార్గములను సూచించిరి.

పిమ్మట గెద్దాడ బ్రహ్మయ్య, బొల్లా నారాయణమూర్తి, దేవగుప్తాపు సత్యలింగం పద యూరు, పెనుగొండ సూర్యనారాయణ పద యూరు, సోన్నాడ గోపాలస్వామి, గుదే పిల్లవం, కానూరి హనుమంతరావు, గారలు కార్మికుల కర్తవ్యమును గురించి, ఉపన్యసించిరి.

సభలో తీర్మానింపబడిన ముఖ్య తీర్మానములు:

ఆస్థికి ప్రాముఖ్యత నియకుండ వయోజనుల కెల్లరకు ఓటుహక్కు ప్రసాదింపు డనియ్యు పరిషలలో లప్పిపోయిన నిమ్నజాతీయ విద్యార్థులనుండి పూరాజీతము వసూలు చేయవలెనని జారీచేసిన జి. ఒ. ను రద్దుచేయుమనియు, వ్యవసాయ కూలీలకు ప్రత్యేక రక్షణ, సౌకర్యముల నొసగు శాసనము గావింప వలయుననియు, సర్వేను యీనాం భూములకు స్వల్ప పన్నులను విధించి సర్వహక్కులతో శాశ్వతపట్టాలనొసంగి నౌఖరీ యీనాందార్లను నిర్బంధ, ఉచిత సేవ నుండి విముక్తుల చేయవలసి నదనియు, పి.డబ్ల్యు. డి. పనులను, జిల్లాబోర్డు పనులను కార్మిక సంఘములకు కంట్రాక్టులిచ్చి ఆర్థికాభివృద్ధికి తోడ్పడ వలెననియు, గోదావరిలంక భూములను పాటపెట్టుటయందన్యాయమైన కనీసము మొత్తమునకు కార్మిక సంఘమునకు కౌలు కిప్పించ వలెననియు, ప్రభుత్వమును ప్రార్థించుచు తీర్మానించిరి.

రామచంద్రపురం తాలూకా పామర్రు గ్రామ రైతులను దళితులు జీతములను హెచ్చింపుమని కోరగా నౌఖరీ మాన్యములు రైతులకు ఉచిత సేవచేయుటకు నిర్దేశింప బడినవని చెప్పి వారి మాన్యపుభూములను దౌర్జన్యముగా స్వాధీనము చేసుకొని సాగుచేసుకొనుచున్న రైతుల అక్రమచర్యను తీవ్రముగా నిరసించుచు, రైతులపై తగుచర్య తీసుకొనునట్లు శ్రీ గవర్నమెంటువారిని ప్రార్థించుచు తీర్మానింపబడెను.

పిమ్మట రాజోలు తాలూకా కార్మిక సంఘము ఏర్పరచబడెను. కొంచేటి గనిరాజుగారు అధ్యక్షులుగను, ఆలపాటి వెంకటరత్నంగారు ఉపాధ్యక్షులుగను, పేపూరి పేరయ్యగారు కార్యదర్శిగను ఎన్నుకోబడిరి.

* * *

ముదుగుదల్ల అపారనష్టం

కానూరు అగ్రహారం (పశ్చిమ గోదావరి జిల్లా) గ్రామ కాంగ్రెసు కమిటీవారు జిల్లా కాంగ్రెసు కమిటీకి ఈ క్రింది రిపోర్టు యిచ్చుచున్నారు:

గ్రామములో సుమారు 1800 యకరములు సేద్యము కాబడుచున్నవి. ఇందులో సుమారు 800 యకరములు మురుగువల్ల అపార నష్టమును పొందుచున్నవి. జీడిగుంట, కోరుపల్లె, పెంద్యాల, కానూరు, కానూరగ్రహారము, గ్రామములు అయిదున్ను కూడా మురుగునష్టమును పొందుచునేయున్నవి. కాని పైన చెప్పబడిన గ్రామములయిదింటిలోను కానూరు-కానూరగ్రహారములు, రెండున్నూ దిగువనుండుటచే, పైమూడుగ్రామముల తాలూకు మురుగు మాగ్రామమున మాత్రమునే నిల్వయుంచుచున్నది. అందుచే మా గ్రామములోని 100 యకరములవల్ల ఒక్కకానీమైనను రాక, రైతులు చాలా బాధపడుచున్నారు ఇదివరలో, ఈ మురుగు నష్టమును గురించి ప్రభుత్వమునకు విజ్ఞప్తులు పంపుకొని యున్నారు. కాని, ఆ విజ్ఞప్తులవల్ల ఫలితమింతవరకును కనబడలేదు.

మురుగు ఎట్లు పోవును?

మా గ్రామమునకు తూర్పునున్న గోదావరి యేటి గట్టునకు 8 వ మైలు 4-5 ఫర్లాంగుల మధ్య తణేలు ఒకటి కట్టించి పెంద్యాల, కానూరు - కానూరగ్రహారముల, సరిహద్దు

రైతులోకం

పుంతలోనుంచి ఉసులుమఱ్ఱు, కానూరగ్రహారముల సరిహద్దు పుంతమీదుగా, ఒక కాలువ త్రవ్వించి, తణేళునుండి గోదావరిలోనికి మురుగుమార్గ మేర్పరచవలయును. ఈమార్గమే యుక్తమైనది. ఈ మార్గమేర్పర్చినచో, మా గ్రామములోని 800 యకరములును, కానూరు గ్రామం తాలూకు 600 యకరములున్నూ పెంద్యాల, కోరుపల్లె జీడిగుంట, ఉసులుమఱ్ఱు గ్రామముల తాలూకు సుమారు 1200 యకరముల భూమిస్నీ మురుగునష్టము నుండి విముక్తి చెందగలవు. ప్రజాప్రభుత్వమైన కాంగ్రెసు ప్రభుత్వమువారీ చిన్నపనిని చేయించి యీ యీ గ్రామరైతుల సానుభూతిని పొందెదరని యాశించుచున్నాము.

సాగు కాబడుట ఎట్లు? లోగడ విద్యేశ్వరం గోపవరం, కానూరు ప్రాజెక్టులకు స్కీములు తయారు చేసియున్నారు. కనుక అ స్కీముల ప్రకారం పై ప్రాజెక్టులు నిర్మించబడినచో మా గ్రామం తాలూకు భూమిలో క్రీ పంటలు సాగు కాబడును. కనుక సదరు ప్రాజెక్టు లత్యావశ్యకములై యున్నవి. కావున ప్రభుత్వమువారు దీనినిగురించి శ్రద్ధతో పరికింప గోరుచున్నాము.

* * *

శేకూరు ఓవరసీయరు లంచగొండితనం.

ఒక శేకూరు (గుంటూరు జిల్లా) గ్రామవాని యీక్రింది విధముగా వ్రాయుచున్నాడు:

కొమ్మమూరు కాల్వకట్ట 19 వ మైలుదగ్గర 15 అంగుళముల పాలెపుతూము వున్నది. పూర్వమునుంచి యీతూము క్రింద 286 ఎకరములు మాగాని సాగు అగుచున్నది. సదరు తూములో యీమధ్య 3 అంగుళముల తూము ఇరికింపగా, పోయిన సంవత్సరమునకు బాగా నష్టమైకాక పంట చాల నష్టమయ్యెను ఈ వత్సరమింతవరకు 185 ఎకరములుమాత్రమే నాటువడినది. మిగిలిన 101 ఎకరములకు నీరు అందక యింకా నాటుపడలేదు. యీకాలువ యిలాకా ఓవర్సీయరు గారి వద్దకు రైతులందరు వెళ్లి యిరికించిన తూమును తీసివే యుందని మొరపెట్టుకొనగా "నేను ఇక్కడకు వచ్చిన 5 సంవత్సరములనుంచి శేకూరు గ్రామము నుంచి ఒక పచ్చిమిరపకాయయైనను తెప్పించ లేకపోయినాను. యిప్పుడు కాక మరెప్పుడు డిస్తారు." నాకు రు 200/—లు యిస్తే యిరికించిన తూము తీయిస్తానుఅని అన్నారు. రైతులా మొత్తమును భరించలేక నీటికొరకు నానా యిబ్బందులు పడుచున్నారు. యింకా కొంత పొలము నాటుపడలేదు.

గ్రామకాంగ్రెసు సంఘమువారీ సంగతిని తెలిసికొని పెద్దతూములో యిరికించిన 3 అంగుళముల తూమును తీయించుటకు పూర్తిగా ప్రయత్నించుచున్నారు. త్వరలోనే ఫలించునట్లు తెలియుచున్నది. కాని గుంటూరు ఆఫీసులో గుమస్తాలు యిక్కడ ఓవర్సీయరుకు యెప్పుడు మేలు జరుగుచున్నది యీతూము విషయములో మేము మాట్లాడగానే వారికి పోసులో తెలుపుచున్నందున ఓవర్సీయరు గారు ధైర్యముగానే యున్నారు.

కాన పబ్లిక్‌వర్క్సు మంత్రిగారిని లంచగొండితనమును రూపుమాపి యీబీద రైతుల యిబ్బందులను తొలగించుటకు ప్రార్థించుచున్నారు.

కృష్ణా వెస్టరన్ హై లెవెల్ ఛానల్ యొక్క యూస్లుమెయిస్ బ్రాంచి కాలవనుండి శేకూరు గ్రామచెరువు వరకు వచ్చిన బోదె కాల్వక్రింద చెరువులోవున్న జానుభూమి 40 ఎకరములు మాత్రమే ఆయకట్టులోచేర్చి మధ్యనున్న 85 యెకరములు చేర్చలేదు. స్పెషల్‌డ్యూటీవారు స్వయంగాచూచి తప్పక యీపొలమును ఆయకట్టులో చేర్చవలెననియు, లేనిచో రైతులకు మెట్టపైరయినా కాక నష్టపడుదురనియు వ్రాసినప్పటికిని, సబ్‌డివిజనల్ ఆఫీసర్లకు రైతులు అర్జీలను కూడా పంపుకొన్నప్పటికిని, అంగీకరించినవారు లేరైరి. ఈభూమిలో తూము మొగలో వున్నభూమి వర్షాధారముచే 5 సంవత్సరముల నుంచి మాగానిక్రిందనే సాగుచేయబడుచున్నది. దానినికూడా ఆయకట్టుక్రింద చేర్చలేదు. "రెట్టి తీర్వాలను విధించెదము ఆయకట్టులో చేర్చని భూములకు" అని దండూర విన్నందువల్ల రైతులు కొందరు భయపడి మాగానిసాగుకు లాయకైయున్న భూమినికూడా కొంతమంది మాత్రము మెట్టపైరులు వేసుకున్నారు. మిగత వారు మాగాని పైరునే వేసినారు.

కాన రెవిన్యూ మంత్రిగారిని ఆయకట్టులో చేర్చిన భూమికి నజరానాలును, చేర్చనిభూములకు తీర్వలును రైతులనుండి వసూలు చేయకుండునట్లు చేయవలెననియు, పబ్లిక్‌వర్క్సు మంత్రిగారిని మాగానిసాగుకు లాయకైయున్న 85 యకరముల భూమిని పైబోదె కాల్వక్రింద ఆయకట్టులో చేర్పించవలెననియు యీగ్రామ రైతులు ఆయామంత్రులను ప్రార్థించుచున్నారు.

* * *

కొత్తపేటతాలూకా రైతు స్థాయిసంఘ సమావేశము.

ది 12-8-39 శనివారం మధ్యాహ్నం 2 గంటలకు కొత్తపేటలో కాంగ్రెసు భవనము నందు పైసంఘము శ్రీ దామిశెట్టి పార్థసారధి అప్పారావుగారి అధ్యక్షతను సమావేశమై ఈ దిగువకార్యనిర్వాహక వర్గమును ఎన్నుకోవడమైనది.

శ్రీ మంతెన రామకృష్ణంరాజుగారు (ప్రెసిడెంటు)

శ్రీ చింతం సత్యనారాయణరావుగారు (సహాయ కార్యదర్శి)

శ్రీ వేమూరి రామరాజుగారు,

శ్రీ విస్సాప్రగడ వెంకట సూర్యనారాయణగారు (సంయుక్త కార్యదర్శులు)

మరి 7 గురు కార్యనిర్వాహకసభ్యులను ఎన్నుకోవడమైనది.

కామ్రేడ్ చెట్టిపల్లి అకాల మరణమునకు సానుభూతి, బెంగాలు రాజకీయ ఖైదీలను ఎట్టి షరతు లేక వెంటనే విడుదలచేయవలసినదిగాను, కాశీరిజర్వు సమస్య త్వరగా పరిష్కరించి రైతులకు న్యాయము చేకూర్చవలసినదిగాను, జమీందారీ బిల్లు త్వరగా అమలులో పెట్టవలసినదిగాను, తాలూకా ప్రజలలో రాజకీయ చైతన్యము పెంపొందచేయుటకు వాలంటీరు యాత్ర సాగించుటకు మొదలైన తీర్మానములు ఆమోదింపబడినవి.

* * *

నందిగామతాలూకా రైతుసంఘం.

ది 3-9-39 ఆదివారము ఉదయం 11 గంటలకు నందిగామలో తాలూకా రైతుసంఘ సభ్యుల సమావేశము జరుగును. గాన సభ్యులెల్లరు తప్పక రాకోరెదను.

విషయాలు

1 ప్రధాన కార్యదర్శిగారి రాజీనామాను గురించి.

2. రాజీనామా అంగీకరించుచో కార్య నిర్వాహక వర్గములో ఖాళీ అయిన పదవిని పూర్తిచేయుట.

3. అసిస్టెంటు కార్యదర్శిని ఎన్నుకొనుట

4. సంఘము ఇంకను బాగా పనిచేయుటకు ఏర్పాట్లు చేయుట.

5 ప్రాథమిక సభ్యులను చేర్పించుట.

కార్యదర్శి ప్రవేశపెట్టు ఇతర విషయములు

బండి తిరుపతయ్య.

సంయుక్తకార్యదర్శి.

గుంటూరుజిల్లా రైతుమహాసభ.

4 వ గుంటూరుజిల్లా రైతు మహాసభ సెప్టెంబరు 5 వ తేదీన రేపల్లెతాలూకా వెల్లటూరు గ్రామములో సమావేశమగును. అధ్యక్ష ప్రారంభోపన్యాసకుల పేర్లు త్వరలో ప్రకటింపబడును.

రైతు నాయకులు ఆచార్య రంగా, కాట్రగడ్డ నారాయణరావు (యం. యల్. ఏ.), పేట బాపయ్య, కొమ్మారెడ్డి సత్యనారాయణమూర్తి గారలు సభకు హాజరయ్యెదరు.

జమీందారీ, ఈ నాంవారీ బిల్లు, రైతుల యిరిగేషన్ యిబ్బందులు, శాయింటుపట్టాలు, మురుగు కాల్వలు బొంబాయి కాంగ్రెసు తీర్మానము మొదలగు విషయములు చర్చించబడును.

వెల్లటూరు 26-8-39 } కంతంనేని వెంకటసుబ్బయ్య. సెక్రటరీ. ఆహ్వానసంఘం.

ఆంధ్ర విద్యార్థి సంఘ కార్యాచరణ సమాలోచన

బెజవాడ సమావేశం మొదలు కాకినాడ సమావేశం వరకు

కామ్రేడ్ కె. సోమయ్య

బెజవాడ, కాకినాడ సమావేశాల మధ్యకాలములో ఆంధ్రరాష్ట్ర విద్యార్థిసంఘము నిర్వహించిన కార్యక్రమమేమిటి? అది సామ్రాజ్య వ్యతిరేక పోరాటానికి ఎంతవరకు సహాయకారి అయినది? ఈప్రశ్నకు సమాధానము చెప్పాలంటే బెజవాడ సమావేశములో ఆమోదింపబడిన ముఖ్యతీర్మానముల నెంతవరకు ఆచరణలో పెట్టినది, అవి స్వాతంత్ర్య పోరాటానికెలా తోడ్పడినవని విచారించవలసియున్నది. పొరపాట్లున్నచో నిష్పాక్షికముగా విచారించి భావికార్యాచరణలో యిట్టివి రాకుండా ఉండటానికి ప్రయత్నించాలి.

జనరలు స్ట్రయికు తీర్మానము.

"విద్యార్థుల కష్టనిష్ఠురములు తొలగించుటకై రాష్ట్రమందంతటా జనరలుస్ట్రయిక నిర్వహించుటకు, వివిధ పరిస్థితులను పరిశీలించి కార్యనిర్వాహక వర్గమునకు సలహా నిచ్చుటకును, ప్రభుత్వమునకు, తదితర అధికారులకు విద్యార్థుల అవసరముల నివేదించి తగు ప్రచారము చేయుటకు ఉపసంఘము నియమింపబడినది.

ఈ ఉపసంఘం తన కార్యము చురుకుగా నిర్వహింపలేక పోయింది అని ఒప్పుకోవాలి. ప్రాథమిక హక్కులను గురించి విద్యార్థులలో యెక్కువగా ప్రచారంసాగలేదు. మనకోర్కెల యెడ ప్రజాసానుభూతి సంపాదనకై మనమంతగా ప్రయత్నించలేదు. కారణము కాలవ్యవధి తక్కువ అగుటయు (పరీక్షలు, సెలవులు, సంఘాల ఎన్నికలు, కమిటీ మెంబర్ల సహకారము దొరకకపోవుటయు.)

ఈతీర్మానము నాచరణలోపెట్టుటకు యింతవరకు జరుపబడిన కార్యక్రమము:

1. బెజవాడ సమావేశంలో వివరింపబడిన విద్యార్థుల హక్కులు విశ్వవిద్యాలయాధికారులకు, ప్రభుత్వమునకు తెలుపబడినవి. కాని అధికారులనుండి ప్రత్యుత్తరములేదు.

2. డిటెన్షను విధానాన్నిగూర్చియు, పరీక్షలలో దినమునకొక్క పరీక్షాపత్రమే యుండవలెననియు, యూనివర్సిటీ ఆర్డినెన్సులగురించీ గుంటూరు విద్యార్థులు విద్యాశాఖా మంత్రివద్దకు డిప్యుటేషను తీసుకువెళ్లారు. క్రిందటి నెలలో మంత్రిగారు యీ సంవత్సరమునుండి స్కూలు ఫైనలు క్లాసులలో డిటెన్షనులు లేకుండునట్లు చేసెదమనియు, త్వరలో దీనిపై సర్క్యులరు పంపెదమని తెల్పినారట. యూనివర్సిటీకి సంబంధించిన మిగతా రెండు యిబ్బందులలో తను జోక్యము కలుగజేసుకొనుటకు వీలులేదన్నారు.

3. "రోజుకొక పరీక్షాపత్రము", డిటెన్షను విధానము, కాలేజి తరగతులలో తీసివేయుట యూనివర్సిటీ ఆర్డినెన్సుల గురించి, విశ్వవిద్యాలయ సెనేటర్ల కందరికి ఒక అప్పీలు పంపబడినది.

కాంగ్రెసు సెనేటర్లు ముఖ్యముగా యీవిషయమందు తోడ్పడవలెనని ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులకు విజ్ఞాపన పంపబడినది.

4. "విద్యార్థి హక్కుల దినము", "డిటెన్షను దినము" రాష్ట్రమంతటా జయప్రదముగా జరుపబడినవి.

5. సెనేటు మీటింగు సైడెలలో జరుగనున్నను, విద్యార్థు లూరేగింపుకోవెళ్లి సెనేటర్లను కలుసుకొనవలెనని, విశాఖపట్నంవిద్యార్థి సంఘం తీర్మానించింది.

6. ఉపసంఘం సమావేశమగుటకు ఒకటి రెండు పర్యాయములు ప్రయత్నించినవి. కాని సభ్యులెవ్వరూ సమావేశమునకు పోవుటచే ప్రయత్నములు వ్యర్థమైనవి.

మొత్తంమీద జనరలు స్ట్రయికుకై చేసిన సన్నాహము చాలదని ఒప్పుకోవాలి. కాకినాడ సమావేశం జనరల్ సమ్మెయొక్క సాధ్యాసాధ్యాలను గురించి విపులంగా చర్చించి నిర్ణయించుకోవాలి.

వయోజన విద్య

ఈ తీర్మానములోని సారాంశము, వయోజన విద్యా ప్రచారముయొక్క అత్యావశ్యకతను గుర్తించుచూ, కాలేజీ ఉన్న దినాలలో రాత్రి పాఠశాలలద్వారా, వేసంగి శెలవులలో మే నెల అంతా గ్రామములలో విద్యా ప్రచారముచేయుటకు దీనికై ఏప్రియలు 15 నుండి 25 వ తారీఖు వరకు ట్రెయినింగు క్యాంపు జరుపుటకు, తీర్మానించబడినది. ఇందులకై ఒక ఉపసంఘం నియమింపబడినది. స్థానికసంఘాలు యీ ఉద్యమానకి ధనసహాయ్యము, పాఠశాలల ఉపాధ్యాయులు తోడ్పడునట్లు చేయుటకు, టూరింగు రేడియో సెట్టు, మ్యాజిక్ లాంతరు నిచ్చునట్లు ప్రభుత్వమువారిని కోరత మైనది.

ఈ తీర్మానమెంతవరకు సత్వర స్వాతంత్ర్య సంపాదనకై తోడ్పడుతుంది? ఇంతకన్న సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటములో మనం చేయగల్గిన సహాయమేద్ది? ప్రస్తుతపరిస్థితులెంత తర్కానుకూలముగా నున్నవి? వీటిని గురించి ఆలోచిద్దాము.

గతించిన మూడు స్వాతంత్ర్య పోరాటాలు భగ్నమయినవంటే కారణము ప్రజాబాహుళ్యములో రాజకీయ చైతన్యము లేకపోవుటయే; కార్మికులకు, కర్షకులకు వర్గచైతన్యము కలుగలేదు; దానికై కాంగ్రెసు నాయకులచే, ప్రయత్నమూ చేయబడలేదు. కావున రాబోవు పోరాటములో దేశములోని ప్రజలందరికీ రాజకీయ చైతన్యము కల్గించాలి; అందుకై వారికి విజ్ఞానము నివ్వాలి ఇందులకు విద్యార్థులే సమర్థులు. ఏదేశములోనైనా విద్యావ్యాప్తి జేసినది విద్యార్థులే. చైనా దేశములో స్వాతంత్ర్య పిపాస ప్రజలకు కలుగజేసినది విద్యార్థి బృందమే. ఇప్పటికిగూడ అంటే యుద్ధము, సాహిత్యము ధ్వంసమౌతుంటే చైనా విద్యార్థులు విద్యాప్రచారము పల్లెటూళ్లలో, యుద్ధరంగములందు కావించుచున్నారు. వారి అంతరంగిక విశ్వాసమును బలపర్చుచున్నారు. కావుననే ప్రతి సైనికుడు విజయము తప్పదనే దృఢవిశ్వాసముతో పోరుచున్నాడు.

కాన ఏ పరిస్థితులలో నైనా విద్యార్థులు చేయగలిగిన కార్యక్రమ మొక్కటే; అది రాజకీయ చైతన్యము పెంపొందించుటకై ప్రజా జన విద్యాప్రచారము. ఈ ఉద్యమము దయమా త్రిప్పుడి శక్తి వ్యర్థ కాదు. ఈ కార్యక్రమ మొక్కటే నిర్వహించినను తప్పులేదు. స్వాతంత్ర్యపోరాటానికి మనము చేయగల్గిన సహాయమిది యొక్కటే. ఇది విద్యార్థి సోదరు లందరూ గమనించాలి. ఈ కార్యక్రమము మూలమున క్రొత్త విద్యార్థులు పాల్గొంటారు. ప్రజాసానుభూతి హెచ్చవుతుంది. విద్యార్థి సంఘాల పలుకుబడి, బలము హెచ్చవుతుంది.

ఈ తీర్మానమెంతవరకు ఆచరణలో పెట్టబడినది?

ఎంతవరకు మనమీ కార్యక్రమమును ఆచరణలో పెట్టగలిగాము? మన లోపాలేమి? ఇందులో చిక్కులేమి? మనముగడించిన అనుభవంతో భావి కార్యక్రమమెట్లు వృద్ధి చెయ్యాలి?

1. రాష్ట్రసంఘముగా విశాఖపట్నములో జాలారివాళ్లకు ఒక రాత్రిపాఠశాల నడిపారు, ఇంకా తక్కినచోట్ల కొన్నిపాఠశాలలు విద్యార్థి సంఘములచే నడుపబడినవి. అనేకమంది క్రొత్త విద్యార్థులు పాల్గొన్నారిందులో. అనుభవం చాలాకల్గినది. దీని ఫలితమే వారు తయారు చేసిన విద్యాప్రణాళిక. అక్షరాలనేర్పుటకు క్రొత్త పద్ధతిని కనిపెట్టారు. జనరల్ లెక్కల్లుగూడ సూత్రప్రాయముగా సూచించారు. ఇదంతయు పరీక్షాదశ. ఈ సంవత్సరము గట్టి నమ్మకముతో నీ ఉద్యమము ప్రారంభించారు. మొదలు సెంటరు అయిన విశాఖపట్నములోనే నాలుగు పాఠశాలలు స్థాపింపబడినవి. ఇంకా రెండు మూడు పాఠశాలలీ నెలాఖరులోగా ప్రారంభింపబడుతవి. ఈ పాఠశాలల్లో, అన్ని తెగల శ్రామికులు చదువుతున్నారు. వారము చివర ఉపన్యాసము జరుగుతూంటుంది. ఇంకా ఇతర స్థలాల్లో పాఠశాలలు పెట్టవలసిందని ఎందరో అడుగుచున్నారు.

2. ఈ విద్యార్థి సంఘమే భోగాపురములో జరిపిన విద్యాప్రచారముగురించి, "నవశక్తి"లో విపులముగా ప్రకటించబడినది. ఇది గూడా పరీక్షాదశయే. కాని జయప్రదమైనది. రాబోయే సెలవుల్లో ద్రవ్యసహాయము ఉంటే బ్రహ్మాండమైన విద్యాప్రచారము గావింపవచ్చు ఈ అనుభవముతో.

3 రాష్ట్రసంఘము, ప్రతి స్థానికసంఘము తప్పనిసరిగా కనీసమొక్క పాఠశాలయైనా స్థాపించవలసినదిగా సర్క్యులరు పంపబడినది. గుంటూరులో "టానరీ" వర్కర్సుకు ఒక పాఠశాల నడుపుతున్నారు. చీరాలలో మూడు పాఠశాలలు జరుగుచున్నవి.

4. ఇచ్ఛాపురములో, ఇతర సామ్రాజ్య వ్యతిరేక సంస్థలతో గలసి రాజకీయార్థిక పాఠశాల ఒకటి నడుపబడినది. పూర్తిగా విద్యార్థులు నడిపిన మొదటిపాఠశాల యిదియే; 30 మంది విద్యార్థులు నెలరోజులు అన్నివిషయాలు, డ్రిల్లు మొదలగువాటిలో శిక్షణపొందినారు. అనేకమైన ఊరేగింపులు, ఉత్సవాలు జరిగినవి. పరిసర గ్రామాల్లో రాజకీయ ప్రచారము జరిగినది. మొత్తముమీద జయప్రదమే అని చెప్పవచ్చును.

మన లోపాలు.

1. తీర్మానములో సూచించిన విధమున కృష్ణాజిల్లాలో 50 గ్రామాలలోను ప్రచారము జరగలేదు. ట్రెయినింగు క్యాంపు జరగలేదు. దీనికి కారణము దేశములోని పరిస్థితుల ఒడుదుడుకులే. ఇది పెద్దలోపము. కాని విద్యార్థి సంఘము పాఠము నేర్చుకొన్నది.

2. ప్రభుత్వము మన ఉద్యమానికి సహాయము చేయలేదు. తగినంత రాయబారము జరగలేదు. ఈ విషయమై ఆందోళన లేవదీయవలసి ఉంటుంది.

3. ద్రవ్యసహాయము చాలా తక్కువ అయింది. ప్రజలు ఉత్సాహంగా విరాళాలు యిచ్చుట లేదు. ఇతర ప్రయత్నాలు చేయుటకు వ్యవధివాలలేదు.

4. విద్యార్థులలో, పల్లెటూరు ప్రచారానికై యెక్కువ ఉత్సాహము కన్పించలేదు. పాఠశాలలకు నోటీసులు పంపినను లాభము లేకపోయినది. అందుచే వర్కర్సు తక్కువమంది అయ్యారు.

5. రాజకీయార్థిక పాఠశాలయు, విద్యాప్రచారమును, ఒకేజిల్లాలో జరుగుట మూలమున మొదటిది రెండవదానికి కొంత ఆటంకము కలుగజేసింది.

6. ఇంకా సంఘాలు అన్ని స్థలములలో లేవు. ఉన్న సంఘాలన్నీ రాష్ట్రసంఘముతో ఉత్తర ప్రత్యుత్తరములు జరుపుటలేదు.

7. సభ్యుల సంఖ్య హెచ్చుజేయవలసి ఉన్నది. సభ్యత్వపట్టీ, రాష్ట్రకోటా, ఎన్నో స్థలములనుంచి రావలసిఉన్నది.

8. తీర్మానములోఉన్న లలిత కళలు ఆచరణలో పెట్టలేకున్నాము.

భావి కార్యక్రమము.

1. ఈకార్యక్రమము జయప్రదము కావలెనన్నచో ఇంకా యెక్కువ ప్రచారము చేయవలసి ఉంటుంది

2. "లిటరసీ" దినము జరుపవలెను రాష్ట్రమందంతా.

3 ఇప్పటినుంచే చందాలు మొదలగునవి వసూలుచేయాలి. నాటకాలు, యింటి యింటి చందాలు వసూలుచేయాలి. అన్ని స్థానిక సంఘాలు సహాయముచేయాలి. "లిటరసీ" ఫండు నొకటి మొదలుపెట్టాలి.

4. ప్రభుత్వసహాయము కొరకు ఆందోళన చేయాలి.

5. విశ్వవిద్యాలయాధికారులతో సంప్రదింపులు జరపాలి.

6. సుశిక్షితమైన వాలంటీరు దళమును తయారుచేయాలి.

7. అధ్యయన తరగతులు అన్ని స్థలాలలో సంవత్సరమంతా జరపాలి.

నిర్మాణ సమస్యలు.

వీటిపై ప్రత్యేకముగా తీర్మానము లేదు. బెజవాడ సమావేశములో నూతన కార్యక్రమం గురించి తీర్మానము ఆమోదింపబడినది. అం

(మిగతా 18 వ పేజీలో)

ప్రయాణీకుడు

నిజంగానా, మైడియర్!

భార్య

ఇవాళ పొద్దున కళాసును ఫోటో తీశాను. మీకు జ్ఞాపకము ఉన్నదీ నాడు నాకేం ఎలా చూడాలో?

విలేఖరి

(లోపలికి పిచ్చి బ్రూచ్‌లేలో) ఆష్లే పట్టి మూర్ఖుడు. నదిలో ఈదగల శక్తి లేనివాడు పడవలో కళాసుతో ఎందుకు దెబ్బలాడాలి?

బ్రూచ్‌లే

(తీక్షణంగా చూసి) ఇవి నవ్వులాటకు సమయంకాదు!

లేసతి

ఆ మాటంతాలు తల్చుకోండి, తెలుస్తుంది!

విలేఖరి

మహంతాలు!

ప్రయాణీకుడి భార్య

అతని గుడ్లు పీకేయాలని నేను విన్నాను.

ప్రయాణీకుడు

కాళ్ళతోలు వొలిచారట!

మిషనరీ

శవాన్ని ఉరికట్టారట!

విలేఖరి

(కోపంతో) నన్ను చెప్పనీయండి!

బ్రూచ్‌లే

చెప్పనియ్యను!

లేసతి

ఒక ఆదర్శం కోసం మరణించిన ధీరుణ్ణి చూసి నవ్వడమా! అందుకు మేము అంగీకరించము.

బ్రూచ్‌లే

ఆష్లేను చంపిన నేటివ్‌జాతి, ఎప్పుడో ఒకప్పుడు బాధపడకపోదు. మన తెల్ల రాజ్యాల శక్తి, కీర్తి వాళ్ల మట్టిలో కలపదల్చుకొంటే మనం ఊరుకొంటామా?

విలేఖరి

తెలిసిందినాకు. అర్థమయింది!

లే

మంచిది!

విలేఖరి

పెకింగ్, వాషింగ్‌టన్‌లలో చాలా ఒత్తిడి తీసుకువచ్చిందన్నమాట— డిప్లమాటిక్ నోట్ ప్రతిఫలం—

లే

పెకింగ్! వాషింగ్‌టన్! ఈ ఆలస్యం గందరగోళంగావుంది.

మిషనరీ

ఒక్క రోజుకూడా మనం ఆలస్యం చేయడానికి వీలులేదు.

ప్రయాణీకుడి భార్య

(ఆవేశంలో వొళ్లు తెలియక) క్షమాపణలు పుచ్చుకోవాలి! కసి తీర్చుకోవాలి మనం! నిరంకుశత్వం ఫలాయించాలి! కెప్టెన్!

లేసతి

(ఆమె తరఫున బొంగుర గొంతుతో మాట్లాడుతుంది) ఒక ఆదర్శం కోసం మరణించిన వాళ్ళకొరకు మనం పగ సాధించి తీరాలి కెప్టెన్!

బ్రూచ్‌లే

చక్కని అభిప్రాయం! రాయబారాల ద్వారా నడుపాలి. (కెప్టెన్ యుద్ధానికి సిద్ధమయ్యే యూనిఫారం దుస్తుల్లో వున్నాడు. తక్కిన వాళ్ళంతా తీవ్రంగా ప్రతిజ్ఞలు చేస్తుంటే కెప్టెన్ ప్రవేశం).

కెప్టెన్

రాయబారం పనికిరాదు.

విలేఖరి

అంటే ఏమన్నమాట?

కెప్టెన్

(నెమ్మదిగా) నాకు—ఆశ్చర్యంగా ఉంది!

బ్రూచ్‌లే

బాక్సర్ విప్లవం అణిచేటప్పుడూ మీరు ఆశ్చర్యపడ్డారు!

కెప్టెన్

(నిర్లక్ష్యంగా) ఎంత మంది చీనావాళ్ళు కలిస్తే ఒక తెల్లవాడికి సరి పోతారు! అని ఆలోచిస్తూ ఆశ్చర్య పడుతున్నాను.

లేసతి

అఘమం పదిమంది!

కెప్టెన్

మునిగి పోయిన మనిషితో!

ప్రయాణీకుని భార్య

ఏమో నాకు తెలియదు.

కెప్టెన్

ఇద్దరు చైనావాళ్ళు ఒక జాతివానితో సరి పోతారు. గోరంత కొండంత చెయ్యవద్దు.

లే

నిజంగా నువ్వు సిసలైన యుద్ధవీరుడవు. పెద్దమనిషివి!

(ప్రవేశము కాపర్)

కాపర్

డాయిన్ ఇక్కడికి వచ్చాడు.

(డాయిన్, అతని తరఫున ఇంగ్లీషులో అనువదించి చెప్పే చైనా యువక విద్యార్థి, ప్రవేశిస్తారు. డాయిన్ ఆజాను బాహుడు. సామాన్లతో క్రిక్కిరిసిన బస్తాలు చిరిగినట్టుగా ఉంటాయి అతనికళ్ళు. చైనావిద్యార్థి మబ్బురంగు గౌను తెల్లలాగూ, జోళ్ళు, నల్లఫ్రేము అద్దాలు, ట్రిల్బీటోపీ ధరించాడు. మంచి చురుకైనవాడు. డాయిన్ శాంతమూర్తి. ఇద్దరికీ భేదము స్ఫుటముగా కనిపిస్తుంది. డాయిన్ మబ్బురంగు గౌను, నల్ల సిల్కు చొక్కా మోకాళ్ళదాకా వేసుకొన్నాడు. నల్లటోపీ పెట్టుకొన్నాడు చాలా గంభీరముగా ఉంటాడు. ఇంగ్లీషురాదు.) (తెల్లవాళ్ళ బోటులో పని చేసే వాచొకడు. పడవ కమ్ముల వెనక ఎవరికీ కనపడకుండా చేరతాడు. వచ్చేదృశ్యము పూర్తి అయ్యేదాకా చైనావాళ్ళూ, కెప్టెన్, పరస్పరము సలాములు చేసుకొంటారు. తెల్లవాళ్ళగుంపులో 'హంతకులు' అని గుస గుసలు వినవస్తవి)

కెప్టెన్

(జనంతో) మమ్మల్ని వొంటరిగా వదలి వెళ్ళిపోండి! మన వాళ్ళం దరికీ విశ్రాంతికోసం గదులు చూపించు, కాపర్!

(అంతా నిష్క్రమణ. విలేఖరి. చైనాకుర్రాడు కనపడకుండా కమ్ముల చాటున మాత్రము వుంటారు.)

విద్యార్థి

మహాఘనత వహించిన వాన్‌షీన్ డాయిన్ సర్కార్ జమీందార్ వారు మీదర్శనము కోసం వచ్చారు, దొరగారి మరణానికి తమ విచారము తెలియ చెయ్యడానికి.

కెప్టెన్

అంటే ఆ కూలీ సంగతేనా?

విద్యార్థి

మాకు తెలిసినంత వరకూ ......

కెప్టెన్

మీకు తిన్నగా తెలియలేదు.

విద్యార్థి

అయితే మొదట కూలీవాణ్ణి ఎదుర్కొన్నది దొరగారు........

కెప్టెన్

ఆష్లే పెద్ద మనిషి, అతను చచ్చిపోయాడుకూడా. అతని దివ్య స్మృతిని కళంకం చెయ్యకు!

విద్యార్థి

కళంకం చెయ్యాలని బుద్ధిపూర్వకంగా చేయ్యలేదు.

కెప్టెన్

మా సామ్రాజ్య చిహ్నమైన బావుటాను లక్ష్యం చెయ్యక చేసిందంతా విప్లవమే!

చీనా [illegible]దనం

రచయిత:

శ్రీ పియో[illegible] కోవ్

అనువాదం:

శ్రీ కృత్తివా[illegible]స తీర్థులు

(నవ్యసాహిత్య పరిషత్తు)

పాత్రలు

★ తెల్లవాళ్లు

కెప్టెన్—'చీనన్' తుపాకీ పడవ

లెఫ్టినెంట్ కాపర్

బ్రూచ్‌లే, అతని భార్య, కుమార్తె [illegible] కార్డిలియా—ఫ్రెంచి వ్యాపారులు

ఆష్లే—అమెరికా కంపెనీ ఏజం[illegible]

మిషనరీ, బోటువాడు, నావికులు[illegible]

అమెరికన్ పత్రికా విలేఖరి

ప్రయాణీకుడు, అతని భార్య

★ చీనావాళ్లు

డాయిన్—జమీందారు

తాయ్‌లీ—ధనిక వ్యాపారి

ఛీ—బోటువాడు, భార్య, కుమార్తె

ఫీ—కళాసుల యూనియన్ చైర్‌మ[illegible]న్, వాడి భార్య

విద్యార్థి—డాయిన్ తరఫున దొరల[illegible]తో ఇంగ్లీషు మాట్లాడుతాడు

ముగ్గురు కళాసులు, ఒక ముసలి [illegible] కళాసు

రెండో కళాసు భార్య, కొడుకు

అమా—తెల్లవాళ్లకు తార్పుడుకత్తె

హొషాంగ్—చైనా జాతీయ సన్యా[illegible]

రేడియో స్టేషన్ కొలిమి కూలీ

తెల్లవారి పడవమీద పనిచేసే కు[illegible]ఱ్రాడు

పోలీసు, ఊరివాళ్లు

విద్యార్థి

కాని, అష్లే అమెరికావాడు.

కెప్టెన్

ఎలాగయినా ఆయన మా తెల్ల జాతివాడేగద!

(విద్యార్థి, డాయిన్ మెల్లగా [illegible] స్వభాషలో మాట్లాడుకొన్నాక)

విద్యార్థి

హత్య జరిగిందంటారా?

కెప్టెన్

అవును!

విద్యార్థి

మా మాట వినండి. అసలు సంగతి తెలుసుకోడానికి విచారణకు ఒక పెద్ద మనిషిని ఏర్పాటు........

కెప్టెన్

ఏ పెద్ద మనిషీ నాకు అవసరం లేదు.

విద్యార్థి

మహాఘనత చెందిన డాయిన్ జమీందార్‌గారు దొరగారి మొదల అపరిమిత విచారం........

కెప్టెన్

ఆయన విచారం దయ్యాలు కొట్టా! తెల్లవాణ్ణి చంపితే ఆనేరం శిక్షలేకుండా ఊరికే పోతుందా? ఈ విప్లవానికి ఏమి సంజాయిషీ చెప్తారు?

విద్యార్థి

సంజాయిషీ! ఏమి సంజాయిషీ? ఎందుకు?

కెప్టెన్

ఏం సంజాయిషీ చెప్పాలా? (వేళ్ళు లెక్కపెట్టి) నెంబర్ వన్ - శవాన్ని తీసుకు పోయేటప్పుడు ఊళ్ళో వున్న పెద్ద అధికారులు కూడా వెళ్ళాలి.

నెంబర్ టూ - ఊరి వారంతా వచ్చి ఆష్లే సమాధిమీద నిలువ వుండాలి.

త్రీ - ఆష్లే గారి కుటుంబానికి మీరు సాలీనా భరణం ఏర్పాటు చెయ్యాలి.

విద్యార్థి

మాకు తెలిసినంత వరకూ, ఆష్లే దొరకు కుటుంబంలేదు.

కెప్టెన్

అలా అయితే అతని దగ్గిర బంధువులకు ప్రతిఫలం ఇయ్యవలసి వుంటుంది. (డాయిన్‌తో విద్యార్థి గుస గుస)

విద్యార్థి

మహాఘనత వహించిన డాయిన్ సర్కారువారు నాతో చెప్పారు. మీకు చెప్పమని - మీరు చెప్పిన షరతులు ఈ నూరి ప్రతిష్ఠకు భంగం తెచ్చినా ఆయన షరతులు తోసిరాజనక—

కెప్టెన్

(రెండు వేళ్ళూ కనపరచి) అంతటితో షరతులు పూర్తి కాలేదు.

విద్యార్థి

ఇంకా ఏమున్నాయి, షరతులు?

కెప్టెన్

ఆ హత్యకుగాను కొందర్ని శిక్షించాలి.

విద్యార్థి

విచారణకు ఒక పెద్దమనిషిని ఏర్పాటు చేదాము. విచారణ త్వరలో జరుగుతుంది.

కెప్టెన్

రేపు ఉదయం తొమ్మిది గంటలకు హంతకుణ్ణి పట్టి చంపెయ్యాలి తెలిసిందా?

విద్యార్థి

ఏమీ! విచారణ లేకుండానా!

కెప్టెన్

విచారణ మీపని; శిక్షించడము మా పని.

విద్యార్థి

హంతకుడు దొరక్కపోతే?

కెప్టెన్

అప్పుడు విన్నా, కళాసుల సంఘంలో ఎవరో ఒకరిద్దరు కూలీలను చంపించ వలసి వుంటుంది.

విద్యార్థి (ఆవేశపరవశుడయి)

కెప్టెన్! మీరుకూడా కొంత తెలుసుకోవాలి!

కెప్టెన్

ఏమా ధైర్యం! ఏమి నిర్లక్ష్యం! ఎక్కడ నేర్చుకున్నావ్? మీ విశ్వ విద్యాలయాలకు మేము డబ్బు తగలెయ్యడము మీరంతా నేటివులు చదువుకుని మా మీద తిరగబడి, ఖూనీలు చెయ్యడానికా?

విద్యార్థి

డబ్బు మీదికాదు. నూడప్పే—అందుకే ఫలితం బాక్సర్ విప్లవం!

కెప్టెన్

తిన్నగా సభావుగా మాట్లాడు!

విద్యార్థి

మీ షరతులు విచారించవలసిన[illegible]

కెప్టెన్

విచారించాలి! తప్పదు!

విద్యార్థి

మేము ప్రతిఘటిస్తాము.

కెప్టెన్

మేము ఉరితీయ దల్చుకొన్న వాళ్ళను తీశాక మీ రప్పుడు ప్రతి ఘటించండి!

విద్యార్థి

మీ సామ్యవాద మంత్రి?

కెప్టెన్

మహాఘనతచెందిన సర్కార్‌వారి మంత్రి. సర్కారువారి నౌకా దళం మా ఆపదలను గుర్తిస్తారు. మా షరతులు నువ్వు వొప్పుకోకపోతే, మా తుపాకీలు మీకు సంజాయిషీ ఇస్తాయి.

విద్యార్థి

ఆహా ఏమి రాక్షసత్వం! ఏమి క్రూర........

కెప్టెన్

మేము బాంబులు ఎలా వేస్తామో తెలుసా? మొదట ఫ్యాక్టరీమీద, తరువాత కోస్తా గిడ్డంగులమీద, ముఖ్యంగా తాయ్‌లీ గిడ్డంగులమీద, ఆ తర్వాత రెసిడెన్సీ, డాయిన్‌గారి దివాణం ఆఫీసులమీద, కళాసులు ఉండే చోట్ల, మార్కెట్టుమీద తర్వాత అంతా మరొకసారి బాంబులు!

విద్యార్థి

దొరవారూ! ఇది ఆఫ్రికా కాదండి. మరచిపోయారేమో తమరు,

కెప్టెన్

ఇది చైనాదేశం. నాకు మరపులేదు.

విద్యార్థి

అమాయకులైన ఇద్దర్ని మీరు చంపితే మేము అంగీకరించం.

కెప్టెన్

రేపు ఉదయం తొమ్మిది గంటలకు చెప్పిన ప్రకారము శిక్షజరిపి తీరాలి. లేకపోతే....

విద్యార్థి

నాగరిక ప్రపంచమంతా మీరు చేసే అక్రమాలు, దురంతాలు, రాక్షస పైశాచిక క్రూరకృత్యాలు తెలుసుకొంటుంది. (డాయిన్, విద్యార్థి నిష్క్రమణ) (ప్రవేశం కాపర్, పత్రికా విలేఖరి.)

కెప్టెన్

కాపర్!

కాపర్

అయ్యా.

కెప్టెన్

సిగ్నల్స్!!

కాపర్

(చప్పట్లు) సిగ్నల్సు! (వాట్కిన్స్) పడవమీద తెరచాప కట్టిన స్తంభం దగ్గిర జండాలతో కనపడుతూ),

వాట్కిన్స్

అయ్యా (సలాంచేసి)

కెప్టెన్

(కాపర్‌తో) టెలిగ్రాఫు ఆఫీసు, రేడియోస్టేషను వెంటనే ఆక్ర మించాలి.

కాపర్

(వాట్కిన్స్‌తో) టెలిగ్రాఫు ఆఫీసు, రేడియో స్టేషన్ వెంటనే ఆక్రమించండి.

వాట్కిన్స్

చిత్తం! (సలాంచేసి, యీ వార్తను జండాలు ఊపుతూ తెలియ జేస్తాడు.)

విలేఖరి

(తన నోటుబుక్ తీసి కెప్టెన్‌తో) వార్తను కొంచెం సరి చూస్తారూ?

వీరు యుద్ధ పిశాచానికి బలి కావలసిందేనా?

కామ్రేడ్ అల్లూరి సత్యనారాయణ

కామ్రేడ్స్ ఉ. రామం, ప. రామం, నేను యీనెల 14 వ తేదీన తెనాలి రైల్వేస్టేషనులో సాయంత్రం విజయవాడ పోయే రైలుకోసం యెదురుచూస్తూవున్నాము. బలిష్ఠమైన దేహాలు, విశాలమైన వక్షస్థలాలు, గల 15 మంది యువకులు ప్లాటుఫారంమీద ఒక ప్రక్కగా నిలబడి యున్నారు. వార్ని వెంబడించి ఒక పోలీసు కానిస్టేబిలు ఉన్నాడు. కొందరు బాపట్ల, మరి కొందరు భట్టిప్రోలు యింకొందరు రేపల్లెనుండీ వస్తూవున్నట్లు నాకు చెప్పారు. వారి కళ్లల్లో యేదో ఆలోచన, చింత కనుపించినది. ఏమి నాయనా ఏమిటి సంగతి, ఎక్కడికి వెళ్ళుచున్నారు, మీరు ఎవరు అని అడిగాము. "మేము చాలా మటుకు మహమ్మదీలయులమే నండి. ఒక్కళ్లిద్దరు మట్టుకు హిందువులున్నారు సాహెబని చెప్పారు. ఆ హిందువు లిద్దరూ హరిజనులు. మమ్మల్ని సిపాయిలలో చేరమని ఆయనగారు (పోలీసును చూపిస్తూ) వచ్చి చెప్పారు. మాకు నెలకు ముందు రు 18 లు చొప్పున యిస్తారట, తరువాత జీతం బాగా హెచ్చి పోతుందటండి.. మమ్మల్ని మంచి మంచి ఉద్యోగాల్లోకి కూడా పంపుతారట! బలే సుఖంగా వుంటుందట! భోజనము ఎప్పుడూ మాంసాలతోటి; చేపలతోటి బాగా పెడుతారట. మంచి గౌరవంగా చూస్తారట. అందుకోసమని యిక్కడకంటె అక్కడే సుఖముగా వుంటుందని వెళ్లిపోతున్నాము" అనివారు చెప్పారు. మేము అన్నీ విన్నాము. విని నెమ్మదిగా వారిని వేరే తీసుకవెళ్ళి వీళ్ళు సిపాయిలుగా మిమ్మల్ని యుద్ధంలో బలివేయుదానికి తీసుకు వెళ్తున్నారనీ, జీతాలు యిచ్చేదేమి మాట అటుంచి ప్రాణాలనే యిముడుచు తీసుకుంటారని, ప్రతి సిపాయిలలో వున్నవాళ్ళు సలలబాషలా పెడతారనీ, తెల్లసిపాయిల ముందు నల్లవాళ్లని అవమానం చేస్తారనీ, ఆఫీసర్ల బూట్లు కూడా తుడిపిస్తారని ఒక్కసారి వెళ్ళిన తరువాత యింటికి తిరిగి వచ్చుట అసాధ్యమనీ, పైగా తుపాకులతో మీచేత మీసోదరులైన రైతు యువకులనే కాల్పిస్తారనీ, ఈ యుద్ధము వెళ్లినందువల్ల మనకేమి ప్రయోజనము లేదనీ, తెల్ల భాగ్యవంతులకు మాత్రమే లాభమనీ, నిజమంతా విప్పిచెప్పాము. వాళ్లలో కొందరికి మనసులు తిరిగాయి. సదేస రూపాయిలు [illegible] కష్టమంటే అవి పోతాయేమోనండి అన్నాడొక అమాయకుడు! పదిరూపాయల కోసం చూస్తున్నావా, నీప్రాణము కోసము చూస్తున్నావా అని నవ్వుచెప్పితే నిజమే నని ఒప్పుకున్నారు. యింతలోనే రైలు వచ్చింది. అంతా ఒకే కంపార్టుమెంటులో యెక్కినాము వాళ్లను అనుసరించి పోతున్నాయని మేము చెప్పుచున్న మాటలన్నీ వింటకంగా వినిపించాయి. ఉండి ఉండి ఒకసారి ఉగ్రుడై పోయి మీరల్లా చెప్పదానికి ఏమి హక్కులేదు. మీవరుమీరు? అని మమ్మల్ని దబాయించాడు. అంతే కాకుండా కాంగ్రెసునూ కాంగ్రెసు గవర్నమెంటునూ కూడ తిట్టి, పోయడము మొదలు పెట్టాడు! యింతలో పి. గామం పోలీసును ఎదుర్కొన్నాడు. పెట్టెలో యింకా ఉన్న ప్యాసింజర్లు అంతా ఏమిటి బాబూ అని అడిగారు. జరిగిన విషయము అంతా మేము చెప్పేసరికల్లా, వారు పోలీసుమీద తిరగబడ్డారు "ఏమయ్యా! మంచిమాటలు కూడా చెప్పొద్దు అంటావా? నీవు నాలుగు డబ్బులకోసం వీళ్లప్రాణాలు తీయదానికి, తీసుకొని వెళ్ళుతూవుంటే, ప్రాణాలను రక్షించుకోండి అని ఆ కాంగ్రెసు బాబులు చెప్పడము కూడా తప్పేనా? అని ప్యాసింజర్లంతా ప్రారంభించే సరికి చిక్కిన పేనులాగ కూర్చున్నాడు. యిదంతా చూచి పాపమూ యువకులు ఏమి తోచక ఒకరి మొగం ఒకరు చూచుకుంటూ ఉండగానే, నిడుబ్రోలు స్టేషను వచ్చేసింది. "దిగిరండి నాయనా, మీ యిళ్లవద్ద మిమ్ము భద్రముగా మేము పంపిస్తా"మని హామీ యిచ్చాము. కాంగ్రెసు ద్వారా మీకు యీపోలీసు నిరంకుశత్వము నుండి రక్షణ యివ్వ ప్రయత్నిస్తాము అని కూడా చెప్పినాము. కాని ఆ యువకులు ఏమి చేయజాలని నిస్సహాయులై సజీవ ప్రతిమల్లాగు వుండిపోయినారు! యింతలో రైలు కదిలిపోయింది. మేము ఒక దీర్ఘ శ్వాస విడిచి [illegible] పోయినాము——

యీలాంటి ఘటాలు మనరాష్ట్రములో ఎన్నిచోట్ల నుండి ఎవరికింకా వెళ్ళిపోతున్నాయో బలికి! స్థానిక కాంగ్రెసు సంఘాలు మెలకువగా పనిచేస్తూ యీరిక్రూటుమెంటును వ్యతిరేకముగా పనిచెయ్యకపోతే ఏమీ లాభంలేదు. కాంగ్రెసు యుద్ధవ్యతిరేక అర్మానము నిజముగా అమలు జరుపవలెనంటే యీరిక్రూటుమెంటును అరికట్టాలి. దీన్ని పాఠంగా తీసుకొని స్థానికకాంగ్రెసు సోషలిస్టు, యువజన కార్మిక కర్షక సంఘములన్నియూ పూనుకొని యాంటీ రిక్రూటుమెంటు ప్రచారం తీవ్రంగా సాగించాలి.

ప్రావిడెంటు ఫండుకై రైల్వే కార్మికుల ఆందోళన

21-8-39 సాయంత్రము 5 గంటలకు బెజవాడ యం. యస్. యం. రైల్వే పనివారి యూనియన్ ఆఫీసువద్ద నుండి రైల్వేకార్మికుల గొప్ప ఊరేగింపు బయలుదేరి, అందరికీ "ప్రావిడెంటు ఫండుకావాలి" "హెచ్చు జీతాలు కావాలి" అనే నినాదాలతో రైల్వేకాలనీ అంతా తిరిగి రైల్వే మైదానమునకు జేరారు.

కామ్రేడ్ వి వి. నరసింహం యం. యల్. ఎ గారి అధ్యక్షతను కె. యల్. నరసింహంగారు అఖిలభారత రైల్వే పనివారల ఫెడరేషనువారు ప్రావిడెంటు ఫండు కొరకు చేసిన కృషిని గురించి తెలియజేసారు.

కామ్రేడ్ పి సుబ్బరామయ్యగారు హిందూదేశములో 565.000 రైల్వే వుద్యోగస్థులకు ప్రావిడెంటు ఫండు వసతి లేదని, వారికి ఆ వసతి ఏర్పరచిన 54 లక్షలు సంవత్సరమునకు ఖర్చు అగునని రైల్వేబోర్డు వారు సమాధానము జెప్పుచున్నారు. కాని 1,800 ఆఫీసర్ల ప్రావిడెంటుఫండు వసతులకు షుమారు 28 లక్షలు ప్రతిసంవత్సరము ఖర్చుపెట్టుచూ 565,000 కు ఆ సౌకర్యమును కలుగ జేయకపోవటం విచారకరమనియు. ఆ హక్కు సంపాదించేందుకు కార్మికులందరు ఎట్టి త్యాగము జేసేందుకైనా తయారుగా వుండాలని కోరారు.

తరువాత, బ్రాంచి కార్యదర్శి కామ్రేడ్. ఆర్. వి. సుబ్రహ్మణ్యంగారు. హిందూదేశములో రైల్వేల పైన పెట్టుబడిగాను 26 కోట్ల రూపాయలు వడ్డీ రూపంగా తీసుకొంటూవున్నారనియు అరుగుదలకుగాను షుమారు 10 కోట్లు, ఆఫీసర్ల జీతాలకు 3 కోట్లు, మిలటరీకి తక్కువ చార్జీలు మొదలగు ఖర్చుచేయుచూ రైల్వేకార్మికుల వుద్యోగము పూర్తి అగునప్పటికి తినుటకు తిండికూడా



లేకుండా బాధలు పడవలసిన గతి పట్టుచున్నదనియు తెలియజేసారు. రైల్వే కార్మికుల ముఖ్య కోర్కె అయిన ప్రావిడెంటు ఫండువసతి రైల్వే బోర్డుయివ్వక పోతే రైల్వే పరిశ్రమలో శాంతి వుండదనియు. కార్మికులు అఖిలభారత రైల్వే పనివారల సమ్మేళనమువారు నిర్ణయించునట్లుగా ఎట్టి త్యాగమునైనా జేయుటకు సిద్ధంగా వున్నారని హెచ్చరించుచు ఏకగ్రీవంగా తీర్మానించబడెను.

రాజమండ్రిలో 21 వ తేదీ వర్షం కురుస్తూ వున్నా ఊరేగింపు జరుపబడింది. సాయంకాలము 6 గంటలకు వి. సింహాచలంగారి అధ్యక్షతను బహిరంగసభ జరుపబడింది. రైల్వే ఫెడరేషను రాయబారాలు వివరించబడిన తరువాత. రైల్వే పనివారలందరకు ప్రావిడెంటు ఫండు సౌకర్యాలు కలిగించాలను తీర్మానాలు ఏకగ్రీవముగా అంగీకరించబడెను.

బిట్రగుంటలో 21 వ తేదీ సాయంత్రం 5-30 గంటలకి ఊరేగింపుచేసి, బహిరంగసభ జరుపబడెను. రైల్వే కార్మికులందరికీ ప్రావిడెంటు ఫండు హక్కును ఇవ్వాలనియు, 1931 తరువాత పనినుండి తొలగించిన వారిని తిరిగి పనిలోకి తీసికోవలయుననియు, తీర్మానించిరి. బిట్రగుంట రైల్వే షెడ్డులో సెలవులకు ప్యాసులకు వ్రాసుకొన్న సరియైన జవాబులే యిచ్చుట లేదనియు, తిట్టుట, కొట్టుట జరుగుచున్నదనియు, విచారించి పైకష్టాలను తొలగించాలనియు కోరుతూ తీర్మానించబడెను.

మునగాల పరగణాలో క్షామ పరిస్థితులు

వర్షాలులేవు - బావుల్లో నీరు లేదు - రైతులు భూములను విడుదల పెట్టుతామంటున్నారు

కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు

మునగాల పరగణా ప్రవేశమునకే, ఎల్లవృమా డెల్టా ప్రాంతాలలో నివసించే నాకు సరదా. మిట్టపల్లములుగా ఉన్న ఎల్లాభూముల కొండలు. పల్లెటూళ్లు అచ్చో ఆకర్షణీయంగా ఉంటవి. ముతకబట్టలు కట్టి, పైమీద దుప్పటి కప్పుకొని, లావుపాటి తలగుడ్డలతో చేతకర్రలతో అమాయక రైతులను చూడటానికి నాకెంతో ముచ్చటగా ఉంటుంది. గాలి వెలుతురు చొరరాని, ఎర్రని మట్టిపూయబడిన పాటిమట్టి మిద్దెలు. ఎత్తైయిన ప్రహరీగోడలు. ఉత్సాహంగా మీటింగు పెట్టుకొనే స్థలంలో వచ్చుటంచకటికే; పెద్ద పెద్ద గ్రామాలలో పూర్వపు జమీందార్లు కట్టిన, పాటిమట్టి కోటలు; ప్రతి గ్రామములోనూ నలుచదరముగల ఎత్తైయిన పాటిమట్టి బురుజు. యివన్నీ మధ్య యుగపునాటి పల్లెలను జ్ఞప్తికి తెస్తాయి. అనాటి ఆచారాలు, సంఘకట్టుబాట్లు ఇంకా శిథిలరూపంలో ఉన్నవా అనే సందేహం కలుగుతుంది.

పంచాయితీలు

ప్రాచీనకాలపు పంచాయితీలు ఇంకా గ్రామాలలో ఉన్నవి. వాటిలో వారికి వచ్చు తగవులలో నూటికి 90 పంచాయితీల ద్వారానే తీర్చుకొంటారు తగవుదార్లు. తమకు నమ్మకమున్నవారిని పంచాయితీదార్లుగాఎన్నుకుంటారు గ్రామస్థులంతా ఒకచోట చేరుతారు. రెండువైపులవారు వారి ఆర్గ్యుమెంట్లను చెబుతారు. పంచాయితీవారు తనకు న్యాయమని తోచినరీతిని తీర్పుఇస్తారు. ఈతీర్పును మన్నించనివారిని వెలివేస్తారు. రుజువులు ఏమీ దొరకనప్పుడు బిడ్డను ఎత్తుకొని ప్రమాణం చేస్తే చెప్పినవానిని ఒప్పుకొంటారు. అబద్ధ ప్రమాణం చేసినవారికి తప్పక ఏదో ఒక హాని కలుగుతుందని వారినమ్మకం. అబద్ధ ప్రమాణమంటే భయపడుతారు. ఈపంచాయితీలనుగూర్చి వ్రాసేటప్పుడు నాకు బ్రిటిషు కోర్టులనుగూర్చి ఒకరైతు చెప్పినమాట జ్ఞప్తికి వస్తున్నది. "ఒకే పుస్తకం చదివి ఒకడు అవునంటాడు. ఒకడు కాదంటాడు. ఆ పైనకూర్చున్నవాడు చెప్పరాదూ అవునోకాదో? ఇవన్నీ డబ్బు కాజేయడానికి వేసాలు."

ఈనెల 13 వ తేదీ ఉదయం మునగాలకు దగ్గరగాఉన్న నారాయణగూడెమునకు ఎర్నేని సుబ్రహ్మణ్యంగారు, ఎస్టేటు కరణంతోసహా వెళ్లాను. గ్రామస్థులు ఎదురుగావచ్చి వారి గోడులన్నీ చెప్పుకో మొదలిడారు. మేము వరుసగా పాడైపోయిన బావులను తనిఖీచేయ మొదలుపెట్టాం. ఆ వూరిలో ఉన్న బావులలో మూడువంతులు పూడిపోయి మొక్కలు మొలచి సేద్యమునకు పనికిరాకుండా వున్నవి. ఆ బావులక్రింద వున్న భూములకన్నిటికి రు 5 మొదలు 10 వరకు బగాయితీ రేటు యివ్వవలెను. ఈ భూములనన్నిటినీ మెరక హద్దులోనికి మార్చుమని రైతులు కోరారు. మెరకహద్దులోనికి మార్చితే యకరానికి ఒకరూపాయి యివ్వవలసివస్తుంది. ఈ విధంగా ఎస్టేటు అన్ని గ్రామాలలోను చాల బావులు పూడిపోయి ఉన్నవి. రైతులు ఎన్నో సంవత్సరాలనుండి హెచ్చు సిస్తును తమ చెమట వోడ్చి కట్టుచున్నారు.

వర్షాలు లేవు

ఆ వూరి చెరువులో ఒక్క చుక్కయినా నీరు లేదు. మోటలతో పిల్లకోటి సాగు చేస్తున్నారు. వర్షము లేకపోవుటవలన ఎంత నీరు తోడినా రోజుకు 10 సెంట్ల భూమికూడా తడచుటలేదు. బావుల్లో గూడ నీరు దినదినక్కువగా ఊరుచున్నది. దగ్గరిగావున్న నైజాములో సమృద్ధిగా వర్షాలు కురిసి చెరువులు నిండినవి. మేఘానికి గూడ మునగాల పరగణా మీద కోపము వచ్చినదా అన్నట్లు పెద్ద వర్షమే యింకా కురవలేదు. ఒక్క మాధవరం చెరువులో తప్ప పరగణాలోని తక్కిన 37 గ్రామాల చెరువులలో ఒక్క చుక్కయినా లేదు. చెరువులక్రింద చాల భూమి బంజరుగా పడి ఉన్నది. బలవంతంగా రైతులకు అంటగట్టిన యెస్టేటు కమతము లన్నీ బీడుగా ఉన్నవి. ఈ భూములన్నిటికీ ఈ సంవత్సరం నీటి సిస్తు షుమారు యకరమునకు రు 5 లు కట్టుకోవలసినదే. ఈ భూములలో మెట్టపైరు వేస్తే రు 10 లు సిస్తు అంటగట్టుతారు. గనుక ఏ పైరూ వేయకుండా బంజరు అట్టిపెట్టాము. నారాయణగూడెంలో ఒక రైతు తన భూమి తాను ఎరిగినప్పటినుండీ సాగు కావడం లేదని, అనవసరంగా సిస్తు కట్టలేనని, విడుదల పెట్టుతానని చెప్పాడు. కొంచెము రైతులు భూములు దున్ననేలేదు. కారణమడుగగా వారు తమకు దున్నుటకు పశువులు లేవని చెప్పారు. కొనుక్కుంటానికి డబ్బులేదు. కొనుక్కుంటే మేతలేదు. అడవులకు వెళ్ళటానికి వీలులేదు. కమతం భూములు చెరువులలో ఏమి గడ్డిపూసగూడ లేకపోయినా పశువులు వెళ్ళితే బందెల దొడ్డికి యెస్టేటు జవానులు తోలుతారు.

కాంగ్రెసు ప్రభావం

నారాయణగూడెంలో ఒక రైతు నాకు తన నూతిని జూపి "సంవత్సరం 5 బస్తాల వడ్లు కూలీలకు పోసి తీయించినా" అని చెప్పాడు. వెంటనే మరొక రైతు అందుకొని "కష్టపడుతున్నారు. కూలి తీసుకొంటున్నారు. ఊరికెనే కూకుండి జమీందారు కాజేస్తున్నాడు పండిందంతా" అని అన్నాడు. అప్పుడు నేననుకున్నా. మామూలు రైతులకూ కూలీలకు డెల్టా ప్రాంతాలవలె పరస్పర ద్వేషం లేదని. "మీ పరగణాకు కాంగ్రెసు వచ్చిన తరువాత ఏమైనా లాభం కలిగిందా" అని అడిగాను. "కాంగ్రెసు లేకపోతే వీళ్ళంతా ఇట్లుమీతో మాట్లాడుదురాబాబూ, ఏ బండలో వగులగొట్టుతూ ఉందురు" అని అన్నాడు. కాంగ్రెసు ప్రచారము సాగినప్పటి నుండీ వెట్టి, దౌర్జన్యము, ఇండ్లూ పొలాలు ఆక్రమించుట పోయినవి. ఊరును జడిపించే యెస్టేటు జవాను ఇప్పుడు పిల్లి అయిపోయినాడు. ఇప్పుడు ప్రజలు తిండి లేకపోయినా నిర్భయంగా జీవించుచున్నారు.

మునగాల పరగణాకు బావుల క్రింద సాగు చాల ఎక్కువ. చాల బావులు పూడిపోయి ఉండుటవలన చాల భూములలో మెరకపైరులు వేసుకొంటున్నారు. మిరపకాయ, పుగాకు మొదలయిన పంటలు వేయనే వేయుటలేదు. ఇతరచోట్లనుండివచ్చిన పుగాకును కొనుక్కొని కొద్ది కొద్దిగా మోదుగు ఆకులలో చుట్టి ఊదుకొంటున్నారు. పూడిపోయిన బావులను తీయించాలంటే చాల ఖర్చవుతుంది. రైతుల ఇండ్లలో తినుటకు గింజలు లేవు. ఇకబావి పూడిక తీయించే దెక్కడ? రాతి కట్టుకు కడితే బావులు పూడిపోవు. కాని, బండలు కొండలన్నీ ఎస్టేటువే. ఎక్కువ ఖరీదు పెడితేనేగాని కొండ రాయి యెస్టేటు వారివద్దనుండి దొరకదు. నైజాము సరిహద్దులో గ్రామాలు నైజామునుండి చవుకగా రాయిని తెచ్చుకొని బావులు కట్టుకొంటారు. కొత్త బావితీయించాలంటే కనీసం రు150లు అవుతుంది కనుక రైతులు వేరుశనగ మొదలగు పంటలు వేయుచున్నారు. కాబట్టి రైతుల ఆదాయం తగ్గుతోంది. అయినా యెస్టేటు పన్ను మాత్రం తగ్గుటలేదు.

గడ్డిగింజలతో అన్నం

14 వ తేదీ ఉదయం యెర్నేని సుబ్రహ్మణ్యంగారితోసహా తాడువాయి వెళ్లాను. అక్కడ పూడిపోయిన బావులన్నీ చూచిన తరువాత. రైతులు శిస్తులు కట్టగలరో లేదో విచారించుటకు గ్రామములోని ఇండ్లను సోదా చూచుటకు వెళ్లాం. మొదట 30 యకరములుగల ఒక రైతు ఇంట్లోకి వెళ్లాం. మిద్దె పడిపోతుందా, లోన గుంజలు పోటీ పెట్టి ఉన్నాయి. ఒక మూల నుండ గోడ పడిపోయిన సందుగుండా వెలుతురు తప్ప మరి యే వెలుతురు లేదు. నూనె లేని జిబ్బుతలతో ఇంటి యజమానురాలు ఎదురైనది. సుబ్రహ్మణ్యంగారు "ఏమమ్మా, మాకు భోజనం పెడతావా" అని అడిగితే తెలతెలపోయింది. ఒక మూల పళ్లెము నిండా గంజి, అందులో రెండు గుప్పెళ్ల అన్నము, ఉంది. అదీ ఆమెకు తిండి ఆపూటకు. బానలన్నీ వెదికాము. ఒక్క గింజయినా కనుపించలేదు. పడమటింటిలో మోదుగాకుల గుట్ట మాత్రం ఉంది "ఇదేనా మీ సంపద" అని అన్నారు సుబ్రహ్మణ్యంగారు. రెండో ఇంటికి వెళ్లాం. అక్కడ భార్యాభర్తలు విస్తళ్లు కుట్టుతున్నారు. ఒక మూల కుర్రవాడు పళ్లెములోని గంజిలో మెతుకులు ఏరుకు తింటున్నాడు. బానలన్నీ జూచినా ఏమీ గింజలు కనబడలేదు. "ఎలా జీవించుతారు" అని సుబ్రహ్మణ్యంగారడిగారు. రోజుకు వంద విస్తళ్లు కుట్టుతామనీ, 0-1-3 అమ్ముతామనీ, దానితో బియ్యము కొని గంజి త్రాగి ఉంటామనీ చెప్పారు. ఎన్ని ఊళ్లు తిరిగినా ఇంతే. మరి మాలమాదుగుల విషయం చెప్పనే అవసరం లేదు. నైజామునుండి ఈత మట్టలు తెచ్చుకొని వాటిని చీల్చి త్రాళ్లువేసుకొని జీవించుచున్నారు. ఒక హరిజనుడు గడ్డిగింజలు (లోతంగి గింజలు) చూపాడు. అవి తెచ్చుకొని అన్నం వండుకొని తింటున్నారట. ఈత ఆకు గూడా యెస్టేటువారు ఇజారా కిచ్చినారు. మోదుగాకులు మాత్రం ఇజారాలేదు ఇజారా పెట్టాలని అనుకొంటున్న రోజుల్లో కాంగ్రెసు ప్రచారం సాగిందనీ యెస్టేటువారు మోదుగాకులకు ఇజారా పెట్టలేదని రైతులనుండి తెలుసుకొన్నాను. షాహుకార్ల ఇండ్లలో విస్తళ్లు గుట్టలు గుట్టలుగా పడి ఉన్నవి.

దళారీల దోపిడీ

కాని కొనేవారులేక విస్తళ్ళకట్టలు వీధులవెంబడి ఉరేగుతూఉండటం నేనురోజూ మునగాలలో చూశాను. మునగాల పరగణాలో విస్తళ్ళ పరిశ్రమ చాల ఎక్కువ. రు. 0-1-3 కి కొని బెజవాడలో రు.0-4-6, 0-5-0 కు, అమ్మి చాలలాభం మధ్య దళారీలు కొట్టేస్తున్నారు. కష్టించే రైతులకు చెందనే చెందుటలేదు.

తాడువాయి మొత్తంమీద అప్పోసప్పోతెచ్చి శిస్తు కట్టగలవారు నలుగురైదుగురు తప్ప నాకు ఎక్కువ కనబడలేదు. మునగాల తిరిగివస్తూ దారిలో దేవాలయం కోసం రాళ్ళుచెక్కి పడి ఉన్నవి. దేవాలయం పునాదుల వరకు లేచి ఆగిపోయింది. కాంగ్రెసు ప్రచారకులు రాక ముందు, షుమారు సంవత్సరం క్రితం, వెట్టి నిర్బంధం జోరుగా సాగుతున్న రోజుల్లో, చందాలు ప్రోగుజేసి దేవాలయం కట్ట ప్రారంభించారట. కాంగ్రెసు జండా పెట్టిరంతో వెట్టి, నిర్బంధం పోయింది. దేవాలయం ఆగిపోయింది.

మునగాల పరగణాలో నూటికి 90 మంది రైతులు ఆకలి బాధతో మల మల మాడి చస్తున్నారు. ఉదహరణకు ఒకచిన్న ఘటనను చెబుతా ఒక కుర్రవాడు ఒక రైతు ఇంట్లో జొరబడి వారు దాచుకున్న అన్నమును పెట్టుకొని తింటున్నాడట ఆ యింటివాళ్లు వచ్చేటప్పటికి వారు ఎవరి కుర్రవాడైతే నేమి ఆకలితో బాధపడుతున్నాడని చెప్పి, కడుపునిండా అన్నం పెట్టి పంపారట. వేరుశనగ పైరు సగము ధరలకు షాహుకార్లవద్ద జట్టీలుపెట్టి బియ్యము తెచ్చుకొని తింటున్నారు. వర్షాలు సకాలంలో లేకపోవుటవలన సజ్జ పైరు ఎండిపోయినది. వేరుశనగ ఊడలు దిగలేదు పండుతుందో పండదో అనేభయముచేత షాహుకార్లు జట్టీలు పెట్టుకొనుట లేదు. "పండిన తరువాత, రాశిమీద పావులాఎక్కువబెట్టి కొనుక్కొంటాములే" అని అంటున్నారు. భూమితాకట్టుమీద అప్పు దొరికే రైతులు గ్రామానికి నలుగు రైదుగురుంటారో లేదో అనుమానమే. ఇట్టిపరిస్థితులలో ఎస్టేటువారు 70 వేలరూపాయల శిస్తుబాకీలు (అక్రమ శిస్తులతో సహా) చూపుతున్నారు. పునాసకిస్తీ అక్టోబరులో వస్తోంది. ఏవిధంగా రైతులు శిస్తులు కట్టుతారో తెలియదు.

పరగణాకు జీవనాధారమైన బావుల అభివృద్ధికి రైతులకు బండలు దొరకక పోతే, బంజర్లు అడవులు రైతులకు వుచితంగా గొడ్ల మేపుకొనుటకు వదలకపోతే, పుట్టికి ముప్పందుం నాములు, జట్టీలుపోయి పరపతి సంఘాలద్వారా స్వల్పవడ్డీమీద బావుల మరమ్మతులు మొదలైన వ్యవసాయ పనులకు పరపతి పుట్టకపోతే, ముఖ్యముగా యెస్టేటువారు చేసే అక్రమశిస్తులు తొలగకపోతే, రైతులభూమి అంతా యెస్టేటుక్రిందకో, షాహుకార్లక్రిందకో పోతుంది. పరగణా ప్రజలలో నూటికి 80 మంది కూలీలౌతారు చిన్న రైతు కొంతమంది పరగణా విడిచిపెట్టి పోవలసిన గతిపట్టుతుంది గూడా.

వేర్వేరు ప్రదేశాలలో కాంగ్రెసు ప్రచారం

ఉత్తర విశాఖపట్నం జిల్లాలో

శ్రీకాకుళం తాలూకా కాంగ్రెసు కమిటీ కార్యదర్శి శ్రీ గిరిమిల్లి వెంకటరమణమూర్తి గారు, నరసన్నపేట తాలూకా కాంగ్రెసు కమిటీ కార్యదర్శి శ్రీపాద వెంకటసూర్యనారాయణమూర్తి గారు, జిల్లా రైతుసంఘ సంయుక్తకార్యదర్శి శ్రీపాద వెంకట జగన్నాథరావుగారు, కలిసి ఒక ప్రచారక వర్గంగా యీ నెల 12 వ తేదీని ఉర్లాంలో బయలుదేరి, 17 వ తేదీవరకు నుంచ రాపురం, అల్లాడ, ... చోడవరము, నడగాం, రేగుపాడు, పొర్లలగాం, లోలుగ్రువ, గొట్టిపాడు, ప్రియాగ్రహారము, సోలంకి, వెదుళ్ళవలస, తలసముద్రం - గ్రామాలలో బహిరంగసభలు జరిపి ప్రజలను కాంగ్రెసు సభ్యులుగా చేరవలసినదని హెచ్చరిస్తూ ఉపన్యాసాలిచ్చారు. చాలా గ్రామాలలో షావుకార్లు కాంగ్రెసుపై వ్యతిరేక ప్రచారము చేయుచున్నారు. రాబోవు సామ్రాజ్యవాద యుద్ధములో ప్రజలు గ్రేట్ బ్రిటన్‌కు సహాయం చేయరాదనీ, ఆ సమయములో స్వరాజ్య పోరాటం సాగించవలసినదనీ హెచ్చరిస్తూ ప్రచారకులు ఉపన్యాసాలిచ్చిరి. ఏగ్రామంలో చూచినా గ్రామోద్యోగుల విజృంభణం, లంచగొండితనం, వ్యాపించి యున్నవి.

* * *

ఏలూరు తాలూకాలో

ఏలూరు తాలూకా కాంగ్రెసు, తాలూకా సోషలిస్టు పార్టీల యాజమాన్యమున గారపాటి సత్యనారాయణ, పెదసి వెంకటరత్నం, సోమవేది సత్యనారాయణమూర్తి, వల్లపట్ల మాణిక్యాలరావు, గారలతోకూడిన ప్రచారకదళం యీనెల 12 వ తేదీ మొదలు 16 వ తేదీ వరకు వపూరు, అప్పనవీడు, తిమ్మనవిడు, శాస్త్రమూడి, వసంతవాడ, అమృతపల్లి, గంగాపేట, గోగుంట, ఆదిముకుంట, సత్యవోలు, ... పునుకొల్లు, కలపర్రు, కొక్కిరపాడు, పెదకడిమి - గ్రామాలలో నేటి రాజకీయ పరిస్థితులను గురించీ, కాంగ్రెసులో సభ్యులుగా చేరవలసిన అవసరాన్ని గురించీ, అతివాద-మితవాద దృక్పధాలను గురించీ, విపులంగా ఉపన్యాసాలిచ్చారు.

కాని, పొగాకుపన్ను-అమ్మకాల పన్నులను గూర్చి ప్రజలు తీవ్రమైన అసంతృప్తిని చెంది యున్నారు. ప్రచారకులు, 500 రూపాయల లోపు పొగాకుఅమ్మకు చిల్లరదుకాణాలకు పన్ను లేకుండాచేయుట, పొగాకు సొంతానికి ఉంచుకొనుటకు పరిమాణము లేకుండాచేయుట, పొగాకుయొక్క అమ్మకంమీదకాకుండా లాభాలమీద పన్ను విధించుట మొదలైన సవరణలు చేయవలసిందని మద్రాసు ప్రభుత్వంపై ఒత్తిడి తేవలసినదనీ, అందుకు కాంగ్రెసులో సభ్యులుగాచేరి సంస్థను బలవరచాలనీ, ఉపన్యసించారు. తత్ఫలితంగా ప్రజలు కాంగ్రెసు సభ్యులుగాచేర నుద్యుక్తులౌతున్నారు.

* * *

భీమవరం తాలూకాలో

భీమవరం తాలూకా కాంగ్రెసు కమిటీ, కాంగ్రెస్ సోషలిస్టుపార్టీల యాజమాన్యాన వేగేశ సత్యనారాయణరాజుగారు, కృత్తివెంటి వెంకటేశ్వరరావు, గొట్టుముక్కల రామచంద్రరాజు, వర్మ శ్రీరామమూర్తి, గొట్టుముక్కల సుబ్బరాజు, వెంకట మాణిక్యాలరావు, అ. సుబ్బారావు, మంతెన కృష్ణంరాజు, జంపన వెంకట్రామరాజు, కొత్తపల్లి సుబ్బరాజు, పొన్నూరి సోమ..., ... యీనెల 15 వ తేదీని కాంగ్రెస్ ప్రచారము చేయుచుంటూ పెదఅమిరం, పాంద్రం, పెనుమర్రు, కలిదిండి, ఉత్తమాయి, చెరుకువాడ, సప్పనపూడి, ఆయిభీమవరం, ఆకివీడు, మొదలైన గ్రామాలలో సంచారము చేసి, 20-8-39 వ తేదీకి ముగింపజేసి చేయుచున్నారు. పైసభ లన్నింటిలోను రాబోవు సామ్రాజ్యవాద యుద్ధంలో మనదేశానికి కలిగే నష్టమునుగురించీ, బ్రిటిషువారికి ఆ సమయంలో ధన, మనుష్య, సహాయం నిరాకరిస్తూ ప్రజలు అనుసరించవలసిన పద్ధతుల గురించీ ప్రచారకులు ఉపన్యసించిరి. వాచ్చంలో పదిమంది హరిజనులు సైన్యంలోచేర నిశ్చయించుకొని, ప్రచారకుల సలహాప్రకారం మానుకున్నారు. కాంగ్రెసు పిలుపువచ్చిన వెంటనే ప్రజలెల్లరు స్వరాజ్యపోరాటంలో పాల్గొనవలసినదనీ, కాంగ్రెసును బలపరచడానికి పావలా సభ్యులుగా చేరవలసినదనీ, అన్నిసభలలోను హెచ్చరించబడింది.

* * *

నందిగామ తాలూకాలో

నందిగామ తాలూకా రైతుసంఘ కార్యదర్శి శ్రీ బండి పశుపతయ్యగారిట్లు వ్రాయుచున్నారు.

అఖిలభారత రైతుసంఘమువారి ఆదేశాను సారము నందిగామతాలూకా రైతుసంఘము యాజమాన్యమున, జాతీయవాంఛ తీర్మానము, ఫెడరేషన్ ప్రతిఘటన, యుద్ధ సంక్షోభాల ప్రచారము, కాంగ్రెసు చరిత్ర, రైతు ఉద్యమము మున్నగు విషయాలమీద ప్రచారము చేయుటకును, పల్లం సాగుకిరాను చేర్చవలసిన భూములు ఏ గ్రామములో ఎన్ని ఎకరములు వున్నవి, ఆలా చేర్చకపోవుటచే రైతులు పడుచున్న బాధలు, చెల్లించుచున్న పెనాల్టీలు, మొదలగునవి తెలుసుకొనుటకును ఈ 12-8-39 సాయంత్రము కొణకంచినుండి శ్రీ అనుముల రామ.గోవిందశర్మ, శ్రీ బొందలపాటి అనంత రామయ్య, శ్రీ రేపాల బుచ్చిరామ శేషయ్య శ్రేష్ఠిగార్లున్నూ, నేనున్నూ ఒక ప్రచారక దళముగా బయలుదేరితిమి. శ్రీ కిన్నాటి సాంబయ్యగారు మా ప్రోగ్రాము మధ్యలో కలుసుకొనిరి.

ది 12-8-39 నుండి 17-8-39 వరకు భీమవరం, లింగాల, వత్సవాయి, దబ్బాకులపల్లి, పెంటాలవారిగూడెం, పోలంపల్లి, ఇందుగుపల్లి, కన్నెవీడు, చినమోదుగుపల్లి, గంధాయి, మంగొల్లు, చిల్లకల్లు గ్రామాలలో బహిరంగసభలు జరుపబడెను. షుమారు 2650 ప్రజలు మీటింగులలో పాల్గొన్నారు.

వర్తకమునకని వచ్చిన ఇంగ్లీషువారు మన దేశాన్ని ఏవిధముగా సంపాదించిరది, కాంగ్రెస్ చరిత్ర, కాంగ్రెసు మంత్రులు చేసిన మంచి పనులు, బలవంతముగా భారతీయులమీద రుద్దబోవుచున్న ఫెడరేషనును ప్రతిఘటించాలనీ, సామ్రాజ్యవాదాన్ని బలపరచే యుద్ధాలలో భారతీయులెవ్వరు పాల్గొనరాదనీ, సైనికులుగా చేరకూడదనీ, రైతుకూలీలు పడుచున్న బాధలు రైతు సంఘాల ఆవశ్యకత, రైతు ఉద్యమము, త్రిపురి కాంగ్రెసులో ప్యాసయిన జాతీయవాంఛా తీర్మానము, మున్నగువానిగురించి ప్రబోధించుటను. కాంగ్రెసు, రైతు సంఘాలలో సభ్యులుగా చేరవలసినదిగా కోరితిమి.

ప్రతి సభలోను ఫెడరేషన్ ప్రతిఘటించాలనీ, రాబోయే ప్రపంచ మహాసంగ్రామములో భారతీయ లెవ్వరు పాల్గొనకూడదనీ, మున్నగు రాజకీయ ఖైదీలను విడుదల చేయాలనీ, కాంగ్రెసు మంత్రివర్గాన్ని బలపరచాలనీ తీర్మానములు ఆమోదింపబడెను.

వత్సవాయి గ్రామములో బోర్డు గరల్సు స్కూలులో ఇద్దరు పంతుళ్ళను ఒకటే బల్ల ఒకటే కుర్చీవున్నది. 70 మంది పిల్లలున్నారు. 53 సగటుహాజరు. ఒక్క నల్లబల్ల మాత్రమే వున్నది. ఇంటి అద్దె చాలా తక్కువ. పిల్లలు కూర్చొనుటకు ఖర్చు చాలదు.

యారల్ డిస్పెన్సరీలో ఎల్.ఎం.పి. ... కాంపౌండర్, మందులు సప్లయి లేదట, ప్రజలు ఇబ్బందిగా వుంది.

పెంటేలవారి గూడెంలో చుట్టూ వీధులచే చుట్టబడిన ఒక పెద్ద దిగుడుబావి శిథిలావస్థలో వున్నది. ప్రజాసామాన్యానికి కలుకు ఇది ఒక్కటే మంచినీటిబావి. నడిగ్రామములో వుండుటచే ప్రజలకు పశువులకు చాలా అపాయకరముగా వున్నది. హరిజనులు త్రవ్వుకొన్న మంచినీటి బావికి రాయికట్టించుట చాలా అవసరము.

పోలంపల్లి గ్రామములో పోస్టుసౌకర్యము లేదు. కన్నెవీడు గ్రామమునకు రోడ్డుకాంట్రాక్టు అయి చాలాకాలమైనదట కాని వేయలేదు. దానిపోకరుకు ప్రజలు చాలా ఇబ్బంది పడుచున్నారు.

* * *

కావలెను!

జిల్లాలో కో ఆపరేటివ్ పద్ధతులపై తాటినార, గుడ్డలు, కోళ్లు మొదలగు పరిశ్రమలు, ప్లాన్సు నెలకొల్పబడును. వీటిలోను యితర కో-ఆపరేటివ్ సంస్థలలోను పనిచేసేందుకు స్వాతంత్ర్య ప్రియులూ, సమర్థులూ అయినవారు కావాలి. అభ్యర్థులు ఆధమం స్కూలుఫైనల్ వరకైనా చదివి ఉండాలి. మూడుమాసములు స్వంత ఖర్చులమీద తర్ఫీదుపొందాలి. అర్హతల తెలియ జేస్తూ, 4 అణాల తపాలబిళ్లలతో దరఖాస్తుల యీదిగువ చిరునామాకు సెప్టెంబరు 15 వ తేదీలోగా పంపాలి.

చిరునామా:—

ప్రధాన కార్యదర్శి

తూ. గో. జిల్లా ట్రేడ్సుయూనియన్సు కౌన్సిల్. C/O కాంగ్రెసు సోషలిస్టు పార్టీ ఆఫీసు,

కాకినాడ.

* * *

అనంతపురంలో ప్రెస్ వర్కర్సు యూనియన్

ఈనెల 16 వ తేదీ సాయంత్రం 7 గంటలకు అనంతపురం ప్రెస్ వర్కర్సు అందరు యూనియన్ భవనములో కె. వి. రామకృష్ణా ఎం. ఏ. బియల్. గారి అధ్యక్షతను సమావేశమయిరి. యల్. వి దాసుగారు యూనియన్ ఆవశ్యకతను గురించి ఉపన్యసించిన తరువాత కె. వి. రామకృష్ణగారు అధ్యక్షులుగను, వీరయ్య నాయుడుగారు కార్యదర్శిగను ప్రెస్ వర్కర్సు యూనియన్ స్థాపింపబడెను.

తణుకు తాలూకా కాంగ్రెసుసోషలిస్టుపార్టీ

20-8-39 వ తేదీ సాయంకాలము గం 4½ లకు కాబ్రేషన్ యార్డ్ యందు రంగనాయకులు గారి అధ్యక్షతన పై పార్టీ కార్యవర్గము సమావేశమై గావించిన తీర్మానములు—

1. తాలూకా కాంగ్రెసు కమిటీవారు జాతీయవాంఛా తీర్మానము, యుద్ధ ప్రతికూల తీర్మానము ప్రచారముచేయుటకు వాలంటీరు దళము బయలు దేరుటాన తాలూకా ప్రజలు తోడ్పడి ప్రచారము నిర్విఘ్నముగా జరుగునటుల చూడ గోరుచున్నాము.

2. తణుకు తాలూకా కాంగ్రెసు సోషలిస్టు పార్టీ సభ్యులు ఈ క్రింది కార్యక్రమములో ఏదైనా ఒకదానిని సెప్టెంబరు 15 తారీఖులోపల ఆచరణలో పెట్టవలసినదిగా పార్టీ కార్యనిర్వాహక వర్గమువారు కోరుచున్నారు. వీటిలో ఒకదానినైనా నిర్వర్తించలేక పోయినచో దానికి తగినకారణములను తాలూకా కార్యదర్శికి సెప్టెంబరు 20 తారీఖు లోపల తెలియపర్చవలెను. యీ దిగువ కార్యక్రమమును నిర్వర్తించి, రిపోర్టు పంపక పోయినను మరిచ్చిన సంజాయిషీ తృప్తికరముగా లేకపోయినను పార్టీ సభ్యత్వమును గోల్పోయినట్లు నానుభూతిపరులుగా మాత్రమే ఉండగలరని విన్నవించుచున్నాము.

1. మీ గ్రామములోను, చుట్టు ప్రక్కల గ్రామములలోను, కాంగ్రెసు ప్రాథమిక సభ్యులను విరివిగా చేర్పించవలెను.

2. రైతు సంఘమునుగాని, యువజన సంఘమునుగాని ఏదైనా కనీసము ఒక దానిని నిర్మించవలెను (రశీదు పుస్తకములు కావలసినచో తా॥ కాం॥ ఆఫీసులో పార్టీ కార్యదర్శి నందరావు దగ్గర తీసుకొనవలెను)

3. ఒక్కొక్క సభ్యుడు "నవశక్తి"కి కనీసము ఒకసంవత్సర చందాదారునైనను చేర్పించవలెను.

4. 25-8-39 తారీఖున బయలుదేర నున్న జాతీయవాంఛా ప్రచారకదళములో వాలంటీరుగా పాల్గొనుటకు కోరడమైనది (తా॥కా॥ సంఘము తరపునను తాలూకా కాంగ్రెసు సోషలిస్టు పార్టీ తరపునను బయలు దేరును)

3. కాంగ్రెసు తీర్మానించిన ప్రకారము యుద్ధప్రతికూలత గూర్చి ప్రపంచ యుద్ధమునకు అనుకూల వాతావరణ మేర్పడిన యీసమయములో స్వాతంత్ర్యమునకై పాటుపడు మనము యుద్ధములకు ఎంతమాత్రము తావివ్వకూడదని కలకత్తాలో బాట్లీవాలాగారిచ్చిన ఉపన్యాసము రాజద్రోహపూరితమై యున్నదని బెంగాలు ప్రభుత్వమువారు రాజద్రోహముక్రింద కఠిన శిక్ష విధించుట, వ్యక్తి స్వాతంత్ర్యమును అరికట్టుచున్నదిగాన ఆ ప్రభుత్వచర్యను యీ సభవారు ఖండించుచున్నారు.

4. ప్రస్తుత పరిస్థితులలో అఖిలభారత కాంగ్రెసు నాయకులగు శ్రీ సుభాషచంద్రబోసు గారిపై అఖిలభారత కాంగ్రెసు కార్యవర్గంవారు తీసుకున్న శిక్షణచర్య కాంగ్రెసు ఐక్యతకు భంగకరముగాన వారిపై తీసుకున్న చర్యను రద్దుచేయవలసినదిగా కోరుచున్నాము.

జాతీయ నవ... సప్తాహంలో

మనం వేటికొరకు ఆందోళన చేస్తాం?

ఆగష్టు 31

రాజకీయ ఖైదీల విడుదల పౌరసత్వపు హక్కుల రక్షణ

"రాజకీయ ఖైదీలయొక్క, ... డిటెన్యూలయొక్క, విడుదలకై వారు (కాంగ్రెస్ శాసన సభ్యులు) కృషిచేస్తారు.

"చాలాకాలం నుంచి ఇండియాలో రాజకీయ ఖైదీల స్థితి దారుణంగా ఉంది. దానిని బాగు చెయడానికి, మానవులమాదిరిగా వారు చూడబడడానికి, సర్వప్రయత్నములు చేయవలసి యుంది."

—ఎన్నికల ప్రణాళిక.

"ముఖ్యంగా వారు (శాసనసభలయందలి కాంగ్రెస్ సభ్యులు) యీ క్రిందివాటికై పని చేయాలి :

అన్ని నిర్బంధ శాసనాలను రద్దుచేయుట, రాజకీయ ఖైదీలను, నిర్బంధ ప్రవాస శిక్షితులను, డిటెన్యూలను, విడుదల చేయుట"

—ఫిబ్రవరి 1937 లో జరిగిన వర్కింగు కమిటీ తీర్మానం.

* * *

సెప్టెంబరు 1

రైతులయొక్క, కార్మికులయొక్క కోర్కెలు.

భారతదేశమంతటికీ రైతాంగ కార్యక్రమం ఒకటి ఏర్పాటుచేయబడేలోగా యీ క్రిందివనులు చేయవలసియున్నవి:-

1. ప్రస్తుత పరిస్థితులకనుగుణ్యంగా జమీందారీ మక్తాలు, రైత్వారీ రివెన్యూ తిరిగి విధించబడాలి. రెండిటినీ చాలావరకు తగ్గించాలి.

2. ఖర్చుకు తగిన ఆదాయం రాకపోతే అట్టి భూములపై మక్తాగాని, రివెన్యూగాని విధించకూడదు.

3. ఇతర ఆదాయాలమాదిరిగానే, వ్యవసాయంవల్లవచ్చే ఆదాయంమీద ఇన్‌కంటాక్సు విధించాలి. నిర్ణీతమైన మొత్తానికి పన్నులేకుండా చేసి, అంతకుమించివచ్చే ఆదాయముమీద క్రమావృద్ధి సూత్రం ప్రకారం పన్ను విధించాలి.

4. నీటితీరువాయి లన్నింటినీ చాలావరకు తగ్గించాలి.

5. జమీందార్లుచేసే అక్రమవసూళ్లు, మామూళ్లు, వెట్టిచాకిరీ—యివి పూర్తిగా నిర్మూలించబడాలి. మక్తాతప్ప ఏయితర వసూళ్లచేసినా, అట్టి వసూళ్ల శాసనవిరుద్ధం చేయాలి.

6. జమీందారీ రైతులను, కౌలుదార్లందరికీ భూమిమీద వంశపారంపర్య కిరాయితీహక్కు ఉండాలి. భూములలో యిండ్లు కట్టుకొనుటకు వృక్షాలు పెంచుకొనడానికి హక్కుఉండాలి.

7. కో-ఆపరేటివ్ వ్యవసాయపద్ధతిని ఆచరణలో పెట్టించుటకు ప్రయత్నించాలి.

8. పల్లెటూళ్ళలో నివసించే వారి ఋణభారాన్ని తొలగించాలి. దీనిని గురించి పరిశీలించడానికి ప్రత్యేకమైన విచారణ కర్తలను నియమించాలి. రైతులు చెల్లించవలసినట్టియు, అన్యాయమైనవిగా కనుపించేటట్టియు అప్పులు రద్దు చేయబడాలి. ఇది జరిగేలోగా మారటోరియం ప్రకటించి, రైతులకు సులభంగా అందుబాటులో ఉండే పరపతి సౌకర్యాలు ఏర్పాటు చేయాలి.

9. జమీందారీ రైతుల బకాయిలన్నీ రద్దు చేయబడాలి.

10. ప్రతి గ్రామములోను బీడుభూములు ప్రత్యేకించబడాలి. చెరువులు, నూతులు, అడవులు మొదలైనవాటిపై రైతులకుగల హక్కులు గుర్తించబడాలి. వాటిని యెవరూ స్వాధీనపరచుకొన రాదు.

11. మక్తా బకాయిలను యితర ఋణాల మాదిరిగానే వసూలు చేసుకొనాలిగాని, రైతును తొలగించకూడదు.

12. వ్యవసాయ కూలీలకు కనీసపు వేతనము, సరియైన జీవితసౌకర్యాలు శాసనము ద్వారా కలుగజేయాలి.

13. రైతుసంఘాలు గుర్తించబడాలి.

— రైతాంగ కార్యక్రమాన్ని గురించి ఫెయిజ్‌పూర్ కాంగ్రెసు తీర్మానం.

"పారిశ్రామిక కార్మికుల విషయంలో కాంగ్రెసు యీక్రింది సౌకర్యాలు గలుగజేయును: దేశములోని పరిస్థితులనుబట్టి కార్మికుల జీవితపరిమాణము, పనిచేసే గంటలు, ... సౌకర్యాలు, అంతర్జాతీయ పరిమాణముల సమానంగా ఉండాలి. యజమానులకు, కార్మికులకు మధ్య తగాదాలు పరిష్కరించడానికి తగిన యేర్పాట్లుచేయాలి. వృద్ధాప్యమువల్లగాని జబ్బుచేసిగాని, నిరుద్యోగంవల్లగాని ఆర్థిక యిబ్బందులు కలుగకుండా తగిన రక్షణ యివ్వాలి. కార్మికులు తమ హక్కులను రక్షించుకొనేటందుకు యూనియన్లు స్థాపించుకోవడానికి, సమ్మె చేయడానికి, అధికారము ఉంటుంది."

— ఎన్నికల ప్రణాళిక.

* * *

సెప్టెంబరు 2

యుద్ధవ్యతిరేక ప్రచారం.

"ఫాసిస్టు రాజ్యాలకు సహాయం చేస్తూ, ప్రజాస్వామిక ప్రభుత్వాల ధ్వంసం కావడానికి చేయూత నివ్వవచ్చిన బ్రిటిష్ విదేశాంగ రాజనీతితో కాంగ్రెస్‌కు యెట్టి సంబంధములేదు. ఫేసిజాన్ని, సామ్రాజ్యవాదాన్ని, కాంగ్రెసు సమానంగా వ్యతిరేకించుతుంది. ప్రపంచశాంతి, ప్రపంచాభివృద్ధి, కావాలంటే యీ రెండూ నిర్మూలించబడాలి. తక్షణమే ఇండియా స్వతంత్రమైన విదేశాంగనీతిని ఏర్పరచుకోవలెననీ, అవిధంగా సామ్రాజ్యవాదమునుంచి, ఫేసిజం నుండీ, దూరంగా ఉండాలనీ ప్రపంచ శాంతి కొరకు, అభివృద్ధికొరకు, కృషి చేయాలనీ, కాంగ్రెసుయొక్క అభిప్రాయం."

—త్రిపురీ కాంగ్రెస్ తీర్మానం.

"అట్టి సామ్రాజ్యవాద యుద్ధంలో ఇండియా భాగస్వామిగా ఉండజాలదు. బ్రిటిష్ సామ్రాజ్యవాదుల ప్రయోజనార్థం ... కు ఇండియాదేశపు ప్రజలనుగాని, సంపదనుగాని, వినియోగించుకొనే హక్కును కాంగ్రెసు అంగీకరించదు. భారతీయుల యిష్టం లేనిదే ఇండియా ఏయుద్ధములోను పాల్గొనదు. కాబట్టి ఇండియాలో జరుగుతున్న యుద్ధసన్నాహాలను కాంగ్రెసు పూర్తిగా వ్యతిరేకిస్తుంది. యుద్ధ 'మెనోవర్లు', యుద్ధ విమానాల దాడినుండి రక్షించుకొనడానికి చేసే యేర్పాట్లు యివి త్వరలో రాబోయే యుద్ధ వాతావరణాన్ని వ్యాపింపజేస్తాయి కాబట్టి యిట్టి సన్నాహాలు కాంగ్రెసువ్యతిరేకం. ఇండియాను యుద్ధంలో ఉపయోగించుకొనే ప్రయత్నం జరిగితే, దాన్ని మనం ప్రతిఘటిస్తాము."

—హరిపుర కాంగ్రెసు తీర్మానం.

* * *

సెప్టెంబరు 3

ఫెడరేషన్ ప్రతికూల పోరాటం.

"నూతన రాజ్యాంగ చట్టాన్ని కాంగ్రెస్ నిరాకరించింది. సంపూర్ణ స్వాతంత్ర్య సూత్రముపై ఆధారపడు రాజ్యాంగవిధానమే ప్రజలకు అంగీకారముగా ఉంటుంది దానిని ప్రజలే, ప్రజాపరిషత్తు సభద్వారా, యే విదేశ ప్రభుత్వపు జోక్యము లేకుండా, నిర్మించుకొంటారు. ఈ నిరాకరణ విధానాన్ని అంగీకరిస్తూ, రాష్ట్రాలలో కాంగ్రెసు మంత్రివర్గాలు యేర్పడడానికి కాంగ్రెసు అంగీకరించింది. దేశీయులు జరిపే స్వరాజ్యపోరాటాన్ని బలపరచడానికే ఆవిధంగా చేయబడింది. ఫెడరేషన్ విషయములో మాత్రం తాత్కాలికంగా నైనాసరే, ఆకారణం వర్తించదు....కాబట్టి ఫెడరల్ రాజ్యాంగాన్ని తిరిగి యీ కాంగ్రెసు సభవారు ఖండిస్తూ రాష్ట్రీ కాంగ్రెసు కమిటీలు, స్థానిక కాంగ్రెసు కమిటీలు, ప్రజలు, రాష్ట్రీ ప్రభుత్వాలు - మంత్రివర్గాలు ఫెడరేషన్ ఆచరణలోకి రాకుండా అరికట్టవలసినదిగా యీ కాంగ్రెసు హెచ్చరించుతూంది. కాని ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా దానిని ప్రవేశపెట్టడానికి ప్రయత్నం జరిగితే, సర్వవిధములా దానిని ప్రతిఘటించి తీరాలి. రాష్ట్రీ ప్రభుత్వాలు, మంత్రివర్గాలు, దానితో సహకారం చేయకూడదు."

* * *

సెప్టెంబరు 4

విదేశవస్త్ర బహిష్కారం బ్రిటిష్ వస్తు బహిష్కారం

"ఇంతవరకు జరిగిన దానికంటె యెక్కువగా సంపూర్ణమైన బ్రిటిష్ వస్తుబహిష్కారం జరుగుటకు యింకా తీవ్రమైన కృషిచేయవలసినదిగా యీకమిటీ కాంగ్రెసు సంస్థలను; ప్రజలను, హెచ్చరిస్తోంది స్వదేశీవస్తువులు లభ్యంకాకపోతే, యితరదేశాల వస్తువులు కొనుక్కోవచ్చు."

— జూన్ 1930 అ. భా. కాం. వర్కింగ్ కమిటీ తీర్మానం

* * *

సెప్టెంబరు 5

సంస్థాన ప్రజల హక్కులు

"దేశ ... అనేకపోట్ల సంస్థాన ప్రజలు పొందిన చైతన్యాన్ని కాంగ్రెసు మహాసభ ఆహ్వానించుతూ, ఇండియా అంతటికీ కావలసిన స్వరాజ్యానికి యీ చైతన్యం సహాయకారి అని అభిప్రాయపడుతుంది. ఇట్టి స్వరాజ్యానికే కాంగ్రెసు కృషిచేస్తూ వచ్చింది. సంస్థానాలలో బాధ్యతాయుత ప్రభుత్వముకొరకు పౌరసత్వపు హక్కులకొరకు, ప్రజలుకోరిన కోరికను కాంగ్రెసు బలపరచుచున్నది. స్వాతంత్ర్యముకొరకు జరుగుతున్న యీ ఉద్యమాలన్నింటితోను కాంగ్రెసు ఏకీభవిస్తోంది. ఇవి పెద్దపోరాటంలో అవసరమైనభాగాలు.... రాజకీయంగాను సామాజికంగాను, ఆర్థికంగాను, యితరచోట్ల ఎంత స్వాతంత్ర్యం ఉంటుందో సంస్థానాలలోకూడా అంత స్వాతంత్ర్యము ఉండాలి."

— త్రిపురీ కాంగ్రెసు తీర్మానం.

* * *

సెప్టెంబరు 6

జాతీయువాంఛ, జాతీయైక్యత.

"ఇండియాలో నేడుగల స్థితిగతులనుబట్టి చూస్తే, అనగా జాతీయోద్యమంయొక్క సంఘటితశక్తి, ప్రజాసామాన్యంలో అభివృద్ధి చెందుతూన్న చైతన్యము, స్వదేశీసంస్థాన ప్రజలలో కొత్తగా రేకెత్తిన వికాసము, అంతర్జాతీయ పరిస్థితుల గమనము—చూస్తే, స్వయంనిర్ణయ సూత్రము ఇండియాకు నేడు పూర్తిగా వర్తిస్తుందనీ, ప్రజాపరిషత్తుసభ ద్వారా స్వతంత్రమైన ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని స్థాపించుకొనగలమనీ, యీ కాంగ్రెసు అభిప్రాయపడుతోంది....రాష్ట్రీయ స్వపరిపాలనవల్ల స్వీయాభివృద్ధి కలుగదు. దానిద్వారా ప్రజలకు సౌకర్యాలు కలిగించే అవకాశం త్వరత్వరగా అడుగంటుతోంది; ఇక ఫెడరేషన్ ప్రవేశపెట్టబడితే భారతీయుల్ని ఇంకా పీడించివేస్తుంది. కాబట్టి దానిని నిరాకరించవలసియుంది....

"కాంగ్రెసుయొక్క ఆదర్శాన్ని త్వరలో పొందుటకు, జాతీయ-అంతర్జాతీయ క్లిష్ట పరిస్థితుల్ని సరిగా యెదుర్కోవడానికి, దేశీయులందరినీ స్వరాజ్యపోరాటానికి తయారుచేయుటకు, కాంగ్రెసు సంస్థలు, కాంగ్రెసు ప్రభుత్వాలు ప్రజలందరు, సిద్ధంగా ఉండవలసినదిగా హెచ్చరించడమైనది. దేశంలో ఐక్యత సమకూర్చుటకు; మత కలహాలకు, జాతీయ విభేదాలకు, దారితీసే వినాశకరమైన శక్తుల్ని నిర్మూలించడానికి; రాష్ట్రీప్రభుత్వాలు చేసే పనికీ శాసనసభల బయటి కార్యక్రమానికీ, దగ్గర సంబంధం ఉండాలనీ; ప్రజాభీష్టాన్ని క్రియారూపేణ వెల్లడించే సంస్థగా కాంగ్రెసును తయారుచేయాలనీ తీర్మానించడమైనది."

—త్రిపురీ కాంగ్రెస్ తీర్మానం.

[పై తీర్మానాల నాధారం చేసుకొని, మన రాష్ట్రీయ సమస్యలకు వాటిని వర్తింపజేస్తూ, ఆయాచోట్ల ఉపన్యాసాలు, తీర్మానాలు, సినాదాలు, ఉండాలి. దినోత్సవాల రిపోర్టు ఒక ప్రతిని అలహాబాదు అఖిలభారత కాంగ్రెసు కమిటీ ఆఫీసుకు, మరొక ప్రతిని రాష్ట్రీయ మంత్రివర్గానికి విధిగా పంపాలి. —సం.]

రష్యా - జర్మనీ సంధి ఎలా పరిణమించుతుంది?

కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య

22 వ తేదీ సోవియటు యూనియను జర్మనీల మధ్య ఒకరిపై నొకరు దాడి వెడలను అను ఒడంబడిక కుదురుతుందనే వార్త ప్రపంచాన్నంతా దిగ్భ్రమ చెందించింది 23 వ తేదీ జర్మనీ విదేశాంగమంత్రి రిబ్బన్‌ట్రాప్ మాస్కోకు విమానములో వెళ్లాడు. మూడు గంటలు చర్చించిన పిదప ఒక ఒడంబడిక చేసుకొని వచ్చాడు.

ఆ ఒడంబడికలోని షరతులివి:

"1926 ఏప్రియలులో నిర్ణయించుకొనిన తటస్థ ఒడంబడికలోని మూల సూత్రముల ననుసరించి జర్మనీమధ్య సోవియటు రిపబ్లిక్కులమధ్య శాంతిని పెంపొందజేయడానికి జర్మనీ, సోవియటు ప్రభుత్వాలు ఈ క్రింది ఒడంబడికకు వచ్చాయి."

1. ఈ రెండు దేశాలు ఒకరిపై నొకరు బలప్రయోగము చేయుటగాని, ఆక్రమణ చేయుటగాని, లేక మరి యేవిధంగాను ఒకరిపై నొకరు తమంతటగ గాని, ఇతర దేశములతో కలసిగాని దాడి వెడలకూడదు.

2. మరి యేదేశమైనా జర్మనీ, సోవియటు దేశాలపై దండెత్తబూనితే, ఆ దేశానికి ఈ రెండు దేశాలు ఏవిధంగాను సహాయము చేయకూడదు.

3. ఇరువురికి సమానమగు హక్కులకు సంబంధించిన విషయములగూర్చి రెండుదేశాలు కలసి సంప్రదించుచుండును.

4. ఈ రెండుదేశాలలో ఏదో ఒక దేశమునకు వ్యతిరేకంగా ప్రత్యక్షంగాగాని, పరోక్షంగాగాని, మిగిలిన దేశాలు కలియుటకు ప్రయత్నించిన, అట్టి కూటమిలో రెండో దేశం చేరకూడదు

5 ఈ రెండుదేశాలమధ్య ఏ ప్రశ్నపైనను తగాదాగాని, భేదాభిప్రాయాలుగాని వచ్చిన, స్నేహపూర్వక సంప్రదింపులవల్లగాని, లేక మధ్యవర్తి పరిష్కారము మూలంగాగాని, వానిని సర్దుబాటు చేసుకొనవలయును.


6. ఈ ఒడంబడిక 10 సంవత్సరాలు అమలునందుండును. 9 సంవత్సరములు అయిన పిదప ఈఒడంబడికను రద్దు చేయవలసినదిగా జర్మనీగాని, రష్యాగాని నోటీసు ఇవ్వకపోతే మరియొక 5 సంవత్సరములు ఇది అమలునందుండును.

7. ఈఒడంబడికను సాధ్యమైనంతత్వరగా అమలులో పెట్టవలయును. ఈఒడంబడిక సంతకములైన వెనువెంటనే అమలులోనికి వచ్చును.

ప్రపంచ ధోరణి

ఈఒడంబడిక వార్తరాగానే సోవియటు యూనియనును తటస్థముగా నుండునట్లు చేసుకొని జర్మనీ, గత ప్రపంచయుద్ధమునకు పూర్వపు తన సరిహద్దుల వరకు పోలండును ఆక్రమించుకొన నుద్దేశించియున్నట్లు వార్తలు బయలుదేరాయి. ఈఒడంబడిక చేసుకోవడములో జర్మనీ ఉద్దేశము, బ్రిటను ఫ్రాంసులను బెదరించి, పోలండుకు సహాయము చేసెదమన్న వారి వాగ్దానమును అసలు జరుపకుండునట్లు చేయుటయేయని రాజనీతిజ్ఞులు ఊహించసాగిరి. ఈ ఒడంబడికను ప్రపంచములోని పెట్టుబడిదారీ పత్రికలన్నీ ఖండిస్తూ వ్రాశాయి. "శాంతి సమ్మేళనమునకు" నాశనకారి అని వ్రాశాయి. సోవియటు యూనియను జర్మనీ బలపరచడమేగాని మరేమీకాదని మరికొన్ని పత్రికలు వ్రాశాయి. చిన్న దేశాలకు సహాయముచేయడము, ప్రపంచ శాంతికోసం పనిచేయడము, తమ విదేశాంగ నీతియొక్క మూలసూత్రములని సోవియటు ఇదివరకు ప్రకటించినది. వానిని ఈ ఒడంబడికతో మానుకొన్నదని మరికొన్ని పత్రికలు వ్రాశాయి. ఒకరినొకరు నాశనము చేసుకోవాలని గత 6 సంవత్సరములుగా బద్ధవైరమున్న నాజీజర్మనీ, కమ్యూనిస్టు రష్యాకు ఈఒడంబడిక ఏమిటి? ఎలా కుదిరింది అని అనేకమంది ఆశ్చర్యపడసాగిరి.

ఈఒడంబడికతో ఆరంభమయిన ప్రపంచ రాజకీయ పరిణామములోని తీవ్ర గమనమును గూర్చి వ్రాయుటకు ముందు, పై సందేహాలు



ఎంతవరకు సరియైనవి? ఈ ఒడంబడికయొక్క అంతరార్థమేమిటో తెలుసుకొనుట అవసరము.

అంతరార్థం

నేడు ప్రపంచ రాజకీయ చదరంగములో ఎత్తులేమిటో పరిశీలిస్తాము. మ్యూనిక్ ఒడంబడికతో, అనగా జెకోస్లోవేకియా విచ్ఛిన్నముతో యూరపు ఖండమందు జర్మనీ ప్రాబల్యము ఎక్కువై పోయింది. బ్రిటను ఫ్రాంసుల బలము కుంటు పడింది. జర్మనీ, తన సామ్రాజ్య వ్యాపకమునకు కోసం మరింత ముందుకు పోవుటకు అవకాశము కలిగింది. కాని జర్మనీ వ్యాపకము రెండు మార్గాలు మాత్రమే ఉన్నాయి. (1) ఇదివరకే ప్రపంచ ప్రాబల్యము గల్గి ఉన్న బ్రిటిషు సామ్రాజ్యము నుండియైనా దేశాలను లాక్కోవాలి. (2) లేదా సోవియట్ యూనియనుపై దాడివెడలి, దానినైనా ఆక్రమించాలి.

సోవియటు యూనియనుపై దాడివెడలడానికి గాని, లేక ఇటు బ్రిటిషు సామ్రాజ్యముతో ఢీకొనడానికిగాని ముందు జర్మనీ, తన యుద్ధ పరికరాలకు, యుద్ధ సామాగ్రికి, తన యుద్ధ విన్యాసము జయప్రదముసాగించడానికి, (స్ట్రాటజిక్ పొజిషనుకు) రుమేనియా, పోలండులను స్వాధీన పరచుకోవలయును. రుమేనియా యందలి గోధుమలు, పెట్రోలు తన హస్తగతము గానిదే యుద్ధమును చాలకాలము కొనసాగించజాలదు.

సోవియటుపై దాడి వెడలడానికి జర్మనీకి మూడు మార్గాలున్నాయి. (1) బాల్టిక్ దేశాల మీదుగా లెనిన్ గ్రాడ్‌కు (2) పోలండుమీదుగ మాస్కోకు (3) రుమేనియా మీదుగా యుక్రెయిన్‌లోని ఒడెస్సా, సోవియటు పెట్రోలు పరిశ్రమ కేంద్రాలకు. ఈ మూడు మార్గాలు తన చేతిలో ఉండనంతకాలము బలిష్ఠమైన సోవియటు యూనియనుపై దాడి వెడలడము ఆత్మ వినాశకరమని హిట్లరుకు బాగా తెలుసు.

అయితే, రుమేనియా పోలండులను జర్మనీ ఆక్రమించిన జర్మనీబలము మరింత అధికమై బ్రిటనుతోగూడ ఢీకొనగలదు. యూరపులో జర్మనిదే పై చెయ్యి అవుతుంది. అప్పుడు ప్రపంచ ప్రాబల్యముకోసం సోవియటు యూనియనుతో ఢీ కొనడానికన్న బ్రిటనును ఎదుర్కోవడమే సులభమని జర్మనీకి తోచినచో బ్రిటనుకు ముప్పువస్తుంది. అందుచేతనే ఎరల్‌శివార్ ప్రకటించినట్లు డాంజిగ్ బ్రిటిషుసామ్రాజ్య రక్షణానికి ఆఖరి కోట. డాంజిగ్‌ను జర్మనీకి వశం చేయడమంటే, పోలండు,రుమేనియాలను జర్మనీకి వశము చేయడమే. అందుచే బ్రిటను పోలండు విషయములోను, రుమేనియా విషయములోను ఇంత పట్టుపట్టడానికి కారణము.

బ్రిటీషువారి కుటిల నీతి.

కాని జర్మనీని తృప్తిపరచనిచో జర్మనీలో కార్మిక విప్లవము వస్తుందని, కమ్యూనిస్టు ప్రభుత్వము ఏర్పడుతుందని బ్రిటిషు ప్రభుత్వానికి బెదురు ఉంటూనే ఉంది. అందుచే జర్మనీ రష్యాతో ఢీకొనేటట్లు చేస్తే, జర్మనీని బలహీన పరచవచ్చు. వర్గ శత్రువగు సోవియటు యూనియనును కూడ ధ్వంసమొనర్చ వచ్చునని బ్రిటిషు సామ్రాజ్యవాదుల ఆశ. అందుచే బాల్టిక్ రాజ్యాలగుండా లెనిను గ్రాడుపై దాడి వెడలమని సూచిస్తూవచ్చింది. అలా జర్మనీ గావిస్తే, పోలండు, రుమేనియాలు, తుదకు తానుకూడ సాయము చేస్తామని బ్రిటిషు ప్రభుత్వము హిట్లరుకు ఆశ చూపించింది. కావలసినంత అప్పు కూడ ఇస్తామన్నది. జర్మనీని తన ఈప్లాను అంగీకరింప జేయుట కొరకు, సోవియటు యూనియనులో గత 5 మాసాలనుండి రాయబారాలు జరుపుతూవచ్చినా ఒడంబడికకు రాలేదు. అంతేగాక ఒడంబడికకు రాకపోవడానికి కారణము బాల్టిక్ దేశాల స్వాతంత్ర్య రక్షణ విషయము సోవియటు చేసిన సూచనలను తిరస్కరిస్తూ రావడమే. నిజంగా జర్మనీ ఆక్రమణలను, హిట్లరును, అణచి వేయాలంటే రష్యా సూచించినట్లు మిలటరీ ఒడంబడిక చేసుకొని ఉండాలి. అలా చేయక పోలండు, బాల్టిక్ రాజ్యాలచేత సోవియటు సహాయము తమ కవసరము లేదనిపిస్తూ వచ్చింది.

బ్రిటిషు ప్రభుత్వముయొక్క ఈ కుటిల రాజనీతి సోవియటు ప్రభుత్వనాయకులకు మొదటినుండీ తెలిసియేయుండినది. మాల్టోవ్ గత మే నెలాఖరున సోవియటు పార్లమెంటులో ఉపన్యసిస్తూ దీనిని బట్టబయలు చేశాడు. తాము మోసపోయి బ్రిటిషు ప్రభుత్వ లాభాలకోసం జర్మనీతో యుద్ధానికి దిగకుండా జాగ్రత్తపడుతామనికూడ సూచించాడు. జర్మనీతో యుద్ధానికి దిగవలసివస్తే ఒక్క ప్రపంచశాంతి కోసం లేదా చిన్న దేశాలపై ఆక్రమణను అరికట్టడానికే తాము పూనుకుంటామనికూడ సూచించాడు మొదటనుండీ బ్రిటిషు కుటిలనీతి తెలిసియున్నను, జర్మనీ ఆక్రమణలను అరికట్టి ప్రపంచ శాంతిని నెలకొల్పడానికి, బ్రిటిషు ప్రభుత్వము, ఇంగ్లండులోని ప్రజాభిప్రాయానికి లొంగి, తమతో ఒడంబడిక చేసుకుంటుందేమో అనే ఆశతో సోవియటు యూనియను గత మాసాలలో సంప్రదింపులు సాగించింది.

సోవియట్ జాగరూకత.

తుదకు, డాన్జిగ్ విషయములో బ్రిటను జర్మనీతో ఏదో లాలోచీచేస్తూ ఉండడము సోవియటు కనిపెట్టింది. బ్రిటిషువర్తక మంత్రి హడ్సను 100 కోట్ల పౌనులు జర్మనీకి రుణము ఇవ్వడానికి పూనుకోవడము సోవియటు సందేహాలను రుజువుచేసినట్లయింది. ప్రపంచశాంతిని కాపాడాలంటే క్రొత్తమార్గాలు అవలంబించాలని సోవియటు ప్రభుత్వము నిశ్చయించుకుంది. తానవలంబించ దలచుకొన్న క్రొత్తమార్గాల వల్ల ప్రపంచశాంతినంతను కాపాడజాలకపోయినను, కనీసము, ప్రపంచ పెట్టుబడిదారీ రాజ్యాలబారినుండి శ్రమజీవుల ఏకైకరాజ్యాన్ని కాపాడగల్గినను మెరుగేనని సోవియటు నాయకులు నిశ్చయించుకొన్నారంటే, ఆశ్చర్యములేదు. ఈ క్రొత్త మార్గమే జర్మనీతో నిరాక్రమణ ఒడంబడిక.

జర్మనీలో హిట్లరు అధికారానికి రాకముందు జర్మనీ ప్రజాస్వామికానికి, సోవియటు ప్రజాస్వామికానికి మైత్రి ఉండేది. కాని కమ్యూనిజాన్ని అరికట్టి సోవియటు యూనియన్ను నాశనముగావించాలని హిట్లరు అధికారానికి వచ్చిన నాటినుండి ప్రయత్నిస్తూవచ్చాడు. ప్రపంచ శాంతిని కోరుతూవచ్చిన సోవియటు యూనియను, ఫ్రాంసు, జెకోస్లోవేకియాలలో పరస్పర సహాయపు ఒడంబడిక చేసుకొన్నప్పుడు, (1936) జర్మనీకూడ ఆ ఒడంబడికలో చేరమని కోరింది. కానిహిట్లరు నిరాకరించాడు. తదుపరికూడ అనేక

సార్లు సోవియటు యూనియను, జర్మనీతో ఒకరి దేశముపై మరియొకరు దాడివెడలకూడదను ఒడంబడిక చేసుకుందామని సూచించింది. కాని హిట్లరు తృణీకరించాడు. కాని నేడు హిట్లరే రష్యాతో అట్టి నిరాక్రమణ ఒడంబడిక కోసం తహతహ పడసాగాడు. కారణమేమి?

హిట్లర్‌కు ఒడంబడిక ఎందుకు

రష్యాతో యుద్ధముచేయడానికి హిట్లరు కోరిన షరతులను బ్రిటను అంగీకరించడము లేదు. హిట్లరుకు తాను చెప్పినట్లు, తన అధిపత్యముక్రింద రష్యాతో యుద్ధము చేయమన్నదే కాని మరేవిధంగా జర్మనుకు ప్రపంచాధిక్యతవచ్చుటకు బ్రిటన్ తోడ్పడుటలేదు. హిట్లరును బెదరించడానికిరష్యాతోసంప్రదింపులుకూడ సాగిస్తూ ఉంది. హిట్లరు ఈ ఒడంబడికచే బ్రిటను, ఫ్రాంసుల బెదరించ దలచుకున్నాడు.

"డాంజిగ్‌పై నేను (హిట్లరు) దాడివెడలినా, ఈ ఒడంబడిక ప్రకారము సోవియటు యూనియను, బ్రిటను, ఫ్రాంసులతోకల్సి పోలండుకు సాయముచేయదు. రష్యానునమ్ముకుంటే మీకిక లాభము లేదు. రష్యా సాయము లేనిదే డాంజిగ్‌నుగాని పోలండునుగాని మీరు(బ్రిటను-ఫ్రాంసులు) రక్షించలేరు. అందుచే ఇప్పటికైనా తెలివితెచ్చుకుని, డాంజిగ్‌ను, దానితోపాటు పోలండు-రుమేనియాలను నావశమొనర్చి, నాకు సాయముచేస్తే సోవియటుయూనియన్పై నేను దాడివెళ్లెద"నని హిట్లరు బ్రిటను ఫ్రాంసులకు ఈ ఒడంబడికను చూపి, నచ్చచెప్పవచ్చు. ఈ ఉద్దేశముతోనే హిట్లరు సోవియటు యూనియనుతో ఈ ఒడంబడికను కోరి చేసుకున్నాడు.

అయితే హిట్లరు కోరినట్లు బ్రిటను ఫ్రాంసులంగీకరిస్తాయా? అంగీకరించడానికి అవకాశాలు లేకపోలేదు. డాంజిగ్‌ను హిట్లరుకు అప్పగించినపుడు యూరపులో పైచేయి హిట్లరుదే అయినా, ప్రపంచములో పైచేయి హిట్లరుదే కాజాలదు. అమెరికాతో కలసి హిట్లరు అధిక్యతను బ్రిటను అరికట్టవచ్చును. అమెరికా ఆధిక్యతను, హిట్లరును బలపరుస్తూ తన ఆధిక్యతను నిలుపుకొనవచ్చునని బ్రిటిషు సామ్రాజ్యవాదులూహించి జర్మనీకి డాంజిగ్‌ను అప్పగించినా ఆశ్చర్యముండదు. అంతేగాక సోవియటు యూనియనుపై హిట్లరు దాడివెడలునట్లు చేయవచ్చుననికూడ బ్రిటిషు సామ్రాజ్యవాదులు ఇంకను నమ్మవచ్చును.

రష్యా ఎత్తేమిటి?

సోవియటు యూనియను ఇట్టి ఒడంబడిక చేసుకొని జర్మనీచేతిలో ఇంత బలిష్ఠమైన ఆయుధమును పెట్టడము, బ్రిటను ఫ్రాంసులను జర్మనీతో కలసిపోవునట్లు చేయడానికి అవకాశము కలిగించడము, తమకుకూడ ముప్పు తెచ్చుకోవడమేగదా? కొంతవరకు నిజమే. కాని ప్రపంచ శాంతికోసం ఆ అపదనుకూడ ఎదుర్కోడానికి తయారయింది.

ఈ ఒడంబడిక ఏవిధంగా ప్రపంచశాంతికి మార్గము తీస్తుంది? సోవియటు ప్రభుత్వపు ఎత్తు ఆలోచన ఇది. బ్రిటను ఫ్రాంసు, పోలండులు మిలటరీ ఒడంబడికను తనతో చేసుకొనేటట్లు చేయడానికి ఈ ఒడంబడిక నుపయోగించదలచింది. రష్యా సహాయము, బ్రిటను ఫ్రాంసు పోలండులకు తీసుకొనకపోతే, వచ్చేనష్టము రష్యాకేమీలేదు. రష్యా తనకు సహాయము చేయమని ఆదేశాలపై ప్రాధేయపడవలసిన పనిలేదు. రష్యా బలముచూచి జర్మనీకూడ భయపడి, దానితో తాత్కాలికంగానైనా సంధి చేసుకుంటూ ఉంది. అందుచే ఇప్పటికైనా రష్యాతో మిలటరీ ఒడంబడిక చేసుకుంటేతప్ప లాభములేదని బ్రిటను ఫ్రాంసులు గుర్తిస్తాయని రష్యా ఆశ.

ఒడంబడికలో రక్షణ

అయితే, జర్మనీకి వ్యతిరేకంగా మరిమే యితర రాజ్యాలతోను కలువకూడదనే జర్మను సోవియటు పాక్టులోని క్లాజు ఉన్నంతకాలము బ్రిటను ఫ్రాంసులతో ఏరకంగా రష్యా సంధి చేసుకోగలదని పాఠకులకు అనుమానము కల్గవచ్చు. ఒక దేశముపై మరియొకదేశము ప్రత్యక్షంగాగాని, పరోక్షంగాగాని దండెత్తకూడదనియు, దండెత్తినచో మిగిలినదేశాలన్నీ [illegible]లని దండెత్తినదేశాన్ని ఎదుర్కోవాలనే [illegible]డంబడిక చేసుకోవచ్చు. ఆ ఒడంబడికలోకి [illegible] కూడ వచ్చుటకు వీలుంటుంది. ఆఒడంబ[illegible]క, జర్మనీకిగాని, మరియే ఒకదేశానికిగాని [illegible]రేకము గానందున, అన్ని దేశాలు దానిపై [illegible]తకము చేయడానికి వీలుంటుంది. జర్మని [illegible] సంతకము చేయనిచో రష్యా దానిపై [illegible]కము చేయకూడదని లేదు. రష్యా సంతకము చేస్తుంది. జర్మనీతోటి నిరాక్రమణ [illegible]కను కూడ రద్దుచేయడానికి వెను[illegible] జర్మనీ అట్టి సర్వదేశ పరస్పర [illegible] ఒడంబడికమీద సంతకము చేయక [illegible] ఈ నిరాక్రమణ ఒడంబడికను రద్దు [illegible] రష్యాకున్న స్వతస్సిద్ధ హక్కు [illegible]. సోవియటు జర్మను నిరాక్రమణ [illegible] కూడ అట్టి హక్కు ఇవ్వబడి [illegible]

[illegible] చేసుకొన్న ఒడంబడికలో [illegible] దేశముపైనను ఆక్రమణ చేసినపుడు, రష్యాకు ఈ ఒడంబడికను రద్దు చేయడానికి హక్కునిచ్చే క్లాజు ఈ ఒడంబడికలో లేదని పెట్టుబడిదారీ పత్రికలన్నీ ప్రచారం చేస్తున్నాయి. ఇది శుద్ధపొరపాటు ప్రస్తుతము చేసుకొన్న ఒడంబడిక, 1926 లో చేసుకొన్న తటస్థపు ఒడంబడిక సూత్రాల ననుసరించియే చేసుకోబడింది. అప్పటి ఒడంబడికలో ఒక ముఖ్యసూత్రము.

"ఒడంబడిక చేసుకొనే దేశాలలో ఏదైనా, మరియొక దేశముపై ఆక్రమణ గావించిన ఆ ఒడంబడిక రద్దుఅవుతుంది. అందుచే 1926 ఒడంబడికలోని మూలసూత్రాల ననుసరించిన నేడు చేసుకొన్న ఒడంబడిక. కాబట్టి జర్మను మరియొక దేశముపై ఆక్రమణ గావించినపుడు, ఈ ఒడంబడికను రద్దుచేసి ఆక్రమించబడిన దేశానికి సాయము చేయడానికి రష్యాకు అవకాశముంది.

శాంతిని భగ్నపరచిన బ్రిటన్ ఫ్రాంసులు

ఈ అవకాశాన్ని పూర్తిగ వినియోగించాలని, ప్రపంచశాంతిని కాపాడాలని రష్యా. ఈ ఒడంబడికచేసుకొన్నది ఇది జరిగినపిదపకూడ, బ్రిటిషు, ఫ్రాంసు మిలటరీ మిషన్లుతో సంప్రదింపులు కొనసాగించాలని ప్రయత్నించింది కాని పోలండు రష్యా సైన్యసహాయము తన కవసరములేదని మొండిపట్టు పట్టినది. దానివాదనను బ్రిటను ఫ్రాంసులు బలపర్చాయి. అందుచే ప్రపంచశాంతిని కాపాడగల మిలటరీ పాక్టు కుదురడ మసంభవమని రష్యాకు కన్పడింది. అందుచే సంప్రదింపులవల్ల లాభములేదని వానిని మానివేయుటకు సోవియటు ప్రధాని మాల్టోవ్, యుద్ధమంత్రి వార్షిలోవ్ నిశ్చయించుకున్నారు. రేపు జర్మనీ పోలండుపై యుద్ధముచేస్తే, తన సాయము వద్దుఅని మొండిపట్టుగల పోలండుకు రష్యా సాయము చేయకపోవచ్చు. ప్రపంచ శాంతికోసం, చిన్న దేశాల స్వాతంత్ర్య రక్షణకోసం రష్యాయొక్క ఈ ఆఖరి ప్రయత్నమునుకూడ బ్రిటను ఫ్రాంసులు భగ్నమొనర్చాయి.

కాని, సోవియటు, పోలండుకు మోసము గావించింది. ప్రపంచశాంతి భంగము కలిగేటట్లు నడుచుకుంది, జర్మనీ నిరంకుశ నాజీ నియంతను బలపరిచింది అని తప్పుడు ప్రచారము సాగించడానికి, తాము మాత్రము, ఈ పై సిద్ధాంతాలకోసం, యుద్ధముకోసం కూడ తయారని ప్రజలను మోసపుచ్చడానికి బ్రిటను ఫ్రాంసులు ప్రయత్నిస్తున్నాయి.

బ్రిటన్ ఫ్రాంసులలో నిరంకుశ ప్రభుత్వం

ఆగస్టు 23 వ తేదీనే బ్రిటిషు పార్లమెంటు సమావేశమైంది. అంతకు ముందురోజే బ్రిటిషు మంత్రిమండలి సమావేశమై, పోలండుకు తామిచ్చిన [illegible]నము నెరవేర్చి తీరెదమని జర్మనీలోని తమ రాయబారిద్వారా హిట్లరుకు కబురంపించారు. ఆ రాయబారితో హిట్లరు ఇలా జవాబిచ్చాడు. "తూర్పుయూరపులో నాకు ప్రత్యేకత హక్కులున్నాయి. దాని కెవ్వరూ అడ్డు తగులకూడదు. బ్రిటను ఫ్రాంసులు గాని మరి యేదేశముగాని అడ్డు తగిలితే యుద్ధము తప్పద"న్నాడు. పార్లమెంటుకో ఛాంబర్లేను ఎమర్జెన్సీ పవర్సు ఆక్టును ప్రవేశపెట్టి ఒక రోజులో చట్టము గావించాడు.

ఈ చట్ట ప్రకారము ప్రభుత్వము వ్యక్తులను ఎట్టి విచారణ లేకుండా నిర్బంధించవచ్చు. ఆస్తులను వశపరచుకోవచ్చు. ఏ యింట్లోనయినా, ఏ సమయమందయినా ప్రవేశించి సోదా చేయవచ్చు. ఏ చట్టాన్నైనా తమ ఇష్టము వచ్చినట్లు ప్రభుత్వము ఆర్డర్లు,రూల్సు తయారుచేయవచ్చు. ఆ రూల్సు ఇంగ్లీషు మనిషి ఎచ్చటనున్నా వర్తిస్తాయి. ఈ నిర్బంధాలన్నీ మనకు విపరీతముగా కనపడకపోవచ్చు, మన దేశములో ఇట్టి నిర్బంధాలతో చాలకాలముగా అమలులో ఉన్నాయి కాబట్టి. కాని ఇంగ్లండులో ఇట్టి నిర్బంధాలు గత ప్రపంచ యుద్ధ సమయంలో తప్ప మరెప్పుడూలేవు. అయినా, బ్రిటిషు ట్రేడు యూనియను కాంగ్రెసు, బ్రిటిషు లేబరు పార్టీ ఇట్టి నిర్బంధ చట్టాన్ని అంగీకరించాయి. ఛాంబర్లేనుతో కలసి జర్మనీని ఎదుర్కోడానికి తయారయ్యారు. యుద్ధము వస్తే, బ్రిటిషు కాబినెట్‌లోకి అట్లీని (కార్మిక నాయకుని) చర్చిలు, ఈడెనునుకూడ తీసుకుంటారని వార్తలు వస్తున్నాయి. యుద్ధ వాతావరణముతో ఇంగ్లండులోకూడ నిరంకుశ ప్రభుత్వము ఏర్పడింది.

ఫ్రాంసులో,ఇదివరకే పార్లమెంటును పిలువకుండా, కేవలము డిక్రీలతో దలదీరు పరిపాలిస్తున్నాడు. ఇప్పుడు కమ్యూనిస్టు పత్రికలనన్నింటిని అణచివేస్తున్నాడు. పారిస్ నగరంలోని ఏడు కమ్యూనిస్టు పత్రికలను వశపర్చుకొన్నాడు.

ప్రతి దేశములోను సైన్యాలలో చేరవలసినదిగా మొబిలైజేషను ఆర్డర్లు పంపబడ్డాయి. విమాన దాడులనుండి రక్షించు కోటానికి ఏర్పాట్లన్నీ చేయబడుతున్నాయి. కావలసిన ఆహార పదార్థాలను ప్రోగుచేసుకుంటూ ఉన్నారు. బ్యాంకురేటులను పెంచుతున్నారు. బంగారాన్ని ఇతరదేశాలకు పోకుండా చట్టాలు చేస్తున్నారు. ధరలు విపరీతముగా పెంచకుండుటకు తగిన చట్టాలు చేస్తున్నారు. యుద్ధానికి కావలసిన సామగ్రిని ఎగుమతి చేయకూడదని నిషేధిస్తున్నారు. మన దేశములో ఒక ఆర్డినెన్సు ప్రకటించారు. విదేశీయులయొక్క ఆస్థిపాస్తులపైనను, వారు ఎక్కడ ఉండవలసినది, ఏమి చేయవలసినది నిర్ణయించేహక్కు ప్రభుత్వానికి ఈ ఆర్డినెన్సు ఇస్తూ ఉంది. అన్ని దేశస్థులు త్వరత్వరగా శత్రు దేశాలను వదలి తమ దేశాలకు మరలుతున్నారు.

బ్రిటన్ పోలండుల ఒడంబడిక

జర్మనీ ఆక్రమణ అరికట్టాలని పోలండుతో బ్రిటను ఒక ఒడంబడిక చేసుకుంది. 'ఈ ఒడంబడిక ఇంగ్లండుపైగాని, పోలండుపైగాని,ఏ దేశమైనా దండెత్తినపుడు, స్వాతంత్ర్యము హరించే ప్రయత్నమేదైనా ప్రత్యక్షంగా గాని పరోక్షంగాగాని చేసినపుడు, దానివలన యుద్ధమువస్తే రెండుదేశాలు ఒకరి కొకరు పూర్తి సాయము చేసుకుంటాయి. ఏ దేశమైనా యూరపులోని మరేదేశముయొక్క తటస్థతనుగాని స్వాతంత్ర్యమును భంగంచేసే పక్షాన, ఆక్రమింపబడుతున్న దేశసాయముకోసం పోలండుగాని బ్రిటనుగాని ఆక్రమణ చేస్తూఉన్న దేశములో యుద్ధము చేయవలసివస్తే, రెండుదేశాలు పరస్పర సహా చేసుకోవాలి. ఈ రెండుదేశాలయొక్క ఆర్థిక స్వాతంత్ర్యము భంగమొనర్చడానికి ఏ దేశమైనా పూనుకుంటే అట్టి ప్రయత్నాలను భగ్నమొనర్చడానికి రెండుదేశాలు సాయము చేసుకుంటాయి.

యుద్ధం వస్తుందా?

హిట్లరుకు ఈ పార్టీ చూచినా భయము కలుగలేదు. తన "వార్ కౌన్సిలు" (సేనానుల సమావేశము) చేశాడు. ప్లానులన్నీ చర్చించాడు. బ్రిటిషు, ఫ్రెంచి, ఇటలీ, జపాను రాయబారులను పిలిచి కొన్ని సూచనలు గావించాడు. ఆ సూచనలను తీసుకొని బ్రిటిషు రాయబారి లండనుకు విమానంలో వెళ్లాడు. దలదీరు, హిట్లరును, యుద్ధం చేయకుండా పోలండుతో సంప్రదించి ఈసమస్యను పరిష్కరించుకోవలసినదని కోరాడు. హిట్లరు నిరాకరించాడు. తనకు డాన్జిగు, డాన్జిగ్ కారిడరును, (డాన్జిగుకు జర్మనీకి మధ్యనున్న రాష్ట్రము) ఇచ్చి తీరాలి. లేకపోతే యుద్ధము తప్పన్నాడు. రూజ్‌వెల్టు పోలండు దేశ అధ్యక్షునికి, హిట్లరుకు, పరస్పరము సంప్రదించుకొని పరిష్కరించుకోవలసినదని, ఇరువురూ కోరినచో మధ్యవర్తి పరిష్కారము మూలంగానైనా తీర్చుకోవలసినదిగా కోరాడు. హిట్లరును దానికి ఒప్పించమని ఇటలీ రాజునుకూడ కోరాడు. పోలండు అధ్యక్షుడు అంగీకరించాడు. కాని హిట్లరు జవాబే ఇవ్వలేదు. రెండవసారి శాంతియుతంగా పరిష్కరించుకోవలసినదిగా రూజ్‌వెల్టు హెచ్చరించాడు.

హిట్లరు తన యుద్ధ ప్రయత్నాలు సాగిస్తునే ఉన్నాడు. స్విట్జర్లండు, హాలండు, బెల్జియములకు హామీ యిచ్చాడు. అవి తటస్థంగా ఉంటే వాటిజోలికి రానన్నాడు. బ్రిటిషు రాయబారి హెండర్సను హిట్లరు వద్దనుండి తెచ్చిన సందేశాన్ని బ్రిటిషు మంత్రివర్గము రెండు రోజులు చర్చించి జవాబు పంపింది చర్చించింది 28 వ తేదీన హిట్లరు కోరిన హక్కులను అంగీకరించలేదని రాయిటరు వార్త, ఈ సందేశము హిట్లరుకు అంగీకారంగా లేకపోతే యుద్ధము తప్పదని కూడా అంటున్నారు.

ఆంధ్ర మహాసభ

(5 వ పేజీ తరువాయి)

తిరుమలరావుగారిదే గెలిచింది. ఆతీర్మానంలో (1) ఆంధ్రరాష్ట్రోద్యమ చరిత్ర (2) ఈనాడు మంత్రివర్గంచేసిన కృషి. జల్లందు సమాధానం (3) మంత్రివర్గాలు ఇతర చర్యలద్వారా రాష్ట్రం తెప్పించడానికి పూనుకోవాలని. అవసరమైతే శాసనసభలనుండి సభ్యులను రప్పించడానికి. స్థాయిసంఘానికి అధికారం ఈయాలని చివరి భాగం.

గుమ్మడిదల సుబ్బారావుగారి దానిలో (1) శాసనసభ్యుల రాజీనామా (2) బ్రిటిషు. గుడారు వస్తు వస్త్ర బహిష్కారం, తమిళవిజ్ఞాన సంస్థా బహిష్కారము (3) ఆంధ్రరాష్ట్రం అసెంబ్లీ ప్రత్యేకంగా ఏర్పరచి ప్రతిష్ఠించిన చేయడం. చివరకు తిరుమలరావుగారి చిత్తు తీర్మానం ప్రాతిపదికగా ఉండాలనే గెల్చింది.

ఈలోగా కొన్ని తమాషాలు జరిగాయి. తమ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ తిరుమలరావు గారు మాట్లాడారు. కె. వి. రామకృష్ణారెడ్డి గారు (రాయలసీమ) సపోర్టుచేశారు. ప్రపంచ యుద్ధ పరిస్థితులనుగూర్చి చెబుతూ, యుద్ధ వ్యతిరేక ప్రచారం కూడా చేయాలన్నారు వీరు. 'మాడభూషి నరసింహాచారి'గారు చిత్తు తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ "కాంగ్రెసు సంస్థలు మురికి గుంటలై, దుర్వాసన వేస్తున్నాయి" అన్నారు. సభలో తీవ్ర అసమ్మతివలన ఉపసంహరించు కొన్నారు. కాశేశ్వరరావుగారు మధ్యలో తన అసమ్మతిని చూపడానికిలేస్తే "కూచో" మని అన్నిరకాలవారూ, కేకలువేశారు. మరోకసారి కాంగ్రెసులో నరిమన్, ఖరే, గాంధిగార్లకు స్థానంలేదని మాడభూషివారంటే. అపుడూ గోల జరిగింది.

పిల్లలమర్రి ఆంజనేయులుగారు, సమయాను కూలముగా ముక్కాని త్రిప్పారు. తిరుమలరావు గారిని సపోర్టుచేశారు. మునిలివాడైనా హాస్యం చావలేదు. ఉపన్యాస ధోరణే నచ్చింది.

'రమారమణ గోవిందో హారి'తో గుమ్మడి దలవారు లేచారు. అష్టస్నమెంటు మోషన్ పెట్టారు. అధ్యక్షుడు తిరస్కరించాడు. తర్వాత పైన చెప్పిన తీర్మానం ఉపపాదించారు. కాని, వాగ్ధాటి లేదు. 'ఫెనటిజం' జాస్తి. ఎక్కడో ఒక చోట "తుపాకులు అని చెబుతూ," "కాదు కాదు కత్తులు" అని ఆంధ్రత్వానికి నష్టం వస్తుందేమో అని కంగారుపడుతూ చెప్పారు.

తర్వాత ఆంధ్రా 'హెస్లిన్' పంత్రంగివారు లేచారు. ఈయనగారికి అధ్యక్షుని శిరసావహించడం అక్కరలేదు. తనకుకావలసినంత టైం తీసుకొన్నారు తన కిష్టంవచ్చిన పద్యాలు పాడారు. కాంగ్రెసును తెగ తిట్టారు ఆంధ్రుల కేవో అన్యాయాలు జరిగాయంటూ. ఉద్యోగాలనుగురించి చెప్పారు. చాలామంది ప్రేక్షకులు ముఖ్యంగా నిరుద్యోగ యువకులు. సిగ్గుసిగ్గు అని. కాశేశ్వరరావుగారికి సిగ్గు అని కేకలు వేశారు.

తర్వాత అలీబేగ్, తెలుగు సరిగా రాకపోయినా, లాయక అద్యక్షమంత్రిలో. తనక్కి రాజాజీకి జరిగిన సంభాషణలు తెల్పి. మెత్త మెత్తగా కాంగ్రెస్ పార్టీపై ద్వేషం కలిగించి, పైకి పెద్దమనిషిలాగా మాట్లాడారు. మాటల చమత్కృతిలో దెబ్బగొట్టారు. కాని 'డైరక్టు యాక్షన్' పనికి రాదంటూ తిరుమలరావుగారి తీర్మానాన్ని బలపరిచారు. తర్వాత పట్టాభిగారి ఉపన్యాసం తీర్మానానికి సవరణలు చాలా వచ్చాయి. టి. యల్. శాస్త్రి, తుమ్మలగుంట్ల వెంకటరత్నమూంబగార్లు తమ సవరణలపై ఉపన్యాసాలయ్యాక, అర్ధరాత్రికు సభ ముగిసింది. మహిళా సభకు పోనిస్తారో లేదోనన్న భయం వల్ల వెళ్లడం మానివేశాను. నిద్రపోవడంవల్ల 3-45 కి వచ్చాను. అప్పుడు "మ గళ మ మ్మా తెలుగుతల్లి" అనే పాట పెండాల్ బయట విన బడ్డది. స్త్రీల సభ ముగిసింది.

సాయంత్రం

నాల్గు గంటలకు సభాప్రారంభ మయింది. అనేకమంది సవరణ లిచ్చారు. మాట్లాడారు. అందులో తంగిరాల రాధాకృష్ణమూర్తి. బి. యస్. మూర్తి, గద్దె రంగయ్యనాయుడు, దండు నారాయణరాజు, కోదూరు లక్ష్మీపతి. సుబ్బారాయన్ సతి, చావలి బాలసుందరం. పోణుకూరి నాగభూషణం, చింతమనేని భావయ్య చౌదరి, కె. సుబ్బారామమ్మ. మద్ది వెంకట సుబ్బయ్య, కాశేశ్వరరావు, గోవిందాచారి, కోటిరెడ్డి, వి. రంగారెడ్డి. మొదలగువారు ముఖ్యులు. ఇందులో చాలమంది ఎన్ని సవరణలు తెచ్చినా సత్యాగ్రహం చేయాలని, 3 నెలలు లేక ఆరు నెలలు, సంవత్సరం వాయిదాల అనంతరం, సత్యాగ్రహం, త్రివిధ బహిష్కరణ చేయాలని సూచించారు.

ఉపన్యాసాల ధోరణి

చెప్పడం మరచాను. ప్రొద్దున పట్టాభిగారు సభ తనకు చాల వ్యతిరేకంగా ఉన్నా (అంటే ఆయన వ్రాసిన తీర్మానం చాలమందికి తీవ్రంగా లేదని, కాంగ్రెసును ప్రాదేయపడుతుందని అభిప్రాయం) చమత్కారధోరణిలో మాటాడి తన వైపుకు సభను మరల్చుకొన్నారు. ఎన్నో హామెతలు. పిట్టకథలూ చెప్పారు. తన అధ్యక్షపదవి గూర్చి కూడా ఒకమాట సెలవిచ్చారు. "మీ అల్లుడు ఏం చదువుతున్నాడయ్యా అంటే ఐ. సి. యస్. కు కూర్చున్నాడంటారు. అంటే దాని అర్ధం తప్పాడన్నమాట అల్లాగేఉంది నా పని. అరవయ్యో ఏట అధ్యక్ష పదవికి పోటీ చేశాను. అంటే ఓడిపోయాను." మొత్తంమీద రాజాజీ బాగానే కృషి చేశాడు కాని ఎక్కడో "మెలి" ఉందని. ఆ "మెలి" గవర్నర్ లో ఉందని అర్థం వచ్చేటట్లు మాట్లాడారు. తాము జాతీయసమరంలో ఒకభాగంగా రాష్ట్రవిషయం తీసుకొంటాం గాని, రేపు జాతీయ పోరాటం వస్తే, దానికోసం దీన్ని మానుకొనమని చెప్పారు. ఈమాటలో ఇంకొకళ్లు చెబితే చాల గోల చేసేవారు. కాని పట్టాభి కలుమ్లలో ఉంది ఆ మహాత్మ్యం; కాని ఇది దానకుండా దుర్వ్యసలు లేకుండాచేసినందుకు మెచ్చుకోవాలిసిందే

కాశేశ్వరరావు. బి. యస్. మూర్తులు మాటాడుతుంటే. తీవ్రమైన విముఖత ఏర్పడింది. దీనివల్ల మంత్రులూ, కార్యదర్శులూ ఎంత 'అన్ పాప్యులర్' అయింది తెలుస్తుంది. ఒక్క రాజాజీమీద కోపం ఉన్నవాళ్లేగాదు. అందరూ అసమ్మతిచూపారు. కాశేశ్వరరావుగారు లేచినప్పుడు మరింత అల్లరిజరిగింది. ఈసాయంత్రమే పారిశ్రామిక ప్రదర్శనశాలలో బావినీడు గారి సభకు '32' రు హాజరయ్యారంటే, వాళ్ల పలుకుబడి ఎంత సన్నగిలుతోందో చూడండి.

ఉపన్యాసాలలో ఒకరుచెప్పిందే మరొకరు చెప్పడంలో తలనొప్పి పుట్టింది. రాత్రి 8 గంటలకు నడింపల్లి నరసింహారావుగారి వంతు వచ్చింది. తాను స్త్రీల గేటుగుండా వచ్చిన సంగతి మొదలుకొని, తనపై డిసిప్లిన్ చర్య వరకూ మాట్లాడి సత్యాగ్రహం కావాలన్నారు.

సవరణలలో చాల భాగాలంగీకరించారు తిరుమలరావుగారు. పి. వి. శివయ్య (సోషలిస్టు) గారి సవరణ "ఈఆందోళన జరిగినా, సామాన్య ప్రజల కోర్కెలన్నిటి పెట్టి, వెంటనే ప్రచారం చెయ్యాలంటే" కోర్కెలవిషయం వదలి తక్షణం ప్రచారం చెయ్యాలన్న భాగాన్ని అంగీకరించారు.

సవరణలకు సమాధానంచేప్పే తిరుమలరావుగారు ఊరుకోక నరసింహారావుగారు కార్యక్రమం ఇవ్వలేదన్నారు. దానిమీద చాల గోల జరిగింది. అక్కడక్కడా చిన్న దెబ్బలాటలు జరిగాయి చివరకు నరసింహారావుగారువచ్చి వేదిక ఎక్కి శాంతపరచేదాకా, ఆయన అనుచరులు ఊరుకోలేదు. ఈ గందరగోళంవలన తిరుమలరావుగారి అనుకూల వాతావరణ మారింది. 6 నెలలలో ఆంధ్రరాష్ట్రం రాకపోతే త్రివిధ బహిష్కారం, సత్యాగ్రహం సాగించడానికి స్థాయిసంఘానికి అధికారమిస్తూ, తీర్మానం ప్యాసయింది. కాని దానిలోకూడా 'అవసరమయితే' అనేభాగం ఉంది రక్షణకు. గద్దె రంగయ్య నాయుడుగారు వెలిబుచ్చిన "ఆంధ్రరాష్ట్రంకోసం శాసనసభ్యులు రాజీనామాలిస్తే. రైతులకు చేయవలసిన బిల్లులు ప్యాసు కాకముందే రాజీనామాఇస్తే. రైతులలో [illegible] అన్న సందేహం మధ్యతరగతికి తృప్తి వస్తుందన్న' సందేహం మధ్యతరగతికి చెందిన ఈ ప్రతినిధులు ఎవరూ గుర్తించలేదు. ఆంధ్రరాష్ట్రంకోసం మరొకసభ జరపవలసిన అక్కరలేదనే నిశ్చయాన్ని (అంటే ఈ సంవత్సరమే రావాలని) చాలామంది వెలిబుచ్చారు.

రాత్రి 11 గంటలదాకా మరికొన్ని తీర్మానాలతో సభ పూర్తి అయింది. 28 వ తేదీ ఉదయంకూడా కొన్ని తీర్మానాలు జరిగాయి. కే. యస్. వరదాచారిగారు (చిత్తూరు) వచ్చే సంవత్సరం జరిగే సభను తమ జిల్లాకు ఆహ్వానించారు. అధ్యక్షుని అంత్యోపన్యాసం జరుగుతుండగా, బెజవాడ బండికి వేళఅయి బయలుదేరాను.

వస్తూవస్తూ వెనుదిరిగి చూచాను. 'వన కటక ద్వారం' అని ఉంది. మళ్లా ఒక్కసారి సభలో అప్పమీద వ్రాసిన, ఆంధ్రవీరులు, ఆంధ్ర పుణ్యక్షేత్ర పదాలు మొదలైనవి జ్ఞాపకం వచ్చాయి. కాని దాని కటకం ఎక్కడ? ఒప్పుకోవడానికి మాత్రం తెలుసూ? నేను బహిరంగంగా చెప్పాను. మీరుచెప్పుడు.

ఆంధ్ర విద్యార్థి సమ్మేళనం

(9 వ పేజీ తరువాయి)

మలో ఇది ఒకభాగము. తరువా[illegible]గా వేళ మైన కార్యనిర్వాహకవర్గ [illegible]ములో జూలై 15 వరకు సభ్యులు [illegible]ముగా పరిగణింపవలయునని తీర్మానిం[illegible] ఈ విషయమై ఒక సర్క్యులరు [illegible]లకు పంపబడినది. మెంబరుషిప్పు [illegible]నమూనా పంపబడినది. అనేక సంఘ[illegible] యీ "వారము" జూలై నెలాఖరువరకు పొడిగింపబడినది. అయినప్పటికి చాలా సంఘములనుండి జవాబేలేదు. కొన్నిసంఘాలు మాత్రమే ఉత్సవ ప్రత్యుత్తరాలు జరిపినవి ఇంత ముఖ్యమైన విషయములోకూడా కార్యదర్శులు చూపిన అశ్రద్ధ విచారకరము. కొన్ని జిల్లాసంఘ కార్యదర్శుల వద్దనుండి ప్రత్యుత్తరమేలేదు.

జరిపిన కార్యక్రమము

1. 3 కార్యనిర్వాహకవర్గ సమావేశాలు జరిగినవి; 5, 6 సర్క్యులర్లు స్థానికసంఘాలకు పంపబడినవి.

2. ఎక్కడ ఏసంఘమున్నదో, సుమారు ఎంతమంది సభ్యులున్నారో, జరిపిన ముఖ్య కార్యక్రమమేమిటో ఇవన్నియు తెలుపుటకు ఒక ప్రశ్నావళి అన్నిసంఘాలకు పంపబడినది. దీనికి చాలా సంఘాలనుండి జవాబు వచ్చినది.

3. "స్వాతంత్ర్య" దినము. విద్యార్థుల "ప్రాథమిక హక్కుల దినము" "డిటెన్యూ దినము" రాష్ట్రమంతటా జయప్రదముగా జరుపబడినవి.

4. "సభ్యులచేర్పు" వారము జరుపబడినది

భావి కార్యక్రమము.

1. ప్రతిజిల్లాకును అర్గనైజర్లను నియమించాలి. కొంతమంది కామ్రేడ్స్ స్థానిక కార్యక్రమము జరుపుటకు, ప్రచారము జరుపుటకు వీలులేకున్నది.

2. సభ్యులు విద్యార్థి సంఘాల్లో ఇవిగా చేయాలంటే లలితకళ ఆచరణలో పెట్టాలి. ఇది కొన్నిరెన్ను కాలేజీలలో జరుపుటకు ప్రయత్నములు జరుగుతున్నవి. కాని తక్కిన కాలములో దీనిని ఆచరణలో పెట్టాలంటే "కల్చరల్" స్క్వాడను వేరే స్థాపించాలి. దీనికి పెద్దలోటేమిటంటే, కామ్రేడ్సు సంఖ్య తక్కువ. క్రొత్త విద్యార్థుల ఏ క్షిష్టాది మంటులలోనికి తీసుకోవాలి.

3. స్పోర్ట్సు. ఆటలు. మన కార్యక్రమములో లేకపోవుటచే, వాటిలో అభిలాషకల్గిన విద్యార్థులు మన సంఘాలలో చేరుటలేదు. కనుక వీరి సానుభూతి సంపాదించాలంటే "క్రీడాసమితియము" ఒకటి స్థాపించాలి. కళాశాలల్లోని స్పోర్ట్సు సెక్రటరీల సానుభూతి సంపాదించాలి. వీరిని విద్యార్థి సంఘాలలోనికి తీసుకోవలసి ఉంటుంది. మొత్తముమీద కాలేజీలోని ఆటలు మన కార్యక్రమములో ఇముడునట్లు చేయాలి.

వాలంటీరు దళము.

ఈ తీర్మానమింతవరకు ఆచరణలో పెట్టబడు సరిగ్గా. కాకినాడలో కాన్ఫరెన్సుకై 50 మంది సద్యాపుట మునిముఖర్జీగారి శిక్షణక్రింద తయారగుచున్నారు. అలమూరులో కామ్రేడ్ నరసింహారావుగారి ప్రోద్బలము చేత షుమారు 50 మంది విద్యార్థులు శిక్షణ బడయుచున్నారు. విశాఖపట్నములో 30, 40 మంది శిక్షణ బడయుటకు తయారుగా నున్నారు. రాజమండ్రీ గుంటూరులలో ప్రయత్నములు జరుగుతున్నది. ఇప్లే బాధ్యతగల కామ్రేడ్సు వారి ప్రాంతములో మొదట వాలంటీరు దళమును తయారుచేసినట్లయితే చక్కని రాష్ట్ర వాలంటీరుదళము తయారవుతుంది.

ముగింపు మాట.

బెజవాడ, కాకినాడ మధ్య జరిగిన కార్యక్రమాన్ని సింహావలోకనము చేస్తే తేలినవి రెండు విషయాలు. ఒకటి విద్యార్థి సంఘాల వృద్ధి పరచుటకై స్పోర్ట్సు, లలిత కళలతో కూడిన విశాలమైన కార్యక్రమము కావాలి, వాటి ద్వారా విద్యార్థులలో రాజకీయ చైతన్యము కలిగించుటకు పూనుకోవాలి. ఇది నిర్మాణ సమస్యలలో ప్రధాన విషయము. రెండవది విద్యా ప్రచారము. ఇది ఏకమాత్రదృష్టితో, అభిప్రాయ భేదములేక, ఆందోళన కార్యక్రమము స్కూలు దినాల్లో, శెలవు దినాల్లోకూడా వయోజన విద్యా ప్రచారము జరుపుట. ఇన్ని పాఠశాలలలోని విద్యార్థులు కనీసము మనము జరిపే ఉద్యోగింపులలో పాల్గొని, మీటింగుకు హాజరై, వారి నిజస్థితిని గుర్తించగలిగితే సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటానికెంత సహాయకారియో. ఎంత పునాది వేసినట్లుంటుందో వేరే వ్రాయనక్కరలేదు. వీటి ఫలితమే మనమిప్పటికి స్వాతంత్ర్య సంపాదనను చేయగల సహాయము.

ప్రకటన.

గుంటూరుజిల్లా తాడేపల్లి గ్రామకాపురస్థురాలున్నూ, నాసోదరుడైన లేటు కంచర్ల నాగాచారిగారి భార్యయున్నూ, అయిన కంచర్ల శేషమ్మ భర్తనుండి తనకు వారసత్వేనా జీవితపు హక్కులతో మాత్రమే సంక్రమించినటువంటిన్నీ, ఆమె తదనంతరం నాకు సర్వహక్కులు గల్గినటువంటిన్నీ, తాడేపల్లి గ్రామములోని తూర్పు: బుర్రముక్కు వీర్రాజుగారియిల్లు. దక్షిణము; బుర్రముక్కు వీర్రాజు స్థలము, పడమర: రాజవీధి. ఉత్తరం; గుండిమెడ శేషమ్మ, మాచమ్మగార్ల యిల్లు స్థలము. యీ హద్దులమధ్య నున్నమైన రు 2000 లకు పైగా కిమ్మతుచేయు. షుమారు 400 చతురపుగజముల స్థలమున్నూ, అందులోని పెంకుటి భవంతిన్నీ, తన పుట్టింటివారి లాభనిమిత్తము లేనిఅప్పులను కొన్ని కల్పించి హీనధరకు లాలూచీగా విక్రయించుటకు ప్రయత్నించుచున్నట్లు తెలియుచున్నది. సదరుఆస్తిని విక్రయించుటకు సదరు శేషమ్మకు హక్కులు లేవనిన్నీ, అట్టి విక్రయములేవిన్నీ చెల్లనేరవనిన్నీ, చేస్తున్న బాధింపనేరవనిన్నీ తెలియునటుగా వాటినిసదిగా సర్వజనులకు యిందుమూలముగా సున్నూ, సదరు గ్రామంలో టముకు వేయుట మూలముగానున్నూ తెలియజేయుటమైనది.

బెజవాడ } ఇట్లు
29-8-39 } కంచర్ల సుబ్బారావు.
రాజా ఫర్నీచర్ వర్క్సు ప్రొప్రయిటరు

నవశక్తి

ఆగస్టు

నాలుగు వారములలో చేర్చిన

	సర్క్యులేషన్	క్రొత్తసభ్యులు	విరాళాలు
విశాఖపట్టణం	0	1	0
తూర్పుగోదావరి	1	[illegible]	0
పశ్చిమగోదావరి	11	4	27-0-0
కృష్ణా	20	13	0
గుంటూరు	18	9	2
నెల్లూరు	28	1	6-0-0
ఇతరస్థలాలు	8	1	0
	86	30	35-0-0

హాగ్గింబాతమ్స్

బుక్ స్టాల్సులో "నవశక్తి" దొరుకుతుంది.

స్టైల్

వై. వి. రావు

★

కాంచనమాల

★

★

★

★

★

★

★



★

పి. రామచంద్రరావు

★

న్యూటోన్

Printed and Published by M. Chandrasekhara Rao at Navasakti Press, Governorpet, Bezwada
Printed by Tummala Venkata Rama...

END OF ISSUE